# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 107 | హైదరాబాద్ | సోమవారం 13-10-2025 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

భారత్‌తో దోస్తీ..
ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ కన్నెర్ర

## నేటి భారతం

- రాజకీయాల అవినీతితో గ్రామాలు ఆవేదనతో తల్లడిల్లుతున్నాయి..
- పాలన భ్రష్టుపడితే, పల్లె పతనమవుతుంది.
- రాజకీయ నేతల దాహం తీర్చడానికి, గ్రామాల దారిద్ర్యం పెరుగుతోంది.
- పల్లెలో ప్రజల నమ్మకం చచ్చింది, రాజకీయాల్లో నాటకం బ్రతికింది.
- గ్రామం రోడ్డు కోసం ఎదురుచూస్తుంటే, నేత బంగ్లా కోసం పోరాడుతున్నాడు.
- రాజకీయాలు శుద్ధి అయితేనే, పల్లెలు పునీతమవుతాయి.
- అధికారంలో మునిగిన నేతలు, అభివృద్ధిని మరిచిపోయారు.
- గ్రామం కోసం ఇచ్చిన హామీలు, అధికారం అందినవెంటనే మాయమైపోతాయి..
- రాజకీయ నాయకుల ఆశలు ఆకాశమంత, గ్రామాల ఆశలు నీడంత.
- పల్లె మనసు పసిడి, కానీ రాజకీయాలు దానిని బూడిదగా మార్చేశాయి.
- పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు అన్న మాటకు అర్థమే మారిపోయింది..

– కేసారం పెంటారెడ్డి



## నల్గొండలో గోదావరి నీళ్లు ప్రవహిస్తున్నాయంటే ఆయన వల్లే

- ఎస్సారెస్పీ-2 ప్రాజెక్టుకు రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు ఖరారు
- తుంగతుర్తి సభలో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నల్గొండకు గోదావరి జలాలు ఆయన చలవేనన్న సీఎం
- 24 గంటల్లోనే జీవో జారీ చేస్తామని వెల్లడి
- దామోదర్ రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని హామీ
- ఆయన మృతికి సోనియా, ఖర్గే, రాహుల్ సంతాపం తెలిపారన్న సీఎం

11లో

## విశాఖలో స్మృతి మంధన సరికొత్త వరల్డ్ రికార్డ్

- వన్డేల్లో అత్యంత వేగంగా 5000 పరుగులు చేసిన స్మృతి మంధాన
- విశాఖపట్నం వేదికగా ఆస్ట్రేలియాపై అరుదైన ఘనత
- కేవలం 112 మ్యాచ్‌లలోనే ఈ మైలురాయిని అందుకున్న భారత ఓపెనర్
- స్టెఫానీ టేలర్ (129 మ్యాచ్‌లు) రికార్డు బద్దలు
- నేటి మ్యాచ్‌లో 66 బంతుల్లోనే 80 పరుగులు చేసిన మంధాన
- సిక్సర్ బాది రికార్డు పూర్తి చేయడం విశేషం



11లో

## కాంగ్రెస్‌కు ఓటేస్తే బుల్డోజర్లు వస్తాయి

### : రేవంత్ సర్కారుపై కేటీఆర్ ఫైర్

- జూబ్లీహిల్స్ ప్రజలు కారు కావాలో, బుల్డోజర్ కావాలో తేల్చుకోవాలన్న కేటీఆర్
- కాంగ్రెస్ పాలనలో పేదల ఇళ్ల కూల్చివేతలు జరుగుతున్నాయని తీవ్ర ఆరోపణ



11లో



## ఉత్తుత్తి సవాల్.. ప్రయోజనం నిల్..

తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు సరికొత్త డ్రామా నడుస్తోంది.. రాజకీయ స్వప్రయోజనాలకు అధికార కాంగ్రెస్ ప్రభుత్వం కుయుక్తులు పన్నుతోంది.. రాష్ట్రవ్యాప్తంగా అధిక జనాభా కలిగిన బీసీ సామాజిక వర్గాన్ని బుట్టలో వేయడానికి రేవంత్ రెడ్డి పావులు కలుపుతున్నాడని రాజకీయ విశ్లేషకులు వాదిస్తున్నారు.. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు పాస్ చేయించి సంచలనానికి నాంది పలికి, బీసీ వర్గాల్లో మంచిపేరు సంపాదించుకున్నాడు అనుకునేలోపే.. తన అనుయాయులతో హైకోర్టులో పిటిషన్ వేయించి స్టే వచ్చేలా చేయడం.. స్థానిక ఎన్నికల ప్రక్రియను వాయిదా పడేలా రేవంత్ రెడ్డి పెద్ద డ్రామా ఆడాడని విశ్లేషకులు అంటున్నారు.. హైకోర్టు ఆదేశాలు రాగానే రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ సుప్రీం కోర్టుకు వెళతాం ఎలాగైనా సాధిస్తాం అని చెప్పడంతో ఇప్పుడు రాజకీయ వర్గాల్లో, బీసీ సామజిక వర్గాల్లో పెను దుమారం రేగింది.. భిన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.. సుప్రీం కోర్టుకు వెళ్లినా ఎలాంటి ఫలితం ఉండదని తెలిసినా.. తన డ్రామాను ముఖ్యమంత్రి కొనసాగించడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. ఎలాగైనా కాలయాపన చేయాలన్నదే ధ్యేయంగా కనిపిస్తోంది.. దీంతో గ్రామాల అభివృద్ధి కుంటుబడే ప్రమాదం ఉంటుంది అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రాజకీయ విశ్లేషకులు..



12లో

## నకిలీ మద్యం నిగ్గు తేల్చేందుకు ‘సిట్’ ప్రకటించిన సీఎం

- నకిలీ మద్యం వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు
- ఐపీఎస్ అధికారి జీవీజీ అశోక్ కుమార్ నేతృత్వంలో దర్యాప్తు
- సభ్యులుగా ముగ్గురు ఐపీఎస్ అధికారులు, ఎక్సైజ్ నిపుణుడు
- ఆఫ్రికాలో నేర్చుకుని ఇక్కడ అమలు చేస్తున్నారన్న ముఖ్యమంత్రి
- ఈ కేసులో దిగ్భ్రాంతికర నిజాలు బయటకొస్తాయని వెల్లడి
- నకిలీ మద్యాన్ని గుర్తించేందుకు ప్రత్యేక యాప్ ఆవిష్కరణ

11లో



## 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం జేఏసీ ఏర్పాటు

- తెలంగాణలో బీసీల ఐక్య గళం
- 42% రిజర్వేషన్ల కోసం జేఏసీ ఏర్పాటు
- న్యాయం కోసం ఈ నెల 18న రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపు
- చట్టసభల్లో బిల్లు పెట్టేవరకు పోరాటం ఆగదని కృష్ణయ్య స్పష్టీకరణ



11లో

## వైసీపీ నేతలపై బాలకృష్ణ ఫైర్...

అధికారం కోసమే కొత్త నాటకాలు!
వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన ఎమ్మెల్యే బాలకృష్ణ
మళ్లీ అధికారం కోసమే వారి పనికిమాలిన ప్రసంగాలు అంటూ విమర్శ

11లో

# సంపాదకీయం

## మహాశాస్తా, శాస్తి చేయవా...

శబరిమల బంగారం వ్యవహారంలో మరో కీలక మలుపు చోటు చేసుకుంది. శబరిమల ఆలయ గర్భగుడిలో ఉండే అత్యంత పురాతన యోగదండం, దశాబ్దాల నాటి రుద్రాక్షమాల అదృశ్యమైనట్లు వెల్లడైంది. 2018లో ఈ వస్తువులను బంగారు పూత పూయించడానికి తరలించినప్పటికీ, అవి తిరిగి ఆలయానికి చేరలేదని సమాచారం. ఆలయ బోర్డు సభ్యుల కథనం ప్రకారం, యోగదండం బంగారు పూత కోసం తీసుకెళ్లిన తర్వాత, కొత్త యోగదండం వచ్చినప్పటికీ పాతది మాయమైంది.ప్రస్తుతం శబరిమల అయ్యప్ప క్షేత్రానికి సంబంధించిన ఓ వివాదం కేరళాలో నడుస్తోంది. అయ్యప్ప స్వామికి సంబంధించి కిలోల కొద్ది బంగారం మాయమవ్వడంతో ఈ విషయం కాస్త కేరళ రాష్ట్రంలోనే కాదు దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. అయితే తాజాగా అయ్యప్ప క్షేత్రంలోని బంగారం మాయం అవ్వడం గురించి కొన్ని సంచలన విషయాలు బయటికి వస్తున్నాయి. ఇందులో భాగంగా ఇప్పుడు మనం ఓ విషయం గురించి చూద్దాం. 2019లో కేరళలోని అయ్యప్ప స్వామి గర్భగుడిలో ఉండే ద్వారపాలక విగ్రహాలకు బంగారం పూత పూయాలని వాటిని బయటకు తీశారు. అయితే ఆ సమయంలో మళ్ళీ గుడిలో పెట్టే సమయంలో దాదాపు నాలుగు కిలోల బంగారం మాయమైంది అనే విషయం వెలుగులోకి రావడంతో ఇది కాస్త హైకోర్టులోకి వెళ్ళింది. దాంతో పూర్తి జాబితా రెడీ చేయాలి అని మాజీ న్యాయమూర్తిని అక్కడి సర్వోన్నత న్యాయస్థానం నియమించింది. అయితే ఈ కేసు హైకోర్టులో ఉండగానే ఈ ఏడాది హైకోర్టులో ఉండగానే హై కోర్ట్ కి చెప్పకుండానే మళ్లీ విగ్రహాలు బంగారం పూత కోసం బయటికి తీశారు. అయితే ఈ వివాదం ఇలా కొనసాగుతున్న వేళ తాజాగా నేషనల్ మీడియా సంస్థలు స్టింగ్ ఆపరేషన్ నిర్వహించగా.. ఇందులో కొన్ని సంచలన విషయాలు బయటపడ్డాయి. అప్పట్లో మలయాళ నటుడు జయరాం ఇంట్లోకి పూజ నిర్వహించడం కోసం ఆ విగ్రహాలను తరలించారు అనే విషయం బయటపడింది.అయితే బంగారం పూత కోసం తీసిన ఆ విగ్రహాలను నేరుగా షాప్ కి తీసుకెళ్లకుండా కొన్ని ప్రైవేట్ ఆలయాలకు, వివిధ ప్రదేశాలకు తరలించి పూజలు నిర్వహించారు. మలయాళ నటుడు జయరాం ఇంట్లో పూజ కోసం విగ్రహాలని తరలించగా ఆ తర్వాత విగ్రహాలను శబరిమల తీసుకెళ్లారు. ఆ సమయంలో బంగారు కవచాలను జయరాం ఇంట్లో పూజలో పెట్టారు. మళ్ళీ పూజ అయిపోయాక శబరిమలకు తరలించారు. ఇలా విగ్రహాలను నేరుగా షాప్ కి కాకుండా ప్రైవేటు ప్లేసులకి వివిధ ప్రదేశాలకు ఎందుకు తరలించారు అనే అనుమానం వ్యక్తం అవుతుంది. గుడిలోని ద్వారపాలకులు, పీఠాలపై ఉన్న బంగారు పూతను టీడీబీ అధికారులు రహస్యంగా తీసేశారని శబరిమల ప్రత్యేక కమిషనర్ కేరళ హైకోర్టుకు నివేదించడంతో ఈ మొత్తం వ్యవహారం మొదలైంది. సెప్టెంబర్ 7న మరమ్మత్తుల కోసం చెన్నైకి పంపినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. అయితే 2019లో ఇలాగే మరమ్మత్తు చేసినప్పుడు కూడా బంగారం బరువులో తేడాలు వచ్చాయి. దీంతో కేరళ హైకోర్టు ఈసారి స్వయంగా విచారణ మొదలుపెట్టింది. విచారణలో తెలిసిన విషయాలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. 1.5 కిలోల బంగారం వాడిన ప్లేట్లను ఐఆః రికార్డుల్లో 'రాగి పలకలు' అని తప్పుగా రాశారు. కానీ 1999లో ఆ క్లాడింగ్ కోసం 1.5 కిలోల బంగారం ఉపయోగించారనే వాస్తవాన్ని టీడీబీ దాచిపెట్టింది. శబరిమల సన్నిధానంలోని ముఖ్య భాగాలకు 1998లో విజయ్ మాల్యాకు చెందిన యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ మొత్తం 30.291 కిలోల బంగారాన్ని స్పాన్సర్ చేసింది. ఇందులో ద్వారపాలకుల క్లాడింగ్‌కు 1.564 కిలోల బంగారం వాడారు. ద్వారపాలకుల మరమ్మత్తులు సన్నిధానంలోనే జరగాలని ఐఆః నిబంధనలు చెప్తున్నప్పటికీ, వాటిని మరమ్మత్తుల కోసం ఉన్నికృష్ణన్‌కు అప్పగించి చెన్నైకి పంపడం వివాదాస్పదంగా మారింది. 2019లో వస్తువులను అందుకున్న ఉన్నికృష్ణన్, వాటిని మరమ్మత్తు సంస్థకు పంపడానికి ముందే ఒక నెల రోజులు తనవద్దే ఉంచుకుని, చెన్నై, బెంగళూరులో నిధుల సేకరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో నటుడు జయరామ్ కూడా పాల్గొన్నారు. 2019లో మరమ్మత్తు తర్వాత తిరిగి వచ్చిన వస్తువుల బరువులో ఏకంగా 4.5 కిలోల బరువు తగ్గింది. కానీ బోర్డు దీన్ని పట్టించుకోలేదు. హైకోర్టు విచారణలో ట్రావెన్ కోర్ బోర్డు నిర్లక్ష్యం, అక్రమాలు బయటపడ్డాయి.1.5 కిలోల బంగారం వాడిన ప్లేట్లను ఐఆః తమ రికార్డుల్లో 'రాగి పలకలు'గా తప్పుగా నమోదు చేసింది. 1999లో ఆ క్లాడింగ్ కోసం 1.5 కిలోల బంగారం ఉపయోగించారనే వాస్తవాన్ని బోర్డు ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టింది.1998లో విజయ్ మాల్యాకు చెందిన యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్, సన్నిధానంలోని ముఖ్య భాగాలకు మొత్తం 30.291 కిలోల బంగారాన్ని విరాళంగా ఇచ్చింది. ఇందులో ద్వారపాలకుల క్లాడింగ్‌కు 1.564 కిలోల బంగారం వాడారు. 4.5 కిలోల బంగారం మాయం వెనుక మిస్టరీద్వారపాలకుల మరమ్మత్తులు ఆలయ సన్నిధానంలోనే జరగాలనే ఐఆః నిబంధన ఉన్నప్పటికీ, వాటిని మరమ్మత్తుల కోసం ఉన్నికృష్ణన్ అనే వ్యక్తికి అప్పగించి చెన్నైకి పంపడం వివాదాస్పదమైంది.2019లో వస్తువులను అందుకున్న ఉన్నికృష్ణన్.. మరమ్మత్తు సంస్థకు పంపడానికి ముందే ఒక నెల రోజులు తనవద్దే ఉంచుకుని, చెన్నై, బెంగళూరులో నిధుల సేకరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఆ ఏడాది మరమ్మత్తు తర్వాత తిరిగి వచ్చిన వస్తువుల బరువులో ఏకంగా 4.5 కిలోల బరువు తగ్గింది. ఈ భారీ తేడాను కూడా బోర్డు పట్టించుకోలేదు. 2023లోనూ బంగారం పూత మరమ్మత్తు బాధ్యతను ఉన్నికృష్ణన్ మళ్లీ పొట్టి అనే వ్యాపారవేత్తకు అప్పగించారు.2023లోనూ బంగారం పూత మరమ్మత్తు బాధ్యతను ఉన్నికృష్ణన్ పొట్టి అనే వ్యాపారవేత్తకు అప్పగించారు.ఈ ఆరోపణలు చాలా తీవ్రమైనవని గుర్తించిన హైకోర్టు ఈ మొత్తం వ్యవహారంపై దర్యాప్తు చేయడానికి పోలీసులతో సిట్ ఏర్పాటు చేసింది. అంతేకాదు గుడిలోని ఆస్తుల విలువను లెక్కించడానికి ఒక మాజీ న్యాయమూర్తిని కూడా నియమించింది. ఈ స్కామ్‌పై ప్రతిపక్షాలు కేరళ అసెంబ్లీలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశాయి. వెంటనే దేవాదాయ శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి. ఐఆః నిర్లక్ష్యం, తప్పుడు రికార్డుల నమోదు, విలువైన ఆస్తుల విషయంలో గోప్యత పాటించడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ దర్యాప్తులో ఇంకా ఎన్నో కీలక విషయాలు బయటపడే అవకాశం ఉంది.మరి శబరిమల అయ్యప్ప బంగారం చోరీ పై ఏ విషయం బయటపడుతుందో వేచి చూడాలి

# మోహన్ బాబు స్టోరీలో అదే నీతా కర్మ రిటర్న్స్

తిరుపతి, భారత శక్తి, అక్టోబర్ 12:
కర్మ రిటర్న్స్ అన్న సిద్ధాంతం సినీ నటుడు మోహన్‌బాబుకు అతికినట్టు సరిపోతుందన్న అభిప్రాయం బలపడుతోంది వివిధ వర్గాల్లో. బాబూ? మోహన్ బాబూ రోజులు ఎప్పుడూ ఒకేలా ఉండవయ్యా?. ఇక కాస్కో అని ఏపీ ప్రభుత్వ పెద్దలు కూడా సంకేతాలు పంపుతున్నట్టు అంచనా వేస్తున్నారు తాజా పరిస్థితుల్ని దగ్గరగా గమనిస్తున్న వాళ్ళు. ఇక అసలు విషయానికొస్తే?.. దాదాపు దశాబ్దానికి పైగా టీడీపీ అధినేత చంద్రబాబు, మోహన్ బాబు మధ్య మాటల్లేవ్. గతంలో తెలుగుదేశం పార్టీకి సొంత మనిషిలా ఉండే మోహన్ బాబు?ఆ తర్వాత రకరకాల కారణాలతో దూరమై చాలా కాలంగా పార్టీతో, చంద్రబాబుతో విభేదిస్తున్నారు. ఆ క్రమంలోనే? 2019 అసెంబ్లీ ఎన్నికలకు ముందు వైసీపీకి జై కొట్టారాయన. అదే ఊపులో అప్పుడు సీఎం చంద్రబాబును గట్టిగా టార్గెట్ చేశారు.ఇంకా చెప్పాలంటేనాడు టీడీపీని ఓడించడమే లక్ష్యంగా పనిచేశారన్నది ఎక్కువ మంది అభిప్రాయం. కానీ? వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆ పార్టీతో కూడా టచ్ మీ నాట్ అన్నట్లుగానే ఉన్నారు. అందుకు కారణాలు కూడా చాలానే ఉన్నాయట. తాను కోరుకున్న ఫ్యాన్ పార్టీ అధికారంలోకి రాగానే టీటీడీ ఛైర్మన్ లేదా రాజ్యసభ సీటు ఆశించారట మోహన్‌బాబు. ఆ రెండూ కాకున్నా? చివరికి ఫిలిం డెవలప్ మెంట్ బోర్డు ఛైర్మన్ పదవి అయినా కావాలని తెగ ఆరాటపడ్డారట అప్పట్లో. కానీ? నో యూజ్. ఏ పదవీ దక్కలేదు. పైగా అంతకు ముందు టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ బకాయిల కోసమైతే? తాను విద్యార్థులతో కలిసి రోడ్డెక్కారో? ఆ బకాయిల్ని కూడా పూర్తి స్థాయిలో ఇప్పించుకోలేక ఛీ ఇదా నా పరిస్థితి అంటూ చతికిలపడ్డారట పెదరాయుడు. జగన్ దగ్గర నా పరపతి అరచేతి మందాన ఉందని గొప్పలకు పోయిన మోహన్‌బాబుకు చివరికి తత్వం బోధపడి మెల్లిగా బీజేపీకి దగ్గరైనట్టు చెప్పుకుంటారు. తన విద్యా సంస్థలకు ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ విషయంలో 2019 ఎన్నికలకు ముందు మోహన్ బాబు చేసిన హంగామా అంతా ఇంతా కాదు.నాటి టీడీపీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ?.విద్యార్థులతో కలిసి నడి రోడ్డు మీద కూర్చుని మోహన్‌బాబు చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. ఆ విషయాన్ని ఇప్పటికీ గుర్తు చేసుకుని ఫైరైపోతుంటారు తమ్ముళ్ళు. ఆ ఎపిసోడ్‌లో ప్రతిపక్షంగా వైసీపీ చేసిన హడావిడికంటే?మోహన్‌బాబే చాలా ఎక్కువ చేశారన్న అభిప్రాయం ఇప్పటికీ బలంగా ఉందట ఉమ్మడి చిత్తూరు జిల్లా తెలుగుదేశం కేడర్‌లో. అందుకే ప్రస్తుతం ఆయన తమ మిత్రపక్షం బీజేపీకి దగ్గరైనా? సంబంధంలేని వ్యక్తిగానే చూస్తుంటారు. అదే సమయంలో మోహన్‌బాబు విషయంలో సీఎం చంద్రబాబు మెతక వైఖరి అవలంభిస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేసే టీడీపీ లీడర్స్‌కు కూడా కొదవ లేదు. చంద్రబాబు వైఖరి వల్లే? ఛాన్స్ దొరికినప్పుడల్లా మోహన్ బాబు టీడీపీ మీద విషం చిమ్ముతూ ఉంటారని బహిరంగంగానే విమర్శిస్తుంటారు తమ్ముళ్ళు. కానీ? అదంతా పాత లెక్క అని చెబుతున్నాయట తాజా పరిణామాలు. పెదరాయుడికి ఊహించని షాక్ ఇచ్చింది ఏపీ ప్రభుత్వం. ఇది చూసిన కొందరు టీడీపీ కార్యకర్తలు అవునా? నిజమా? అని ముక్కున వేలేసుకుంటుంటే? ఇంకొందరు మాత్రం ఓ అడుగు ముందుకేసి ఇప్పటిదాకా ఒక లెక్క, ఇక నుంచి మరో లెక్క అంటూ సినిమా డైలాగ్స్ చెప్పేస్తున్నారటగతంలో ఏ ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ కోసం రోడ్డెక్కి చంద్రబాబు, టీడీపీ మీద పెద్ద ఎత్తున విమర్శలు చేశారో? అవే నిధులు, కాలేజ్ ఫీజుల మళ్ళింపు వ్యవహారంలో ఇప్పుడు మోహన్‌బాబు ఇరుక్కోవడం చూసి కర్మ రిటర్న్స్ అంటే ఇదేనంటూ కామెంట్స్ చేస్తున్నారు టీడీపీ కార్యకర్తలు. మోహన్‌బాబు యూనివర్శిటీలో తమ దగ్గర అడ్డసుడిగా డబ్బులు పిండుకుంటున్నారంటూ.. విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదుతో విచారణకు ఆదేశించింది ఉన్నత విద్యామండలి. విచారణ తర్వాత కాలేజీ మూసివేత, 15 లక్షల రూపాయల ఫైన్ తో పాటు విద్యార్థుల నుంచి వసూలు చేసిన అదనపు సొమ్ము 26 కోట్ల రూపాయలను 15 రోజుల లోపు తిరిగి చెల్లించాలని చెప్పడం మోహన్‌బాబు ఊహించని షాకేనంటున్నారు. దీంతో అవాక్కయిన టీడీపీ కేడర్? ఇది నిజంగా మన ప్రభుత్వమేనా? అలాంటి చర్యలకు ఆదేశించింది నిజమేనా అంటూ తమను తాము గిల్లి చూసుకుంటున్నారట.కొద్దిమంది చిత్తూరు జిల్లా సీనియర్స్ అయితే? ఈ విషయంలో చంద్రబాబు ప్రమేయం పెద్దగా ఉండకపోవచ్చని, అంతకు మించి లోకేష్ పూనుకుని గట్టిగా వ్యవహరించి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. తప్పును తప్పు అని చెప్పడానికి కూడా భయపడాల్సిన అవసరం లేదని, లోకేష్ ఆదేశాలతోనే ఉన్నత విద్యా మండలి స్వేచ్ఛగా విచారణ జరిపి ఈ తరహాలో కఠిన నిర్ణయం తీసుకుందన్న అభిప్రాయం ఉంది సీనియర్స్‌లో. మోహన్ బాబు గతంలో ఎలా వ్యవహరించాడో? అందరికీ తెలుసు కాబట్టే?. లోకేష్ తండ్రిలా కాకుండా ?. ఛాన్స్ దొరికింది కాబట్టి ఓ ఆటాడేసుకుంటున్నారన్న చర్చ గట్టిగా జరుగుతోంది జిల్లాలోదానికి తోడు మోహన్ బాబు రెండో కుమారుడు మంచు మనోజ్ సైతం నేరుగా లోకేష్‌ను పలుమార్లు కలసి తనతో నాన్న, అన్న ఎలా వ్యవహరించారో వివరించారట. కారణాలు ఏవైనాగానీ?. మోహన్‌బాబు విషయంలో చంద్రబాబులాగా కాకుండా?. లోకేష్ గట్టిగా నిర్ణయాలు తీసుకున్నారంటూ? ఉమ్మడి చిత్తూరు టీడీపీ కేడర్ ఖుషీగా ఉన్నట్టు సమాచారం. ఇదే విషయాన్ని సోషల్ మీడియా వేదికగా చర్చకు పెట్టేస్తున్నారు. మన్తో ఎంటర్‌టైన్‌మెంట్ మామూలుగా ఉండదు మరి అంటున్నారు టీడీపీ లీడర్స్. చినబాబు యాక్షన్‌కు పెదరాయుడు రియాక్షన్ ఎలా ఉంటుందోనని ఆసక్తిగా గమనిస్తున్నాయి రాజకీయవర్గాలు.



# జగన్ పోరాటం పై ప్రజా స్పందన ఎలా ఉందో?

విశాఖపట్టణంభారత శక్తి, అక్టోబర్ 12:
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి నర్సీపట్నంలో చేసిన పర్యటన ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆయన ప్రభుత్వం మంజూరు చేసిన మెడికల్ కాలేజీలను ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదు అని వ్యతిరేకత వ్యక్తం చేయడం, దీర్ఘకాలిక ప్రజా ఉద్యమానికి పిలుపునివ్వడం ప్రధానాంశంగా నిలిచింది. అయితే, ఈ పర్యటన నిజంగా రాజకీయంగా ఎంత ప్రభావం చూపిందో అంచనా వేయడం కష్టం.జగన్ పర్యటనలకు తరచుగా పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తారు, కానీ జనమద్దతు నిజానికి ఎంతవరకు ఉందో చెప్పడం అసాధ్యం. గత 15 ఏళ్లుగా ఆయన పర్యటనలకు జన సమూహం వస్తూ ఉంటే, ఆ మద్దతు రాజకీయంగా ఎంత ప్రభావం చూపిందో స్పష్టంగా అర్థం కావడం లేదు. నర్సీపట్నం పర్యటనలో కూడా పెద్ద జనసమూహం ఉత్సాహంతో వచ్చింది. అదే సమయంలో, వ్యతిరేక వర్గాలు కూడా ప్రతిఘటన చూపించాయి. ముఖ్యంగా డాక్టర్ సుధాకర్ మరణం నేపథ్యంలో కొన్ని దళిత సంఘాలు జగన్ పర్యటనను వ్యతిరేకించాయి.ఈ పరిస్థితులు ప్రజల పై జగన్ ప్రభావం అంచనా వేయడం కష్టతరం చేస్తాయి. ప్రజల హైప్ ఉన్నప్పటికీ, వాస్తవ మద్దతు ఎంత ఉందో స్పష్టంగా చెప్పలేమని అనిపిస్తోంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఈ పర్యటన విజయవంతమని, ప్రజల మధ్య సానుకూల ప్రభావం చూపించిందని చెప్పడం జరుగుతోంది. అయినప్పటికీ, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో పర్యటన సక్సెస్ అయినా, రాజకీయ ఫలితాలు పరిమితమే అన్న టాక్ నడుస్తుంది.ఇంకా, ఈ పర్యటనలో మొదటిసారి వ్యతిరేకతల స్పష్టత గమనించదగ్గది. గతంలో జగన్ పర్యటనలు సులభంగా, ఎటువంటి వ్యతిరేకత లేకుండా సాగాయి, కానీ ఇప్పుడు వివిధ వర్గాల నిరసనలు పర్యటనల్లోకి ప్రవేశించాయి. ఐదేళ్ల పాలనలో ఎదురైన లోపాలు, ప్రజల ఆగ్రహం ఈ పర్యటనల్లో ప్రత్యక్షంగా దర్శనమిచ్చాయి.జగన్ మోహన్ రెడ్డి ఈ పర్యటన ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే, వ్యతిరేకత, మద్దతు మిశ్రమంగా ఉండడం వలన, రాజకీయంగా సాధించిన ఫలితాన్ని అంచనా వేయడం కష్టతరం. నర్సీపట్నం పర్యటన, పార్టీ కోసం ఒక కొత్త పరీక్షగా, రాజకీయ సన్నివేశంలో ప్రత్యేక సందర్భంగా నిలిచింది. మొత్తానికి, జగన్ పర్యటనలో ప్రజల మద్దతు ,వ్యతిరేకత, పార్టీ హైప్ రాజకీయ సవాళ్ల సమ్మేళనం ఒక ప్రత్యేక రాజకీయ పరిస్థితిని సృష్టించింది.

కోటి సంతకాలు

నవంబర్ 25 వరకు సాగే ఈ ఉద్యమం "కోటి సంతకాల ప్రజా పోరాటం" గా నిర్వహించనున్నారు.ఉద్యమం మొదటి దశలో గ్రామస్థాయిలో సంతకాల సేకరణ జరుగుతుంది. నవంబర్ 22 వరకు ప్రతి గ్రామంలో ప్రజలు పాల్గొని తమ సంతకాలను ఇవ్వనున్నారు. నవంబర్ 28న నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహించనున్నారు. నవంబర్ 12న జిల్లా కేంద్రాల్లో కూడా ప్రజా ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని పార్టీ నిర్ణయించింది.తరువాత దశలో, నవంబర్ 23న సేకరించిన సంతకాల పత్రాలను నియోజకవర్గాల నుంచి జిల్లా కేంద్రాలకు తరలిస్తారు. నవంబర్ 24న లారీలలో వాటిని తాడేపల్లిలోని పార్టీ ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చి ప్రజల సమక్షంలో ప్రదర్శిస్తారు. చివరిగా నవంబర్ 25న ఆ కోటి సంతకాల పత్రాలను గవర్నర్‌కు సమర్పించనున్నారు.ఈ ఉద్యమం ద్వారా ప్రజల అభిప్రాయం స్పష్టంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనే జగన్ ఉద్దేశ్యంతో ఉన్నారు. ప్రజా ఆస్తులను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి ఇవ్వడం సరైంది కాదని, ప్రజల ఆరోగ్య హక్కులను కాపాడటానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన చెప్పారు. మెడికల్ విద్య మరియు వైద్య సేవలు ప్రభుత్వ బాధ్యతగా కొనసాగాలని, ప్రజలు కూడా దీనిపై స్పష్టమైన సందేశం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయంగా కూడా ఈ ఉద్యమం జగన్ మోహన్ రెడ్డికి ఒక పరీక్షగా మారింది. ప్రజల మద్దతు ఎంతవరకు లభిస్తుందో, ప్రభుత్వం ఈ ఒత్తిడికి ఎలా స్పందిస్తుందో అన్నది ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిగా మారింది.



# నారా లోకేశ్ మంత్రులకు క్లాస్

విజయవాడ,భారత శక్తి, అక్టోబర్ 12:
మంత్రి వర్గ సమావేశం ముగిసిన తర్వాత టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంత్రులకు క్లాస్ పీకినట్లు తెలిసింది. మంత్రులు పట్టీపట్టనట్లు వ్యవహరించడం పట్ల లోకేశ్ ఒకింత అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. చంద్రబాబు నాయుడు మంత్రి వర్గ సమావేశం అయిన వెంటనే హడావిడిగా నెల్లూరు జిల్లా పర్యటనకు వెళ్లారు. అయితే లోకేశ్ మాత్రం టీడీపీకి చెందిన



మంత్రుల ఉదాసీన వైఖరిపట్ల సీరియస్ అయినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా తంబళ్లపల్లి నియోజకవర్గంలోని ములకలచెరువు కల్తీ మద్యం కేసులో ప్రభుత్వం నిందితులందరినీ అరెస్ట్ చేసినప్పటికీ ప్రతిపక్ష వైసీపీ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని మంత్రులు తగిన రీతిలో ఖండించలేకపోయారని లోకేశ్ అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ అంతటా కల్తీ మద్యం సరఫరా అయినట్లు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నప్పటికీ మంత్రులు సరైన రీతిలో స్పందించలేదని ఆయన అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఎవరి శాఖకు సంబంధించిన వ్యవహారాన్ని వారు ఖండిస్తారనుకోవడం పొరపాటని, మంత్రులు తమ జిల్లాలకు వెళ్లి మీడియా సమావేశం ఏర్పాటు చేసి జరుగుతున్న దుష్ప్రచారాన్ని వెల్లడించి ఉంటే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేసినట్లు చెబుతున్నారు. జిల్లాలకు వెళ్లినా తమకు సంబంధం లేదని వ్యవహరించడం వల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లే అవకాశముందని కూడా మంత్రులను లో?కేశ్ హెచ్చరించినట్లు తెలిసింది. ప్రతిదీ స్క్రిప్ట్ ప్రకారం వెళ్లాలంటే ఎలా? కొందరు మంత్రులను నిలదీసినట్లు సమాచారం. కల్తీ మద్యం కేసులో ఉన్నది తెలుగుదేశం పార్టీ వాళ్లని తెలిసి వెంటనే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేశామని, అదే సమయంలో తమ హయాంలోనే ఈ కల్తీ మద్యం బయట పడిన విషయాన్ని సమర్థవంతంగా ప్రజలకు తెలియజెప్పడంలో మంత్రులు ఫెయిల్యూర్ స్పష్టంగా కనిపిస్తుందని నారా లోకేశ్ అన్నట్లు తెలిసింది. తమకు ఎందుకులే అని పట్టీపట్టనట్లు ఉంటే ప్రభుత్వానికే కాకుండా, పార్టీకి కూడా చెడ్డపేరు వస్తుందని, ప్రతిపక్ష వైసీపీ దానిని అడ్వాంటేజీగా తీసుకుని జనంలోకి బాగా తీసుకెళ్లగలిగిందని కూడా లోకేశ్ అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలిసింది. చంద్రబాబు ఎన్ని సార్లు హెచ్చరించినా ఇంకా మార్పులు లేకపోతే ఎలా అని కొందరిని నేరుగానే ప్రశ్నించారని చెబుతున్నారు. మొత్తం మీద నారా లోకేశ్ మంత్రుల వ్యవహారశైలిపై నారాజ్ అయినట్లు చెబుతున్నారు. మరొకవైపు చిత్తూరు జిల్లాటీడీపీ నేతలు కూడా స్పందించపోవడంపై నారా లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం.

# కమలంలో వినిపించని సౌండ్

ఏలూరు భారత శక్తి, అక్టోబర్ 12:ఏపీ బీజేపీలో ఏ స్వరాలూ? వినిపించడం లేదు ఎందుకు? పార్టీలో పూర్తిస్థాయి స్తబ్దత పెరిగిపోవడానికి కారణాలేంటి? చివరికి అధికార ప్రతినిధులు కూడా అధికారికంగా ఎందుకు మాట్లాడలేకపోతున్నారు? వాళ్ళ గొంతులకు అడ్డుపడుతున్నదేంటి? ఎంత అధికార కూటమిలో భాగస్వామి అయినా? కనీసమైన రాజకీయ స్పందనలు కరవవడానికి కారణాలేంటి?ఏపీ బీజేపీలో ఎవ్వరూ సౌండ్ చేయడం లేదు. పార్టీ అధికార ప్రతినిధులైతే? అసలే మాట్లాడ్డం లేదు. స్పందించాల్సిన, నోరు తెరవాల్సిన అంశాలు చాలానే ఉన్నాయి. కానీ?అంతా చూద్దాం? చేద్దాం అన్నట్టు నిర్లిప్తంగా ఉంటున్నారట. ఈ తీరు క్షేత్ర స్థాయిలో కార్యకర్తలను అయోమయంలోకి నెడుతోందన్న చర్చ నడుస్తోంది పార్టీ సర్కిల్స్‌లో. ఎవరి సంగతి ఎలాఉన్నా? కనీసం అధికార ప్రతినిధులైనా మాట్లాడాలి కదా..? వాళ్ళెందుకు రియాక్ట్ అవడం లేదు? అలా ఎందుకు జరుగుతోందని ఆరా తీస్తే? అంతా అధ్యక్షులవారి మహిమ అన్న సమాధానం వస్తోందట. మేం కూడా మా అధ్యక్షుడిని ఫాలో అయిపోతున్నాంలే.
ఆయనగారికి లేని దురద మాకెందుకంటూ సన్నిహితుల దగ్గర అంటున్నట్టు సమాచారం. మా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవే ఏ విషయంలోనూ ఓపెన్‌గా మాట్లాడ్డం లేదు? ఇక మేమేం నోరు తెరుస్తామని అంటున్నట్టు సమాచారం. మాధవ్ ఎప్పటికప్పుడు సిద్ధాంతాల గురించి చెప్పడమే తప్ప?క్షేత్ర స్థాయిలో రాజకీయ కార్యాచరణపై దృష్టి పెట్టడం లేదన్న అసంతృప్తి ఉందట ఏపీ బీజేపీ వర్గాల్లో. ఆయన జిల్లాల పర్యటనల్లో కూడా సిద్ధాంత పరమైన చర్చలే తప్ప? రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయడం, రాజకీయంగా ఉనికి చాటుకోవడం లాంటి అంశాల మీద దృష్టి సారించడం లేదని చెప్పుకుంటున్నారు. ఇటీవల కూటమి కార్యక్రమాల్లో సైతం ఆయన ఫాలోయర్‌లా కనిపిస్తున్నారే తప్ప? రాష్ట్ర అధ్యక్షుడిగా బీజేపీ వాయిస్ వినిపించడంలో వెనకబడుతున్నారన్న అభిప్రాయం బలపడుతోందట.ఆయన ఎందుకు అలా ఉంటున్నారో తెలీక పార్టీ మిగతా నేతలు సతమతం అవుతున్నట్టు సమాచారం. కేంద్రం ఏదైనా కార్యక్రమానికి పిలుపునిస్తేనో, పథకం ప్రారంభిస్తేనో తప్ప? రాష్ట్ర పార్టీకంటూ ప్రత్యేక కార్యాచరణ లేకుండా పోయిందని, అదే పెద్ద మైనస్ అన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది కేడర్‌లో. రాష్ట్ర ప్రజలు ఏం కోరుకుంటున్నారో, అధికార కూటమి భాగస్వామిగా తామేం చేయాలో కూడా క్లారిటీ లేకుండా పోయిందని, ఇదంతా అధ్యక్షుడి ఉదాసీనత వల్లేనన్న చర్చ జరుగుతోందట కమలం వర్గాల్లో. ఏపీ బీజేపీ అధ్యక్షుడు స్పీడు పెంచకపోతే క్షేత్రస్థాయి బలోపేతం కావడం సంగతి తర్వాత? ఉన్న అరకొర బలం కూడా తుడిచిపెట్టుకుపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు కార్యకర్తలు.

# రాధా ఫ్రెండ్ షిప్... బూమ్ రాంగ్ అవుతుందా

విజయవాడ భారత శక్తి, అక్టోబర్ 12:
ఉమ్మడి ఏపీలో వంగవీటి కుటుంబానికి ఘనమైన చరిత్ర. వంగవీటి మోహన్ రంగా ఒక చరిత్ర సృష్టించారు. ప్రజా సంఘాల నాయకుడిగా విజయవాడలో తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే అయ్యింది ఒక్కసారి మాత్రమే అయినా.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయ్యారు. కాపు సామాజిక వర్గానికి అండగా నిలిచారు. అందుకే ఆయన చనిపోయి మూడున్నర దశాబ్దాలు అయినా ఆయన మాత్రం తెలుగు రాజకీయాల్లో సజీవంగా ఉన్నారు. అయితే ఆయన పేరుతో రాజకీయ పార్టీలు లబ్ది పొందుతున్నాయి తప్ప.. ఆయన వారసుడు వంగవీటి రాధాకృష్ణ మాత్రం లాభపడింది తక్కువ. దానికి ఆయన స్వయంకృతాపరాధం ఉంది. మనం తీసుకునే నిర్ణయాలు.. అనుసరించే వ్యూహం బట్టి రాజకీయాల్లో రాణింపు ఉంటుంది. ఈ విషయంలో మాత్రం ఆయన తొందరపాటు చర్యలే ఆయనకు ఈ పరిస్థితికి తెచ్చిపెట్టాయి. 2004లో విద్యార్థి దశలో ఉన్నారు వంగవీటి రాధాకృష్ణ. ఆ సమయంలో పాదయాత్ర చేశారు రాజశేఖర్ రెడ్డి. వంగవీటి మోహన్ రంగ కుమారుడిగా గుర్తించి రాధాకృష్ణను ప్రోత్సహించారు. ఏకంగా అసెంబ్లీ టికెట్ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో గెలిచిన రాధాకృష్ణ 3 పదుల వయసు లోనే అసెంబ్లీలో అడుగుపెట్టారు. అందరి దృష్టిని ఆకర్షించగలిగారు. అయితే 2009లో ఆయన చేసిన తప్పిదం శాపంగా మారింది. ప్రజారాజ్యం పార్టీలోకి వెళ్లిపోయారు రాధాకృష్ణ. రాజశేఖర్ రెడ్డి వద్దని వారించినా వినలేదు. ప్రజారాజ్యం పార్టీలో చేరి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అదే ఎన్నికల్లో రెండోసారి కాంగ్రెస్ తరపున గెలిచి ఉంటే తప్పకుండా వంగవీటి రాధాకృష్ణ మంత్రి అయ్యేవారు. ఏపీ రాజకీయాల్లో బలమైన శక్తిగా ఎదిగేవారుఅయితే అదే ప్రజారాజ్యం పార్టీ కాంగ్రెస్లో విలీనం అయిన వేళ చాలా బాధపడ్డారు రాధాకృష్ణ. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీ తరపున 2014 ఎన్నికల్లో పోటీ చేశారు. కానీ ఓడిపోయారు. వైసీపీ సైతం అధికారంలోకి రాలేదు.



కనీసం రాధాకృష్ణకు గుర్తింపు దక్కలేదు. 2019 ఎన్నికల్లో వైసీపీ టికెట్ లభించలేదు. దీంతో తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు రాధాకృష్ణ. అది మొదలు తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ వచ్చారు. మొన్నటి ఎన్నికల్లో కూటమి తరుపున ప్రచారం చేశారు. అయితే చంద్రబాబుతో పాటు లోకేష్ రాధాకృష్ణకు మంచి అవకాశం ఇవ్వాలని చూస్తున్నారు. కానీ ఇప్పుడు స్నేహితుల రూపంలో ఆయనకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.వైసిపి హయాంలో కొడాలి నానితో పాటు వల్లభనేని వంశీ వ్యవహరించిన తీరు అందరికీ తెలిసిందే. వారిద్దరి ప్రవర్తన పై వైసీపీలో సైతం అభ్యంతరాలు ఉన్నాయి. అయితే వైసిపి అధికారంలో ఉన్నప్పుడు రాధాకృష్ణను ఆ పార్టీలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నించినట్లు వార్తలు వచ్చాయి. అదీ జరగలేదు. అయితే ఇప్పుడు రాధాకృష్ణకు మంచి అవకాశాలు దక్కే పరిస్థితి ఉన్న నేపథ్యంలో.. స్నేహం పేరిట వల్లభనేని వంశీతో పాటు నాని ఆయనను కలవడానికి టిడిపి శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. వైసీపీ హయాంలో అధినేత చంద్రబాబుతో పాటు లోకేష్ ను తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టిన వ్యక్తులతో వంగవీటి రాధాకృష్ణ ఎలా కలుస్తారని టిడిపి శ్రేణులు ప్రశ్నిస్తున్నాయి. ఒకవైపు రాధాకృష్ణ రాజకీయ ఎదుగుదలకు సరైన నిర్ణయాలు తీసుకోలేదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్న తరుణంలో.. తన కెరీర్ కు ఇబ్బంది కలిగించే స్నేహాన్ని దూరం పెట్టడమే మేలన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. రాజకీయాలు వేరు, స్నేహాలు వేరు అని అనవచ్చు. కానీ విపరీతమైన ధోరణిలతో వ్యవహరించే అటువంటి వారికి దూరంగా ఉండడం చాలా మేలు. ఈ కారణంతో వంగవీటి రాధాకృష్ణ కూటమి ప్రభుత్వంలో పదవి దక్కదు అని చెప్పలేము కానీ.. వీటిపై అభ్యంతరాలు వ్యక్తం చేసేవారు చాలామంది ఉంటారు. ఇక తెలుసుకోవాల్సింది వంగవీటి రాధాకృష్ణ.

# రుషికొండను ఏం చేద్దాం

విశాఖపట్టణం, అక్టోబరు 12
విశాఖ రుషికొండ భవనాలు మరోసారి చర్చకు వచ్చాయి. ఈ భవనాల వినియోగం విషయంలో ఏపీ ప్రభుత్వం ఎటూ తేల్చుకోలేకపోతోంది. ఇప్పటికే అధికారంలోకి వచ్చి 16 నెలలు అవుతోంది. ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అనివార్య పరిస్థితి ఏపీ ప్రభుత్వానికి ఏర్పడింది. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో 500 కోట్ల రూపాయలతో రుషికొండ భవనాలను నిర్మించారు. కానీ ఎందుకు నిర్మించారో అధికారికంగా ప్రకటించలేదు వైసీపీ ప్రభుత్వం. అయితే అది ముఖ్యమంత్రి పరిపాలన కార్యాలయంగా భావించి నిర్మించారని.. అందులో తప్పు ఏముందని అప్పట్లో వైసీపీ నేతలు ప్రశ్నించేవారు. కానీ ఇప్పుడు దానిపై కనీసం కూడా మాట్లాడడం లేదు.విశాఖలో ల్యాండ్ మార్క్.. విశాఖలో



రిషికొండ అనేది ఒక ల్యాండ్ మార్క్. ప్రసిద్ధ పర్యాటక ప్రాంతం. అక్కడ కొండను గుల్ల చేసి పర్యాటక ఆనవాళ్లను తొలగించారు. భారీ భవంతులను నిర్మించారు. పర్యాటక శాఖ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు పూర్తి చేశారు. కానీ ఫలానా కోసం నిర్మాణాలు అని చెప్పలేకపోయారు. పనులు పూర్తి చేసి ప్రారంభించలేకపోయారు. విశాఖ పాలనా రాజధానిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. అది ముఖ్యమంత్రి కార్యాలయం కోసమేనని అప్పట్లో మంత్రులు ఒకరిద్దరు ప్రకటించారు. కానీ అధికారికంగా ప్రకటించేందుకు అప్పటి వైసిపి ప్రభుత్వం ముందుకు రాలేదు. 2024 ఎన్నికల్లో వైసీపీ గెలిచి ఉంటే మాత్రం ఆ భవనాల నుంచి ముఖ్యమంత్రి తప్పకుండా ప్రారంభించి ఉండేది అన్నది బహిరంగ రహస్యం.అయితే కూటమి అధికారంలోకి వచ్చి 16 నెలలు అవుతోంది. కానీ రుషికొండ భవనాల వినియోగం విషయంలో ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేకపోతోంది. మొన్న ఆ మధ్యన సినిమాల చిత్రీకరణతో పాటు సినీ పరిశ్రమకు సంబంధించి ఉపయోగించుకోవాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం సాగింది. పర్యాటక రంగంలో పేరు మోసిన సంస్థలకు అద్దెకు ఇవ్వాలన్న ప్రతిపాదన కూడా వచ్చింది. ఆపై పర్యాటక అతిథి గృహాలుగా, భారీ ఎగ్జిబిషన్ల నిర్వహణకు అనుగుణంగా తీర్చిదిద్దాలన్న ప్రతిపాదనలు కూడా వచ్చాయి. కానీ అవేవీ కార్యరూపం దాల్చలేదు.తాజాగా ఈరోజు క్యాబినెట్ సమావేశం జరిగింది. ఆ సమావేశంలో రుషికొండ భవనాలపై మరోసారి చర్చ జరిగింది. భవనాల నిర్వహణ, విద్యుత్ చార్జీలకు నెలకు 25 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని.. గతంలో రుషికొండ పర్యాటక ప్రాంతం ద్వారా నెలకు కోటి రూపాయలు ఆదాయం సమకూరేదని మంత్రులు ప్రస్తావించారు. ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిందేనని అభిప్రాయపడ్డారు. ఈ తరుణంలో సీఎం చంద్రబాబు ప్రజాభిప్రాయం కోసం ప్రకటనలు ఇవ్వాలని.. ప్రజలు కోరుకున్న విధంగానే రుషికొండ భవనాలను వినియోగించుకుందామని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి అయితే రుషికొండ భవనాల విషయం అటు తిరిగి ఇటు తిరిగి ప్రజల చేతుల్లోకి వెళ్లడం విశేషం.

=====================

# డాక్టర్లు, లాయర్లుతో జనసురాజ్ జాబితా

పాట్నా, భారత శక్తి, అక్టోబర్ 12:
బిహార్ దంగల్ మొదలైంది. రెండు విడతల్లో నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు జరుగనున్నాయి. అధికార జేడీఎస్, బీజేపీ, ప్రతిపక్ష మహాఘట్‌బంధన్(ఆర్జేడీ, కాంగ్రెస్ తదితరపార్టీలు) నువ్వా నేనా అన్నట్లు పోటీకి సిద్ధమవుతున్నాయి. ఓపీనియన్ పోల్స్ ఇరు పార్టీల మధ్య గట్టి పోటీ ఉంటుందని తెలిపాయి. ఈ నేపథ్యంలో పీకే(ప్రశాంత్ కిశోర్) పార్టీ జన్ సురాజ్ కీలకం కాబోతోంది. 10 శాతం ఓట్లు పొందే అవకాశం ఉందని ఒపీనియన్ పోల్స్ తెలిపాయి. ఈ నేపథ్యంలో ప్రశాంత్ కిశోర్



బలమైన అభ్యర్థులను బరిలో దించుతున్నారు. 2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం జాతీయ స్థాయిలో ప్రధాన పార్టీల మధ్య సీట్ల పంచాయితీపై ఇంకా తుది ఒప్పందం కుదరలేదు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ, కాంగ్రెస్ నాయకత్వంలోని మహా ఘట్‌బంధన్ కూటముల్లో సీట్ల పంపిణీని చర్చిస్తూ తీవ్ర సమరసతలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా, చిరాగ్ పాశ్వాన్ నాయకత్వంలోని ఎల్.జె.పీ, జితన్ రామ్ మాంఝీ నేతృత్వంలోని హెచ్.ఏఎం పార్టీల డిమాండ్లు బీజేపీతో చర్చలను క్లిష్టతరం చేశారు. మహా ఘట్‌బంధన్‌లోనూ ఇదే పరిస్థితి.

జన్ సురాజ్ పార్టీ కొత్త దిశ

ప్రశాంత్ కిశోర్ ఏర్పాటు చేసిన జన్ సురాజ్ పార్టీ తొలి జాబితాలో బీసీలు, మైనారిటీ వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చింది. 16% ముస్లింలు, 17% అత్యంత వెనుకబడిన వర్గాలకు చెందిన అభ్యర్థుల్లతో, పార్టీ క్లీన్ ఇమేజ్, అవినీతినేని పోరాట శాంప్రదాయాన్ని ఆకర్షిస్తోంది. విద్యావేత్తలు, మాజీ అధికారులు పార్టీలో పోటీ చేసి సామాజిక న్యాయార్థం ప్రతిబింబించే ప్రయత్నం చూపించారు.

ప్రముఖ అభ్యర్థులు

- కేసీ.సిన్హా: ప్రముఖ గణిత శాస్త్రవేత్త, పట్నా విశ్వవిద్యాలయం వైస్?ఛాన్సలర్ (సీనియర్ విద్యా నిపుణుడు)
- వైబీ.గిరి: పట్నా హైకోర్టు సీనియర్ న్యాయవాది, భారత అదనపు సొలిసిటర్ జనరల్
- డాక్టర్ అమిత్ కుమార్ దాస్: పట్నా మెడికల్ కాలేజ్ పూర్వ విద్యార్థి, గ్రామీణ ఆరోగ్య సేవా కార్యక్రమ కారులు

జన్ సురాజ్ పార్టీలో ఆయన వర్గీయ పోటీపై ప్రశాంత్ కిశోర్ సొంతంగా పోటీ చేయబోతాడా అని ఉత్కంఠ నెలకొంది. రాఘోపూర్, తేజస్వి యాదవ్ స్థలాలపై ఆయన పోటీ చేయవచ్చు అనే అంచనాలు ఉన్నాయి. కర్గహర్ నుంచి ఆయన బలమైన అభ్యర్థి రితేష్ రంజన్ (పాండే) పోటీ చేస్తోందని తెలుస్తోంది.

? ప్రధాన పార్టీల మధ్య సీట్ల పంచాయితీ ఒప్పందం తేలికపాటే కాదని నిపుణులు చెప్తున్నారు

# కమలం కామ్...



హైదరాబాద్, భారత శక్తి, అక్టోబర్ 12:
జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్ వచ్చింది. ఈ నెల 13న నోటిఫికేషన్ వెలువడుతుంది. కానీ? బీజేపీ ఇంకా తన అభ్యర్థిని ప్రకటించలేదు. అసలా విషయంలో ఒక క్లారిటీ ఉందో లేదో కూడా బయటికి తెలియడం లేదు. అభ్యర్థి ఎంపిక కోసం ముగ్గురు నాయకులతో కమిటీ వేసి అభిప్రాయ సేకరణ కూడా చేసింది పార్టీ రాష్ట్ర నాయకత్వం. ఈ క్రమంలో? త్వరలోనే ముగ్గురు పేర్లతో రాష్ట్ర ఎన్నికల కమిటీ కేంద్ర పార్టీకి లిస్ట్ పంపబోతోందట. మరోవైపు ఈసారిపార్టీ టిక్కెట్ ఆశిస్తున్న వాళ్ళ లిస్ట్ చాంతాడంత ఉంది. ఇక్కడ విశేషం ఏంటంటే.. జూబ్లీహిల్స్ కమలం టిక్కెట్ ఆశిస్తున్న వారిలో పురుషుల కన్నా మహిళలే ఎక్కువగా ఉన్నారు. వాళ్ళలో కొందరైతే గట్టిగానే ప్రయత్నాలు చేసుకుంటున్నట్టు సమాచారం. ప్రస్తుతం రేస్‌లో అరడజన్‌కు పైగా మహిళా నేతల పేర్లు ప్రచారంలో ఉన్నాయి. గత ఎన్నికల్లో టికెట్ ఆశించిన జూటూరు కీర్తి రెడ్డి ఈసారి నాకో ఛాన్స్ అంటున్నారట. అందుకు తగ్గట్టే? ఆమె నియోజకవర్గంలో ఎప్పటి నుంచో తిరుగుతున్నారు కూడా. బీజేపీ మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ వీరపనేని పద్మ కూడా సీటు ట్రయల్స్‌లో ఉన్నారు. తనకు సామాజికవర్గం కలిసి వస్తుందని నమ్మకంగా ఉన్నారట ఆమె.ఇక మరో మహిళా నేత ఆకుల విజయ కూడా టికెట్ కోసం గట్టి ప్రయత్నాలే చేసుకుంటున్నట్టు సమాచారం. పార్టీకి చెందిన కొందరు పెద్ద నేతలతో కూడా రికమండ్ చేయించుకుంటున్నారట ఆమె. ఆ నేతలు అభిప్రాయ సేకరణ కమిటీ ముందు తమ మనసులో మాట చెప్పేసినట్టు తెలుస్తోంది. ఇక గత లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్ నుంచి పోటీచేసి ఓడిపోయిన మాధవీలత కూడా టికెట్ రేస్‌లోకి వచ్చేశారట. ఆమె తనకున్న పరిచయాలతో ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ చేస్తున్నట్టు చెప్పుకుంటున్నాయి పార్టీ శ్రేణులు. రీసెంట్‌గా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును కలిశారు జయసుధ. దీంతో ఆమె పేరు కూడా జూబ్లీ హిల్స్ అభ్యర్థిగా తెరపైకి వచ్చింది.ఇక బండారు దత్తాత్రేయ కూతురు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బండారు విజయ లక్ష్మి పేరు కూడా వినిపిస్తోంది. విజయలక్ష్మి పేరు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ వినిపించింది? సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏదో ఒక సీట్ నుండి ఆమె పోటీ చేయవచ్చన్న ప్రచారం జరిగినా? సాధ్యపడలేదు. ఇక గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ , బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తీక రెడ్డి కూడా పార్టీ అడిగితే? పోటీకి సిద్ధమని అంటున్నారట. ఈ రకంగా జూబ్లీహిల్స్ కోసం తెలంగాణ బీజేపీలో మహిళా నేతలు మేమంటే మేమంటూ పోటీలు పడుతున్నారు. ఎవరికంటే ఏం తక్కువ కాదంటూ? సీరియస్ ట్రల్స్‌లో ఉన్నారట. దీంతో పార్టీ అధిష్టానం ఎవరివైపు మొగ్గుకతుందన్న ఉత్కంఠ పెరుగుతోంది.

# లీడర్లు సరే... కేడర్ సంగతేంటీ

విజయవాడ భారత శక్తి, అక్టోబర్ 12:
ఇటీవలి రోజులలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలు టీడీపీ , జనసేన పార్టీల మధ్య సంబంధాలపై చర్చనీయాంసంగా మారాయి. ముఖ్యంగా అసెంబ్లీలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చేసిన వ్యాఖ్యలు రెండు పార్టీల మధ్య స్వల్ప ఉద్రిక్తతకు దారి తీశాయి. ఈ సంఘటనలతో క్షేత్రస్థాయిలో ఉన్న నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం, సోషల్ మీడియాలో దూషణలకు దిగడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. అయితే ఈ ఉద్రిక్తతలు పైస్థాయిలో అంతగా ప్రభావం చూపలేదని చెప్పాలి.అయితే అగ్రనేతల స్థాయిలో మాత్రం సమన్వయం కొనసాగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యం బాగాలేదని తెలుసుకుని ఆయన నివాసానికి వెళ్లి దాదాపు నలభై నిమిషాలు సమావేశం కావడం, చర్చలు జరపడం రెండు పార్టీల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని చూపించింది. దీంతో తాత్కాలికంగా ఉన్న ఉద్రిక్తతలు చల్లారినట్లు కనిపించాయి. పై స్థాయిలో ఇద్దరు నాయకులు పరస్పర గౌరవం, అవగాహనతో ముందుకు సాగుతున్నారు.విజయవాడ లో జరిగిన "ఆటో డ్రైవర్ల సేవలో" అనే కార్యక్రమంలో పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఇద్దరూ పాల్గొని ఒకే వేదికపై కనిపించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయకత్వాన్ని ప్రశంసించడం, ఆయన సారథ్యంలో రాష్ట్రం ముందుకు సాగుతోందని చెప్పడం కూడా రెండు పార్టీల మధ్య ఉన్న అనుబంధాన్ని బలపరిచింది. దీని ద్వారా అగ్ర నాయకుల మధ్య పెద్ద విభేదాలు లేవని స్పష్టమవుతోంది.అయితే క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలకు మద్దతుగా నిలిచిన టీడీపీ నాయకులు, దానికి వ్యతిరేకంగా స్పందించిన జనసేన నేతలు పరస్పరం విమర్శలు చేసుకుంటున్నారు. చిరంజీవి పై బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను తప్పు అంటున్న జనసేన నాయకులు ఎక్కువగా ఉన్నారు. ఈ కారణంగా కొన్ని నియోజకవర్గాల్లో రెండు పార్టీల మధ్య విభేదాలు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితి కొనసాగితే నష్టం క్షేత్రస్థాయి నాయకులకే జరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఇక రాబోయే ఎన్నికల దృష్ట్యా రెండు పార్టీలూ తమ బలం పెంపుపై దృష్టి సారిస్తున్నాయి. జనసేన పార్టీ నూతన నాయకులను ముందుకు తెచ్చే ప్రయత్నంలో ఉండగా, టీడీపీ మాత్రం ఆచితూచి అభ్యర్థులను ఎంపిక చేయాలని చూస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న ఈ అంతర్గత విభేదాలు కొంతమంది స్థానిక నాయకులకు ఇబ్బందులు తెచ్చే అవకాశం ఉంది. అగ్ర నాయకులు పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్న సమయంలో, క్షేత్రస్థాయి నాయకులు కూడా అదే మార్గాన్ని అనుసరించాల్సిన అవసరం ఉంది. లేకపోతే పార్టీ బలహీనపడడమే కాకుండా, వారి రాజకీయ భవిష్యత్తుపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది.

# కాంగ్రెస్‌లో మొదలైన కలకలం

హైదరాబాద్, భారత శక్తి, అక్టోబర్ 12:
కయ్యాలకు కేరాఫ్‌గా నిలిచే కాంగ్రెస్‌లో అసలు కథ ఇప్పుడే మొదలైంది. జూబ్లీహిల్స్ ఉప సమరం వేళ? అభ్యర్థిని ప్రకటించేదాకా ఒక ఎత్తు.. అభ్యర్థిని ప్రకటించాక మరో ఎత్తన్నట్టు.. ఉడుకు పుట్టించే సిసలైన ఎలక్షన్ ఎపిసోడ్ ఇప్పుడే షురూ అయింది. అధికార పార్టీగా ప్రత్యర్థుల కన్నా ముందుండాల్సిన పార్టీని? ఈ కలహాలు వెనక్కి లాగుతాయా? అంతా సెట్‌రైట్ చేసేందుకు హైకమాండ్ చేస్తున్న ప్రయత్నాలు ఫలించి.. ముందుకు నడిపిస్తాయా? ఇప్పుడే హాట్ టాపిక్‌గా మారింది.స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్ పడటంతో.. ఇప్పుడు అందరి దృష్టీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికవైపు మళ్లింది. బస్తీమే సవాల్ అన్నట్టుగా.. ప్రధాన పార్టీలన్నీ పోటాపోటీగా ఉపసమరానికి సన్నద్ధమవుతున్నాయి. అయితే ఇక్కడ మాగంటి సునీత పేరు ప్రకటించి, అభ్యర్థి విషయంలో బీఆర్ఎస్ ఒకడుగు ముందుండగా.. కాస్త లేటైనా మల్లగుల్లాలు పడి నవీన్ యాదవ్‌ను క్యాండిడేట్‌గా కన్ఫామ్ చేసింది కాంగ్రెస్ పార్టీ. ఇక, బీజేపీ సైతం అదే పనిలో బిజీగా ఉంది. ఏ క్షణమైనా.. తమ అభ్యర్థిని కన్ఫామ్



చేసేందుకు చర్చోపచర్చలు జరుపుతోంది. కాంగ్రెస్‌లో అప్పుడే కల్లోలం మొదలైపోయింది. అంతా సవ్యంగా ఉంటే అది కాంగ్రెస్ పార్టీ ఎందుకవుతుంది? అందుకే అసలు సిసలు జగడం ఇప్పుడే ముదిరినట్టు కనిపిస్తోంది. టిక్కెట్ విషయంలో ఆశలు పెట్టుకున్న నాయకుల సంఖ్య.. అంతకంతకూ పెరిగిపోవడమే దీనికి కారణంగా తెలుస్తోంది. ఎవరికివారు తమస్థాయిలో విశ్వప్రయత్నాలు చేసినా? చివరికి అవకాశం మాత్రం లోకల్ లీడర్ నవీన్ యాదవ్‌కు దక్కింది. దీంతో, ఒక్కసారిగా అసంతృప్తి భగ్గుమంది. అలకలు మొదలైపోయాయిఈ సీటు విషయంలో మొదట్నుంచీ పట్టుబడుతున్న మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్.. తనకు అవకాశం ఇవ్వాల్సిందేనని పార్టీ పెద్దలకు తేల్చి చెప్పారు. అయితే, ఇప్పుడు తనను కాదని, ఏడాది కింద పార్టీలో చేరిన నవీన్‌యాదవ్‌కు టిక్కెట్ కన్ఫామ్ చేయడం? అంజన్‌కు ఆగ్రహం తెప్పించింది. దీంతో, రంగంలోకి దిగిన పార్టీ పెద్దలు? ఆయనను బుజ్జగిం చేపనిలో నిమగ్నమయ్యారు. మంత్రులు పొన్నం, వివేక్‌లతో పాటు.. ఇంచార్జ్ నటరాజన్ కూడా అంజన్ నివాసానికి వెళ్లి బతిమాలాల్సి వచ్చింది. తనను అవమానించారంటూ.. అంతెత్తున కోపంతో అంజన్ ఎగిరిపడ్డప్పటికీ, పార్టీ లైన్ దాటిపోనంటూ చెప్పడం కొసమెరుపు.జూబ్లీహిల్స్‌లో గల్లీ గల్లీకో లీడర్? ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి అభ్యర్థిగా ఊహించుకున్నారంటే అతిశయోక్తి కాదు. రెహ్మత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, మరో బీసీ నేత మురళీగౌడ్, మరో మాజీ కార్పొరేటర్? ఇలా ఒక్కరేంటి, కండువా వేసుకున్నోడల్లా అభ్యర్థిగా ఫీలైపోయారు. ఆ స్థాయిలో బ్యానర్లు కట్టేసుకుని హడావుడి చేశారు. ఇప్పటికే ఇక్కడ గెలుపు బాధ్యతలను, ప్రచార బాధ్యతలను భుజాన వేసుకున్న మంత్రులు పొన్నం, వివేక్‌లకు? అలాంటి నాయకులను సముదాయించడమే పనిగా మారిపోయింది. వరసబెట్టి అందరి ఇళ్లకూ వెళ్తున్న మంత్రులు.. బాబూ గొడవలొద్దు.. అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉందామంటూ అడుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఎలాగూ స్థానిక ఎన్నికలు కూడా లేవు కాబట్టి? ఇక మొత్తంగా జూబ్లీహిల్స్ బైపోల్ మీదే ఫోకస్ పెట్టి విజయం సాధించాలనుకుంటున్న అధికార కాంగ్రెస్‌కు? ఈ నేతల అసంతృప్తి తలనొప్పిగా మారేలా ఉంది. బుజ్జగింపులతో నేతలు అలకవీడినా అభ్యర్థి నవీన్ యాదవ్‌కు పూర్తిస్థాయిలో సహకరిస్తారా? అన్నదే అనుమానాలకు తావిస్తోంది. బీసీ కార్డును తెరమీదకు తీసుకొచ్చిన కాంగ్రెస్.. అందుకు తగ్గట్టే యాదవ వర్గానికి చెందిన అభ్యర్థిని నిలబెట్టింది.2014 అసెంబ్లీ ఎన్నికల్లో మజ్లిస్ తరఫున పోటీ చేసి 41,656 ఓట్లు సాధించి రెండో స్థానంతో నిలిచిన నవీన్ యాదవ్.. 2018లో కేవలం 18,817 ఓట్లతో సరిపెట్టుకున్నారు. అయితే, 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరినా అప్పుడు టిక్కెట్ దక్కలేదు. ఇప్పుడు మాగంటి మరణంతో వచ్చిన ఉప ఎన్నికల్లో.. అనూహ్యంగా దక్కిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భావిస్తున్నారు. మరి, హేమాహేమీలను కాదని.. సీటు దక్కించుకున్న నవీన్ యాదవ్? అంత వీజీగా విజయం సాధిస్తారా? అన్నదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.బీసీ కార్డు పరంగా చూసినా.. యాదవుల ఓట్లు జూబ్లీహిల్స్‌లో పదిహేనువేలకు మించిలేవు. ఃఖీా కంచుకోటలా మారిన ఈ స్థానంలో.. మిగితా బీసీ వర్గాలన్నీ గంపగుత్తగా నవీన్ యాదవ్ వెంట నిలుస్తాయనీ చెప్పలేం. ఒకవేళ ఎంఐఎం మద్దతునిస్తుందనుకున్నా? లక్ష వరకూ ఉన్న ముస్లిం ఓట్లు.. పూర్తిస్థాయిలో టర్నవుతాయనీ బలంగా అంచనావేయలేని పరిస్థితి. ఓవైపు సింపతీ యాంగిల్‌లో మాగంటి కుటుంబం ఇప్పటికే జనంలోకి దూసుకెళ్తోంది. బీజేపీ సైతం టఫ్ ఫైట్ ఇచ్చేందుకు సై అంటోంది. ఈ ఈక్వేషన్స్ అన్నీ ఒకెత్తయితే.. కలహాల కాంగ్రెస్‌లో ఎన్నికలవేళ అంతా కలిసి పనిచేయడమన్నది మరో ఎత్తు. మరీ ఈ ఎత్తుల్ని నవీన్‌యాదవ్ ఎలా అధిగమిస్తారనేదే ఆసక్తికర అంశం.

# తెలంగాణలో మరో టెట్ నోటిఫికేషన్

హైదరాబాద్, భారత శక్తి, అక్టోబర్ 12:
తెలంగాణలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) పరీక్షకు సంబంధించిన నోటిఫికేషన్ వచ్చే నెల లో విడుదల కానుంది. సుప్రీంకోర్టు తాజా తీర్పు కారణంగా.. ప్రస్తుతం ఉద్యోగంలో ఉన్న ఉపాధ్యాయులు (ఇన్-సర్వీస్ టీచర్లు) కూడా టెట్‌లో అర్హత సాధించడం తప్పనిసరి కానుంది. ప్రమోషన్స్‌కు కూడా టెట్ అర్హతను విధిగా చేయాలని విద్యాశాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. 45 వేల మందికి పైగా ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులు ఈ టెట్ పరీక్ష రాయడానికి సమాయత్తం అవుతున్నారు.తెలంగాణ రాష్ట్రంలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ పరీక్షకు సంబంధించిన నోటిఫికేషన్ నవంబర్ నెలలో విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన కీలకమైన తీర్పు నేపథ్యంలో ఈసారి టెట్ నిర్వహణకు సంబంధించిన జీవోలో ముఖ్యమైన మార్పులు చేయనున్నారు. ఈ పరీక్ష నిర్వహణకు విద్యాశాఖాధికారులు సన్నాహాలు చేస్తున్నారు.గతంలో 2011 సంవత్సరం తర్వాత ఉద్యోగంలో చేరే వారికి మాత్రమే టెట్ అర్హత తప్పనిసరి అనే నిబంధన ఉండేది. కానీ.. సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుతో ఈ నియమం మారింది. ప్రస్తుతం ఉద్యోగంలో ఉన్న ఉపాధ్యాయులు (ఇన్-సర్వీస్ టీచర్స్) కూడా టెట్‌లో అర్హత సాధించడం తప్పనిసరి కానుంది. న్యాయస్థానం ఆదేశాల మేరకు.. ప్రస్తుతం ఉన్న టెట్ జీవోలో సవరణలు చేయాల్సి ఉంది. ఉద్యోగ ప్రమోషన్లకు కూడా టెట్ అర్హత విధిగా ఉండాలనే అంశాలను కొత్త జీవోలో పొందుపరచాలని పాఠశాల విద్యాశాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది.ఈ మార్పుల కారణంగా.. ప్రమోషన్స్ కోసం పోటీ పడే ఉపాధ్యాయులు సహా సుమారు 45 వేల మందికి పైగా ఇన్-సర్వీస్ టీచర్లు రాబోయే రెండేళ్లలో టెట్‌లో తప్పనిసరిగా క్వాలిఫై కావాల్సి ఉంటుంది. ప్రమోషన్లకు దరఖాస్తు చేసుకునే వారిని కలిపితే ఈ సంఖ్య 60 వేల వరకు చేరే అవకాశం ఉంది. వీరంతా రాబోయే పరీక్షకు సమాయత్తం అవుతున్నారు.

## కొత్త రకం మోసం..

# రికార్డుల్లో కుబేరులు..

హైదరాబాద్, భారత శక్తి, అక్టోబర్ 12:
మోసపోతున్న వారు ఉంటే.. మోసం చేసే వారి సంఖ్య పెరుగుతూనే ఉంటుంది. ఇటీవల సైబర్ నేరగాళ్లు ఎలాగైనా ఇతరుల సొమ్ము కాజేయాలనే ఉద్దేశంతో వివిధ రకాల పన్నాగాలు వేస్తున్నారు. అందులో కొన్ని విజయవంతం అవుతాయి.. మరికొన్ని ఫెయిల్ అవుతాయి. అయితే ఇక్కడ వీటికి విభిన్నంగా డబ్బులను దోచుకునే ప్లాన్ వేశారు. ఎవరికీ అనుమానం రాకుండా.. కేంద్ర ప్రభుత్వాన్నే మోసం చేసే రేంజ్ కు వెళ్లిపోయారు. ఇంతకు ఏం జరిగింది..? వాళ్లు చేస్తున్న పని ఏంటి..?హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని ఇతర ప్రాంతాల్లో కొత్త రకం మోసం వెలుగు చూస్తోంది. ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారులు, అడ్డా కూలీలు వంటి సామాన్య ప్రజలను కొందరు కేటుగాళ్లు తమ అక్రమ లావాదేవీలకు వాడుకుంటున్నారు. వీరికి తెలియకుండానే.. ఈ అమాయక ప్రజలు ఒక్కసారిగా రికార్డుల్లోకి కుబేరులుగా మారిపోతున్నారు. వీరి పేర్ల మీద బోగస్ కంపెనీలు సృష్టించి.. కోట్ల రూపాయల టర్నోవర్ జరిగినట్టు లెక్కలు చూపిస్తున్నారు. అసలు విషయం ఏమిటంటే.. ఈ మోసగాళ్లు పన్నులు ఎగ్గొట్టడానికి, జీఎస్టీ నుంచి ఇన్పుట్ ట్యాక్స్ క్రెడిట్ సబ్సిడీని అక్రమంగా పొందడానికి ఈ సామాన్యులను పావులుగా ఉపయోగిస్తున్నారు.ఈ మోసాలు ఎలా జరుగుతున్నాయంటే.. మోసగాళ్లు ముందుగా సామాన్యుల వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తున్నారు. వ్యక్తిగత లోన్, హౌస్ లోన్లు బ్యాంక్ నుంచి ఇప్పిస్తామని.. స్వచ్ఛంద సంస్థల నుంచి ఆర్థిక సాయం అందేలా చూస్తామని నమ్మబలుకుతారు. దీని కోసం ఆ ఆటో డ్రైవర్లు, టీ కొట్టు నిర్వాహకులు, అడ్డా కూలీలు.. తమ ఆధార్, పాన్ కార్డు, ఓటర్ ఐడీల జిరాక్స్ కాపీలను ఇస్తారు.కీలకమైన విషయం ఏమిటంటే.. కేవలం ఆధార్ కార్డు ఆధారంగానే జీఎస్టీ టిన్ నంబర్‌ను పొందే వెసులుబాటును ఈ కేటుగాళ్లు తమ నేరాలకు తెలివిగా వాడుకుంటున్నారు. ఆ పత్రాలను ఉపయోగించి బోగస్ సంస్థల పేరిట జీఎస్టీ రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నారు. ఆ టిన్ నంబర్ల ద్వారా అసలు జరగని వ్యాపార లావాదేవీలు జరిగినట్లు నకిలీ ఇన్వాయిస్‌లు సృష్టించి, వాటిని అడ్డుపెట్టుకుని కోట్ల రూపాయల ఇన్పుట్ ట్యాక్స్ క్రెడిట్ సబ్సిడీని దొంగిలిస్తున్నారు.ఈ మోసపోయిన అమాయకులకు తాము చేసిన వ్యాపారం గురించి గానీ.. కోట్ల టర్నోవర్ గురించి గానీ అసలు తెలియదు. ఎప్పుడైతే జీఎస్టీ అధికారులు ఇంటికొచ్చి.. వారి పేరిట వందల కోట్ల లావాదేవీలు జరిగాయని నోటీసులు ఇస్తారో.. అప్పుడే వారు ఉలిక్కిపడి తాము మోసపోయినట్లు తెలుసుకుంటున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో రుణం కోసం ప్రయత్నించిన ఒక ఆటో డ్రైవర్‌కు ఇలాగే రూ. 100 కోట్ల టర్నోవర్‌పై జీఎస్టీ నోటీస్ వచ్చింది. దీంతో తినడానికే సరిగ్గా తిండి లేక.. ఉండటానికి ఇల్లు లేని తమ జీవితం దుర్భరంగా ఉంటే.. ఇంత డబ్బు ఎక్కడి నుంచి వస్తుందని వారు బాధపడి, ఆ నోటీసులకు ఏం సమాధానం చెప్పాలో తెలియక పోలీసులు, లాయర్ల చుట్టూ తిరుగుతున్నారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఈ ఏడాది 12 నుంచి 15 వరకు ఇలాంటి కేసులు నమోదయ్యాయి. ఇందులో కొన్ని ట్రేడింగ్ కంపెనీలు ఏపీ, మహారాష్ట్రల వ్యాపారులకు ముడి ఇనుము సరఫరా చేసినట్లు లెక్కలు చూపించి.. నకిలీ బిల్లులతో ఏకంగా రూ. 33 కోట్ల ఎంఅ పొందారు. అందుకే పోలీసులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. మీరు ఈ మోసగాళ్ల బారిన పడకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. అందులో.. మీ ఆధార్, పాన్ వంటి ముఖ్యమైన పత్రాలను ఎవరికీ ఇవ్వకూడదు. రుణం తీసుకోవాలంటే నేరుగా బ్యాంకులను మాత్రమే సంప్రదించండి.ఏదైనా కంపెనీలో ఉద్యోగానికి లేదా మరేదైనా అవసరానికి మీ ఐడీ పత్రాలు అడిగితే.. ఆ సంస్థకు సరైన చిరునామా, ఫిజికల్ ఆఫీస్ ఉన్నాయా లేదా అని పరిశీలించండి. ఆన్‌లైన్‌లో కంపెనీ వివరాలు కనిపించకపోతే అది బోగస్ అయ్యే అవకాశం ఉంది. జీతం ఇవ్వడానికి ముందు డబ్బు కట్టమని అడగడం, లేదా అధిక ధర కలిగిన వస్తువులు కొని తిరిగి పంపమని అడగడం వంటివి జరిగితే అది మోసమే అని గుర్తించండి.

# హైదరాబాద్ అభివృద్ధి రూ.10 వేల కోట్లు.. ఆ ఏరియాల్లో కూడా మెట్రో..

హైదరాబాద్, భారత శక్తి, అక్టోబర్ 12:
తెలంగాణ రియల్ ఎస్టేట్ రంగం ఎదుగుదలకు అనుగుణంగా.. రాష్ట్రంలోని పెట్టుబడి అవకాశాలపై విస్తృత ప్రచారం చేయాల్సిన బాధ్యత నరెడ్కోపై ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైటెక్స్‌లో జరిగిన ప్రాపర్టీ షోను ఆయన ప్రారంభించారు. హైదరాబాద్ అభివృద్ధికి తమ ప్రభుత్వం ఏటా రూ. 10 వేల కోట్లు కేటాయిస్తోందని.. రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ వంటి ప్రణాళికలతో నగర ముఖ చిత్రాన్ని మారుస్తున్నామని తెలిపారు. హైడ్రా చర్యల ద్వారా ప్రభుత్వ భూములు రక్షించబడుతున్నాయని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని రియల్ ఎస్టేట్ ఎదుగుదలను దృష్టిలో ఉంచుకొని.. రాష్ట్ర వనరులు, పెట్టుబడి అవకాశాలపై విస్తృత ప్రచారం చేయాల్సిన బాధ్యత నరెడ్కో పై ఉందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన ప్రాపర్టీ షోను మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగర అభివృద్ధికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు. గత రెండేళ్లలో దాదాపు రూ. 20 వేల కోట్లకు పైగా నిధులను హైదరాబాద్ అభివృద్ధికి



వినియోగించినట్లు ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో నగరం అన్ని దిక్కులా అభివృద్ధి చెందేలా సమగ్ర ప్రణాళికలు అమలు చేయనున్నట్లు వివరించారు.హైదరాబాద్ ముఖచిత్రాన్ని మార్చేందుకు మూసీ నది ప్రక్షాళన, సుందరీకరణ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. రాష్ట్రంలోని అన్ని ముఖ్య ప్రాంతాలను కలుపుతూ నిర్మించబోయే రీజినల్ రింగ్ రోడ్డు నగరంలో గ్రామీణ అనుసంధానాన్ని మెరుగుపరుస్తుంది. మెట్రో వ్యవస్థ హైదరాబాద్ చుట్టూ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో నగరవాసులకు ట్రాఫిక్ నుంచి ఉపశమనం లభించనుంది. వీటితో పాటు.. మురుగు నీటి శుద్ధి కోసం రూ. 4 వేల కోట్లతో అత్యాధునిక మురుగునీటి శుద్ధి కేంద్రాలు నిర్మించబోతున్నారు.హైడ్రా వంటి సంస్థల ద్వారా ప్రభుత్వ స్థలాలు, చెరువుల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. కొంతమందిలో ఈ కఠిన చర్యలు భయం కలిగించినా, ప్రజా ఆస్తులు రక్షించబడుతున్నాయన్న మంచి ఫలితాలు కనిపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. రాయదుర్గంలో ఇటీవల ఎకరా భూమి రూ. 177 కోట్ల ధర పలకడం హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ఎంత వేగంగా దూసుకుపోతుందో నిరూపిస్తుందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.నరెడ్కో ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి.. కేవలం విల్లాలు, హై-రైజ్ భవనాల నిర్మాణం వరకే పరిమితం కాకుండా.. మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో గృహాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. సంపద సృష్టికర్తలుగా రియల్టర్లను తమ ప్రభుత్వం గౌరవిస్తుందని పేర్కొంటూ.. వారి సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు.చివరగా.. రియల్ ఎస్టేట్ సంస్థలు తమ సీఎస్ఆర్ నిధులను విద్య, వైద్యం వంటి సామాజిక రంగాలపై అధికంగా ఖర్చు చేయాలని ఆయన ఆదేశించారు. విద్యారంగంలో అంతర్జాతీయ ప్రమాణాలతో 100 ప్రభుత్వ పాఠశాలలు నిర్మించడంతో పాటు.. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని ఆయన ఈ సందర్భంగా వివరించారు.

# హాట్ స్పాట్ గా ఉపఎన్నిక

హైదరాబాద్, భారత శక్తి, అక్టోబర్ 12:



తెలంగాణ రాజధాని విశ్వనగరం హైదరాబాద్‌లోని కీలకమైన జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక రాజకీయంగా హాట్‌స్పాట్‌గా మారింది. సిట్టింగ్ సీటు నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. తన ఖాతాలో వేసుకోవాలని అధికార కాంగ్రెస్ తహతహలాడుతోంది. రాజాసింగ్ పార్టీని వీడిన నేపథ్యంలో జూబ్లీ హిల్స్‌లో కాషాయ జెండ ఎగరేసి తెలంగాణలో బీజేపీ బలంగా ఉందని నిరూపించాలని కమలనాథులు ఉబలాటపడుతున్నారు. గెలుపు కోసం సర్వం సిద్ధం చేసుకున్నారు. వ్యూహ ప్రతివ్యూహాలు పన్నుతున్నారు. రాబోయే నవంబర్ 11 పోలింగ్‌తో ఈ పోరు ఒకే నియోజకవర్గం వరకే కాక, నగర రాజకీయ సమీకరణాలపై కూడా ప్రభావం చూపనుంది.మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఖాళీ అయిన స్థానాన్ని దక్కించుకోవటానికి బీఆర్ఎస్ ఆయన భార్య సునీతను బరిలోకి దింపింది. కుటుంబ వారసత్వం, సానుభూతి ఓట్లు బలంగా ఉన్నప్పటికీ అనుభవలేమి, ప్రతిపక్ష రాజకీయాల్లో అడ్వాంటేజ్ సృష్టించుకోవడం వంటి సవాళ్లు ఎదురవుతున్నాయి. పార్టీ అగ్రనేతల మద్దతుతో ఈ సీటు నిలబెట్టుకోవడం బీఆర్ఎస్‌కు ప్రాణాధారమవుతుంది.ఇక అధికార కాంగ్రెస్ అధికార బలంతోపాటు బీసీ కమ్యూనిటీకి చెందిన స్థానిక నేత నవీన్ యాదవ్‌ను అభ్యర్థిగా ఎంపికచేసింది. స్థానిక అనుబంధాలను సద్వినియోగం చేసుకునే వ్యూహం ఎంచుకుంది. ఆయన తండ్రి శ్రీశైలం యాదవ్‌కు ఉన్న పాత రాజకీయ బలం కూడా అదనపు మద్దతు ఇవ్వవచ్చు. అయితే పాత కాంగ్రెస్ వర్గాలు, పీజేఆర్ అభిమానులు ఇప్పుడు ఎటు మళ్లుతారన్నది కీలకం.

అభ్యర్థి వేటలో బీజేపీ..

ఇక 2023 ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీ చేసిన దీపక్‌రెడ్డికి మరో ఛాన్స్ ఇవ్వాలా లేక కొత్త అభ్యర్థిని ఎంపిక చేయాలా అనే విషయంలో బీజేపీ ఉంది. ఈ ప్రాంతంలో ఆంధ్రా సెటిలర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం, ఏపీ టీడీపీతో వివాదరహిత సంబంధాలు ఉండటం బీజేపీకి బలాన్నిస్తుందని భావిస్తున్నారు. అయితే సుమారు 1.4 లక్షల మైనారిటీ ఓటర్ల ప్రాధాన్యం, వారి ఓటు విభజన లేదా సమీకరణ బీజేపీ గెలుపు సమీకరణాన్ని ప్రభావితం చేసే అంశం.

ఫలితంపై ప్రభావం చూపే కీలక అంశాలు

? మైనారిటీ ఓటు ఎటు ఒక్కటవుతుందో

? సానుభూతి తరహా ఓటు ఎంతవరకు బీఆర్ఎస్‌కు ఉపయోగపడుతుందో

? స్థానిక బీసీ అభ్యర్థి ప్రభావం కాంగ్రెస్‌కు ఎంత బలాన్నిస్తుందో

? బీజేపీ టికెట్ ఎంపిక, ఆంధ్రా సెటిలర్ మరియు హిందూ ఓటు బేస్ సమీకరణ


గత ఎన్నికల ఫలితాలు ఇలా..

2023 ఎన్నికల్లో మాగంటి గోపీనాథ్ (బీఆర్ఎస్) 80,549 ఓట్లు గెలిచి, కాంగ్రెస్ అభ్యర్థి మోహమ్మద్ అజరుద్దీన్ 64,212 ఓట్లు పొందారు. బీజేపీ దీపక్ రెడ్డి 25,866 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. ఈ నియోజకవర్గంలో సుమారు 3.85 లక్షల మంది ఓటర్లు ఉండగా, మైనారిటీల సంఖ్య 1.20 లక్షలకి పైగా ఉంది. ఈ మైనారిటీ ఓటర్లు ఏ పార్టీకి వస్తే ఫలితం ఆ ఆర్టీకే అనుకూలంగా ఉంటుంది.

- బీఆర్ఎస్ సునీత ఆధారంగా సానుభూతి ఓట్లు ఆశించగా, అనుభవ లేమితో కూడిన సవాళ్లు ఎదుర్కొంటోంది
- కాంగ్రెస్ నవీన్ యాదవ్ స్థానిక ఉద్యమానికి బలం ఇచ్చే ప్రయత్నంలో ఉంది
-బీజేపీ అభ్యర్థి ఎంపిక వేగంగా చేయకపోవడం, మైనారిటీ ఓట్ల విభజన సమస్యలు తదితర అంశాలు దృష్టిలో ఉన్నాయి.

# పత్తి, కంది మధ్య గంజాయి సాగు

అదిలాబాద్, భారత శక్తి, అక్టోబర్ 12:
ఆదిలాబాద్ జిల్లాలోని ఓ గ్రామంలో భారీగా గంజాయి సాగు చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పత్తి, కంది పంటల మధ్య అంతర పంటగా సాగు చేస్తున్న 160 గంజాయి మొక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి బహిరంగ మార్కెట్ విలువ సుమారు రూ. 16 లక్షలు. ఈ కేసులో నిందితుడు మిశ్రమ్ భుజంగరావును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. గంజాయి సాగు చేసేవారికి ప్రభుత్వ పథకాలు నిలిపివేయడానికి కలెక్టర్‌కు నివేదికలు పంపనున్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలో గంజాయి అక్రమ సాగుపై పోలీసు యంత్రాంగం తన దాడులను ముమ్మరం చేసింది. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు.. ఆదిలాబాద్ రూరల్ పరిధిలో చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్‌లో భారీ మొత్తంలో గంజాయి మొక్కలు లభ్యమయ్యాయి.ఆదిలాబాద్ గ్రామీణ మండలం, అశోద గ్రామంలో గంజాయిని పెంచుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు.. రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్ నేతృత్వంలో పోలీసు బృందం పంట పొలాలపై ఆకస్మిక దాడులు నిర్వహించింది. నిందితుడు తన పత్తి, కంది పంటల మధ్యలో అంతర పంటగా చట్టవిరుద్ధంగా గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు పోలీసులు గుర్తించారు.వివిధ ఎత్తుల్లో (మూడు నుంచి ఏడు అడుగుల వరకు) ఉన్న మొత్తం 160 గంజాయి మొక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి వెల్లడించిన ప్రకారం.. వీటి బహిరంగ మార్కెట్ విలువ సుమారు రూ. 16 లక్షలు వరకు ఉంటుంది. ఈ కేసులో మిశ్రమ్ భుజంగరావు (20) అనే అశోధా గ్రామం నివాసిని నిందితుడిగా గుర్తించిన పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.గంజాయి వంటి మాదకద్రవ్యాల సాగు, రవాణా, వ్యాపారం అనేది జిల్లాలో ఉక్కు పాదంతో అణచివేస్తున్నామని డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. గంజాయి పండించినా.. రవాణా చేసినా, లేదా సేవించినా చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ



కేసులో విభిన్న చట్టాల ప్రకారం ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ఇంతేకాకుండా.. గంజాయి సాగు చేస్తున్న వారికి ప్రభుత్వ పథకాలు వర్తించకుండా నిరోధించేందుకు జిల్లా కలెక్టర్ కు నివేదికలు పంపనున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ భారీ గంజాయి మొక్కల పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన రూరల్ సీఐ కె ఫణిధర్, ఎస్సై విష్ణువర్ధన్.. ఇతర సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. గంజాయి అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం తెలిస్తే.. వెంటనే పోలీసులకు తెలియజేయాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్ రహితంగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం పోలీసు యంత్రాంగం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోంది. అక్రమ గంజాయి సాగు, రవాణా, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించి, కఠినమైన చర్యలు అమలు చేస్తోంది.

డ్రగ్స్ కట్టడికి ప్రత్యేక వ్యవస్థ 'ఈగల్'..

తెలంగాణలో గంజాయి, డ్రగ్స్ సమస్యను మూలాల నుంచి పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్ఫోర్స్మెంట్ అనే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో గంజాయి మొక్కల సాగును పూర్తిగా అరికట్టడం.. సరిహద్దుల గుండా జరిగే మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడం ఈగల్ ముఖ్య ఉద్దేశం.

# చిత్తూరులో మెగా ఉచిత వైద్య శిబిరం..


**చిత్తూరు పి వి కె ఎన్ కళాశాల ప్రాంగణంలో మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన చిత్తూరు ఎం పి. దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**కార్పొరేట్ వైద్య నిపుణులచే ఉచిత వైద్య శిబిరం నిర్వహణ...,**

**ఉచిత మందుల పంపిణీ చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ**

**బెంగళూరు, హైదరాబాద్ లాంటి నగరాల నుండి వచ్చిన వైద్య నిపుణుల ద్వారా ఉచితంగా వైద్యం**

**ప్రతి 3 లేదా 6 నెలలకు ఒక సారి వైద్య శిబిరం ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం కృషిజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



చిత్తూరు, భారత శక్తి, అక్టోబర్ 12:
పేదలకు కార్పొరేట్ వైద్య నిపుణుల ద్వారా ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందించడం జరిగిందని చిత్తూరు ఎం పి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు పేర్కొన్నారు. శనివారం చిత్తూరు పట్టణం పి వి కె ఎన్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఆముద, చూడా చైర్మన్ కటారి హేమలత, నగర డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, ఆర్డీవో శ్రీనివాసులు, డిఆర్డిఏ పిడి శ్రీదేవి, జడ్పీసీఈవోరవికుమార్,అధికారులు, చిత్తూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ గారు, జిల్లా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం పి దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ చిత్తూరు పట్టణంలో జిల్లా యంత్రాంగం కృషితో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకునే స్థితిలో లేని పేద వారికి మెరుగైన ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతున్నదన్నారు. శిబిరంలో రెయిన్ బో, ఐ ఫౌండేషన్, అరవింద్ ఐ ఆసుపత్రుల లాంటి కార్పొరేట్ ఆసుపత్రులకు చెందిన వైద్యులు ద్వారా వైద్యం అందించడంతో పాటు మందులు, కళ్ళ అద్దాలు ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాల్లో ఆర్థోపెడీషియన్, న్యూరాలజిస్ట్ లు, ల్యాబ్ డయోగ్నసిస్ట్ లు, గైనకాలజిస్ట్ లు, కంటికి సంబంధించిన వైద్యులు, జనరల్ మెడిసిన్ వైద్యులు, కార్డియాలజిస్ట్ లు, ఈసీజీ, అల్ట్రా సౌండ్ టెక్నీషియన్ లు పాల్గొన్నారన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య శిబిరం ద్వారా బెంగళూరు, హైదరాబాద్ నగరాల నుండి వచ్చిన కార్పొరేట్ వైద్య నిపుణుల ద్వారా ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందన్నారు.

వైద్య శిబిరం ఏర్పాటులో జిల్లా యంత్రాంగం నుండి డి ఎం అండ్ హెచ్ ఓ, డి ఆర్ డి ఏ, డ్వామా పి డి లు, చిత్తూరు ఆర్డిఓ లు కృషి చేశారన్నారు. చిత్తూరు పట్టణం పరిసరాల ప్రాంతాల నుండి సుమారు 4 వేల మంది ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారని ఆశిస్తున్నామన్నారు. కార్పోరేట్ వైద్య నిపుణుల ద్వారా గుండె, నరాలు, కంటి సమస్యలతో పాటు బి పి, షుగర్ లాంటి సమస్యలకు ఉచిత వైద్యం అందించడం తో పాటు ఉచితంగా మందుల పంపిణీ జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ఇలాంటి వైద్య శిబిరాలు 3 లేదా 6 నెలలకు ఒక సారి ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలోడీఎంహెచ్వో,సుధారాణి, డి సి హెచ్ ఎస్ పద్మాంజలి, మున్సిపల్ కమిషనర్, నరసింహ ప్రసాద్, ఇతర వైద్య సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు,

# దుకాణాలలో తూనికలు, కొలతల అధికారుల తనిఖీలు

ఒంగోలు భారత శక్తి, అక్టోబర్ 12:
ప్రకాశం జిల్లా గిద్దలూరు, రాచర్ల మండలంలో శుక్రవారం రాత్రి కూల్ డ్రింక్ షాపులు పలు దుకాణాలపై తూనికలు కొలతల అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఎమ్మార్పీ కన్నా అధిక ధరలు విక్రయిస్తున్న 5 దుకాణ యజమానులకు ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధించినట్లు లీగల్ ఇన్స్పెక్టర్ మోసిన్ తెలిపారు. మరో నలుగురు దుకాణదారులపై కేసులు నమోదు చేశామని వారిని కార్యాలయానికి రావాలని ఆదేశించినట్లు తెలిపారు. ఎమ్మార్పీ ధరల కన్నా అధికంగా విక్రయిస్తే దుకాణదారులపై కఠిన చర్యలు తప్పవని తూనికలు కొలతల అధికారులు హెచ్చరించారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

అనకాపల్లి భారత శక్తి, అక్టోబర్ 12:
పట్టణంలో శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది ఈ ప్రమాదం స్కూటీ పై వెళుతున్న వ్యక్తి సిగ్నల్ దాటుతుండగా చోడవరం నుండి అనకాపల్లి వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో అక్కడే ప్రాణాలు కోల్పోయాడు సమాచారం తెలుసుకున్న ట్రాఫిక్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదంపై విచారణ చేపట్టారు మృతి చెందిన వ్యక్తి అనకాపల్లి ప్రాంతానికి చెందిన వాడిగా గుర్తించారు అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ డ్రైవర్ను అదుపులోకి తీసుకొని స్టేషన్కు తరలించి కేసు నమోదు చేశారు

# ఎమ్మెల్యే పంతం నానాజీ కుమారుడి వివాహ వేడుకకు బాలకృష్ణ తో కలిసి హాజరైన మంత్రి లోకేష్

మంగళగిరి భారత శక్తి, అక్టోబర్ 12:
కాకినాడ రూరల్ జనసేన ఎమ్మెల్యే పంతం నానాజీ కుమారుడి వివాహ వేడుకలో మామయ్య నందమూరి బాలకృష్ణ తో కలిసి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ లో జరిగిన వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులు సందీప్, బిందు శ్రీ లేఖలను ఆశీర్వదించారు. వారికి పుష్పగుచ్ఛం అందించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## వరంగల్‌లో క్రెడాయి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని



ఉమ్మడి వరంగల్ బ్యూరో (భారత శక్తి)అక్టోబర్12: హనుమకొండ నగరంలోని పబ్లిక్ గార్డెన్స్ నేరెళ్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో క్రెడాయి వరంగల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , వరంగల్ మేయర్ గుండు సుధారాణి , కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి , జి.డబ్ల్యు. ఎం.సి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో సుమారు 500 మందికిపైగా స్వచ్ఛందంగా రక్తదానం చేయడం విశేషం. రక్తదాన శిబిరాన్ని సందర్శించిన ప్రజాప్రతినిధులు క్రెడాయి వ్యవస్థాపకులకు అభినందనలు తెలిపారు. నిర్మాణ రంగంలో విశేష సేవలందిస్తున్న క్రెడాయి సంస్థ సామాజిక బాధ్యతను కూడా అలవరుచుకుంటూ రక్తదాన వంటి కార్యక్రమాలు చేపట్టడాన్ని ఎమ్మెల్యే నాయిని ప్రశంసించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం ఒక గొప్ప పుణ్యకార్యం. ఇలాంటి కార్యక్రమాలకు యువత పెద్ద ఎత్తున ముందుకు రావడం ఆనందకరం. క్రెడాయి సంస్థ నిర్మాణ రంగంతో పాటు సామాజిక సేవలోనూ ముందుకు రావడం అభినందనీయం అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ పాలక మండలి సభ్యులు ఈవి శ్రీనివాస్ రావు,క్రెడాయి వరంగల్ అధ్యక్షులు నాయిని అమరేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి శాఖమూరి అమర్, క్రెడాయి చైర్మన్ – తిరుపతి రెడ్డి,ప్రెసిడెంట్ ఎలెక్ట్ – శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యక్షులు – ఎం . రవీందర్ రెడ్డి, ఎల్ . రజనీకాంత్ రెడ్డి, జి . రాజేందర్ రెడ్డిబీ జాయింట్ సెక్రటరీలు – కొండా రెడ్డి, నాగరాజు, వెంకట మల్లా రెడ్డిబీ కోశాధికారి – వరుణ్ అగర్వాల్‌బీ ఈసీ సభ్యులు – రిషిన్ రెడ్డి, మనోహర్, సి. సందీప్, బాబు రావు సభ్యులతో పాటు, నగర ప్రముఖులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాణాసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి

### దీపావళి సందర్భంగా భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి :: నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల.



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 12 (భారతశక్తి):

ప్రజల భద్రత, క్షేమం దృష్టిలో ఉంచుకొని రాబోయే దీపావళి పండుగను ప్రజలందరూ ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, సూచించారు.

బాణాసంచా విక్రయాల కోసం అనుమతి తప్పనిసరి. ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసినా, సరైన భద్రతా ప్రమాణాలు లేకుండా విక్రయాలు జరిపినా, ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

దీపావళి నేపథ్యంలో బాణాసంచా తయారీదారులు, సరఫరాదారులు, విక్రయదారులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరిపే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.పాటించ వలసిన భద్రతా చర్యలు ుదుకాణాల మధ్య కనీస దూరం పాటించాలి.అగ్నిమాపక పరికరాలు సిద్ధంగా ఉంచాలి.విద్యుత్ లైన్ల దగ్గర బాణాసంచా నిల్వ చేయరాదు.మైనర్లు (చిన్నపిల్లలు) విక్రయంలో పాల్గొనరాదు.ప్రజలందరూ చట్టాలు, భద్రతా ప్రమాణాలను పాటిస్తూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఎస్పీ డా. జి. జానకి షర్మిల కోరారు

## కరీంనగర్ లో ఆర్ఎస్ఎస్ రూట్ మార్చ్ పైనే

### అట్టహాసంగా కవాతును ప్రారంభించిన కేంద్ర మంత్రి సంజయ్



కరీంనగర్, అక్టోబర్ 12 (భారత శక్తి):కరీంనగర్ లో అందరి చూపు రాష్ట్రీయ స్వయం సేవక్ రూట్ మార్చ్ పైనే ఉందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆదివారం నగరంలో ఆర్ ఎస్ ఎస్ శత వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కవాతును అట్టహాసంగా (పత్ సంచలన్ )ప్రారంభించారు. రాంనగర్ సత్యనా రాయణ స్వామి దేవస్థానం నుంచి ప్రారంభం అయిన ఆర్ ఎస్ ఎస్ రూట్ మార్చ్ లో పాల్గొని కేంద్ర మంత్రి మాట్లాడుతూ కరీంనగర్ ఆర్ఎస్ఎస్ లో కార్యకర్తగా జీవితం ప్రారంభం అయిందని చెప్పారు.చదువుకునే సమయంలో కరీంనగర్ రాంనగర్ బస్తీలో ముఖ్య శిక్షక్ గా కొనసాగించాననీ తెలిపారు.బండి సంజయ్ తోపాటు రాష్ట్రీయ స్వయం సేవక్ రూట్ మార్చ్ లో పాల్గొన్న కేంద్ర మంత్రి కుమారుడు సాయి సుముఖ్ పాల్గొనగా ఆర్ ఎస్ ఎస్ వస్త్రాదారణలో ఆకట్టుకున్నారు.

## నేటి ప్రజావాణి రద్దు : జిల్లా కలెక్టర్



ములుగు జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12 (భారతశక్తి) : జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

సోమవారం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఎస్ ఎస్ తాడ్వాయి మండలం లోని మేడారం లో శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర 2026 ఏర్పాట్ల పై ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నందున, ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.వచ్చే సోమవారం యథావిధిగా జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో వెల్లడించారు.

## ఎం.ఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను సమగ్రంగా అమలు చేయాలి:బొంతు





ఖమ్మం బ్యూరో, భారత శక్తి, అక్టోబర్ 12: ఆదివారం బోనకల్ మండల కేంద్రంలోని సిపిఎం ఆఫీసు నందు స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన స్టడీ సర్కిల్ నిర్వహించడం జరిగింది. భారతదేశ వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు –పరిష్కార మార్గాలు పాఠాన్ని బోధించడానికి ఖమ్మం జిల్లా రైతు సంఘం కార్యదర్శి బొంతు రాంబాబు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. రైతుల ఆత్మహత్యలు ఆగాలంటే జన్యు శాస్త్రవేత్త, హరిత విప్లవ పితామహుడు, భారతరత్న ఎంఎస్ స్వామినాథన్ వ్యవసాయ రంగంపై పరిశోధనలు చేసి తయారుచేసిన విధానాలను అమలు చేయాలని, బ్రిటిష్ వలస పాలనలో వ్యవసాయ రంగం అభివృద్ధి కుంటిపడిన నేపథ్యంలో హరిత విప్లవానికి బీజం వేసి ప్రజల్ని ఆహార సంక్షోభం నుంచి బయటపడవేసిన మానవతావాది, ప్రజల ఆకలి తీర్చడమే కాదు పౌష్టికాహారం అందించాలని, భారతదేశంలో ప్రజలు 70% వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నప్పుడు భారతదేశం ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవడాన్ని స్వామినాథన్ తీవ్రంగా విమర్శించారు.

రైతు ఆత్మహత్యలు ఆగాలంటే స్వామినాథన్ సూచించిన ఐదు సూత్రాలను అమలు చేయాలని వాటిలో కనీస మద్దతు ధర సగటు ఉత్పత్తి వ్యయం కంటే కనీసం 50%ఎక్కువగా ఉండాలని, రైతులకు వడ్డీ లేని రుణాలను అందించాలని, ప్రతి పంటకు బీమా సౌకర్యం కల్పించి పంట నష్టం భీమా ద్వారా అందించాలని, వ్యవసాయతర ప్రయోజనాల కోసం ప్రధాన వ్యవసాయ భూమిని కార్పొరేట్ రంగానికి మళ్లించకూడదని ఇవి కేంద్ర ప్రభుత్వం సమగ్రంగా అమలు చేసినప్పుడే రైతు సుఖంగా జీవిస్తాడని తెలియజేశారు. భవిష్యత్తు భారతావని ఆకలి చావులను చూడకుండా ఉండాలంటే ఆహార భద్రతతో పాటు 140 కోట్ల మంది భారతీయులకు పౌష్టికాహారం అందించాలంటే స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయటమే ప్రభుత్వల ముందున్న ఏకైక మార్గం అని బోధించారు. ఈ స్టడీ సర్కిల్లో పార్టీ సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు,జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, డివిజన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సునీత, బంధం శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు దొండపాటి సత్యనారాయణ,గుగులోతు నరేష్, కొమ్మినేని నాగేశ్వరరావు, కూచిపూడి మురళీకృష్ణ, పిల్లలమర్రి వెంకట అప్పారావు, పార్టీ నాయకులు చలమల హరికిషన్ రావు, బూర్గుల అప్పాచారి, చేపూరి వెంకటేశ్వర్లు, పెద్దప్రోలు కోటేశ్వరరావు, బోయినపల్లి కొండ,ఉప్పర శ్రీను, గద్దె రామారావు, కంసాని సూర్యప్రకాశరావు, యడ్లపల్లి రామారావు, కుక్కల కోటేశ్వరరావు, ఎరగాని నాగరాజు, ఏసుపోగు బాబు, గుడిపూడి శ్రీనివాసరావు, కే. శ్రీనివాసరావు హాజరయ్యారు.

## శబరిమలలో చోరీపై కేంద్రం జోక్యం చేసుకోవాలి

### కేంద్ర మంత్రికి జిల్లా అయ్యప్ప సేవా సమితి వినతి



కరీంనగర్, అక్టోబర్ 12 (భారత శక్తి):

శబరిమల శ్రీ ధర్మశాస్త్ర దేవస్థానంలో బంగారం చోరీ, ఆస్తుల దుర్వినియోగంలో ట్రావన్కోర్ దేవస్థానం బోర్డు నిబంధనల ఉల్లంఘనలపై తీవ్ర ఆరోపణలు వెలువడిన నేపథ్యంలో తక్షణమే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరుతూ జిల్లా అయ్యప్ప సేవా సమితి సభ్యులు ఆదివారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. అయ్యప్ప ఆలయ దర్శనంతోపాటు ఆత్మశుద్ధి, విశ్వాసానికి ప్రతీకగా అయ్యప్ప భక్తులు ప్రతి ఏటా శబరిమల యాత్రకు వెళతారాని, 41 రోజులపాటు దీక్ష చేపట్టి ఇరుముడి భారం మోస్తూ అడవుల మధ్య నడుస్తూ, నేలపై నిద్రిస్తామని చెప్పారు. ఆలయంలో బంగారు ఆభరణాలు చోరీ, తప్పుడు రికార్డులు నమోదు చేసి దేవాలయ ఆస్తులు దుర్వినియోగం చెయ్యడం క్షమించరాని నేరమని, కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బ తీస్తోందనీ వినతి పత్రంలో పేర్కొన్నారు. 1999లో ఆలయంలో ఉపయోగించిన 1.5 కిలోల బంగారాన్ని "రాగి"గా రికార్డు చేసి ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టారని ఆరోపించారు. బంగారు కవచాన్ని ప్రత్యేక కమిషనర్‌కు సమాచారం ఇవ్వకుండానే ప్రైవేట్ సంస్థకు తరలించి కస్టోడియల్ ప్రోటోకాల్ ఉల్లంఘనకు పాల్పడ్డారని పేర్కొన్నారు. ఈ విషయం వెలుగులోకి రావడం హైకోర్టు ఆదేశాలపై ఏర్పడిన సిట్ విచారణ తరువాత మాత్రమే జరిగిందని గుర్తు చేశారు. భక్తుల మనోభావాలను, ఆర్థిక నేరాలను పరిగణలోకి తీసుకుని కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరారు. తక్షణమే శబరిమల ఆలయ ఆస్తులపై సీబీఐ పర్యవేక్షణలో ఆడిట్ లేదా సెంట్రల్ హెరిటేజ్ ఆస్తులపై సమీక్ష జరపాలని డిమాండ్ చేశారు. దేవాలయ ఆస్తుల నిర్వహణపై సుప్రీంకోర్టు మార్గదర్శకాలు కచ్చితంగా అమలు చేయడంతోపాటు బాధ్యులైన ట్రావెన్ కోర్ బోర్డుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అట్లాగే దేవాలయ ఆస్తులను డిజిటల్ పబ్లిక్ ఇన్వెంటరీ సిస్టమ్ ద్వారా నిర్వహిస్తూ కంట్రోలర్ ఆడిట్ జనరల్ నిర్దేశించిన ప్రమాణాలను పాటించేలా చూడాలని సూచించారు. ప్రజాసేవకులు తమ బాధ్యతల నిర్వహణలో విఫలమైతే వారిపైనా చట్టపరమైన చర్యలకు వెనుకాడొద్దని కోరారు. "కేంద్ర సాంస్కృతిక వారసత్వ రక్షణ హోదా కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు కే. పరమేశ్వర్, పి. సత్యనారాయణ, నాగరాజు, సాయన్నలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష రేసులో పిప్పాల రాజేందర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా (భారత్ శక్తి ప్రతినిధి) అక్టోబర్ 12 :కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి టిపిసిసి వద్ద పోటీ చేస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తల ఆకాంక్షలకు, అభిప్రాయాలకు న్యాయం చేయాలని, పార్టీ బలోపేతానికి నిస్వార్థంగా కృషి చేయాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ మాట్లాడుతూ

జిల్లా కాంగ్రెస్ పార్టీలో 2008 నుంచి 2014 వరకు యూత్ కాంగ్రెస్ లోపని చేయడం జరిగింది. 2021 లో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులుగా పనిచేసి పార్టీకి సేవలందించే క్రమంలో నన్ను గుర్తించిన పార్టీ నాకు భూపాలపల్లి కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గా అవకాశం కల్పించడం జరిగింది.

ప్రతిపక్షాలు నాపై చాలా కేసులు పెట్టాయి. మా పార్టీ జెండా పట్టుకున్న పార్టీ కార్యకర్తలకు నేను మద్దతుగా నిలిచాను.

ప్రస్తుత ముఖ్యమంత్రి మరియు పిసిసి అధ్యక్షుడు నేతృత్వంలో భూపాలపల్లిలో నిర్వహించిన పాదయాత్రలో, బహిరంగ సభలో అప్పటి బిఆర్ఎస్ ఎమ్మెల్యే గుడ్డు, టమాటాల దాడి చేయించినప్పుడు అడ్డుకోవడం జరిగింది ఆ సంఘటన తర్వాత నాపై 2రెండు తప్పుడు అక్రమ కేసులు బనాయించారు. దీని వలన నేను చాలా ఇబ్బంది పడ్డాను.

ఈవిదంగా కాంగ్రెస్ పార్టీలో వివిధ స్థాయిలలో పనిచేసిన అనుభవం కలిగి ఉన్నానని పార్టీ సిద్ధాంతాల పట్ల నాకు గాఢమైన నమ్మకం ఉందని తెలిపారు.

పార్టీని గ్రామ స్థాయిలో నుండి జిల్లా స్థాయివరకు మరింత బలోపేతం చేసి, యువత, మహిళలు, కార్మికులు, రైతులు సహా అన్ని వర్గాలను పార్టీలో చేర్చడం ద్వారా మళ్ళీ కాంగ్రెస్ ప్రభావాన్ని నెలకొల్పేందుకు ప్రణాళికా బద్ధంగా పని చేయాలనే సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు.

ఈ బాధ్యతను నా మీద వేయాలని కోరుతూ జిల్లా నిబద్ధ కార్యకర్తలు, నాయకులు, మరియు పెద్దల ఆశీర్వాదం కోరుతున్నాను.జిల్లా పార్టీ అధ్యక్ష పదవికి పోటీ చేయాలనే నా అభ్యర్థిత్వాన్ని ప్రజాస్వామ్యపరంగా పరిశీలించి, తగిన మద్దతును ఇవ్వాలని కోరుతున్నాను.

## ప్రతి పాత్రికేయునికి ఇళ్లు,ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎ.కొమురయ్య



ములుగు జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12 (భారత శక్తి) : జిల్లాలో పనిచేస్తున్న ప్రతి పాత్రికేయునికి ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎనగందుల కొమురయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో జర్నలిస్టులకు అదిగో ఇండ్లు ఇదిగో ప్లాట్లు అన్నట్లుగా వ్యవహరించింది. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా జర్నలిస్టులను రేవంత్ రెడ్డి సర్కారు విస్మరించిందని ఆయన ఆరోపించారు.గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుడు ప్రతిపక్షంలో ఉండి, 2023 అసెంబ్లీ ఎన్నికల హామీలలో భాగంగా జర్నలిస్టుల కోసం ఇది చేస్తాం అది చేస్తాం మీ బాధలు మాకు తెలుసు, జర్నలిస్టులకు అండగా ఉంటామని తాము అధికారంలోకి రాగానే మిమ్మల్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చి జర్నలిస్టులను ఆదమరిచిందని ఆయన విమర్శించారు. జర్నలిస్టులకు ఇప్పటివరకు ఏ విధమైన సంక్షేమ ఫలాలు అందించలేదని, సొంతింటి కల నెరవేరకముందే ఎంతోమంది పాత్రికేయులు అమరులయ్యారు. ఏలాంటి జీవన భృతి లేకుండా జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు వారధి లాగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆవేదన వ్యక్తం చేశారు.రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదువా.. అన్నట్లుగా ములుగు జిల్లాలో గత పాలనాధికారి కలెక్టరేట్ సిబ్బందికి, వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులుగా పని చేస్తున్న సిబ్బందికి ఏ ఆంక్షలు లేకుండా ప్రభుత్వ భూములను అధికారులు, ప్రజాప్రతినిధులు ఇండ్ల ప్లాట్లను అప్పనంగా అప్పచెప్పారు. జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల విషయానికి వచ్చేసరికి ఎక్కడ లేని ఆంక్షలు విధించి, జర్నలిస్టులకు ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వడానికి అడ్డుకట్ట వేస్తున్నారు ఇదెక్కడి అన్యాయమని పేర్కొన్నారు. ప్రభుత్వాలకు, ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు జర్నలిస్టులపై ఇంత కఠినత్వం ఎందుకు అని ప్రశ్నించారు. వర్కింగ్ జర్నలిస్టులందరికి ఏ ఆంక్షలు లేకుండా, చిన్న, పెద్ద పత్రికలని తేడా లేకుండా వివిధ యూనియన్లకు అతీతంగా ఇల్లు,ఇళ్ల స్థలాలుకేటాయించాలని రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కోరారు.

## హుస్నాబాద్ మండలంలో జిల్లా కలెక్టర్ కె హైమావతి పలు పర్యటనలు

:హుస్నాబాద్ అక్టోబరు 10,

హుస్నాబాద్ మండలంలోని పందిల్ల స్టేజి వద్ద గల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు.టమాటా పప్పు, పచ్చి పులుసు, గుడ్డు మాత్రమే వండారని పిల్లలకు పచ్చి పూలుసు పెడుతూ అనారోగ్యానికి గురిచేస్తారా వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. కొత్త కామన్ డైట్ మెనూ వాడకుండా ఇష్టానుసారంగా పెడతారా ప్రిన్సిపల్ పైన మండిపడ్డారు. పిల్లలకు మెనూ ప్రకారం పెట్టలేదని యాక్షన్ తీసుకోవాలని డిఈఓ కీ ఫోన్ ద్వారా ఆదేశించారు. తక్కువ మంది పిల్లలు వచ్చారు, కూరగాయలు దొరకట్లేదు అని సాకులు చెబితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడమే మధ్యాహ్న భోజన పథకం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.మండలం లోని పందిళ్ల గ్రామ అంగన్వాడి సెంటర్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి అంగన్వాడి లో పిల్లలకు అందించే సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పిల్లలకు సాంబారు గుడ్డు పెట్టినట్లు ఆయా కలెక్టర్ కి తెలిపారు. పిల్లలతో ఆప్యాయంగా పలకరించారు. పిల్లలకు అందించే స్నాక్స్ టేస్ట్ చేశారు రోజు సరిపడినన్ని పెట్టాలని ఆయా ను ఆదేశించారు. బాలింతలకు అందించే బాలమృతం ఇతర సరుకులను చెక్ చేశారు. విధులు సక్రమంగా నిర్వహించాలని అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలోని బస్తీ దవాఖాన ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మెడికల్ ఆఫీసర్ డిప్యూటేషన్ రద్దు వల్ల వెళ్ళారని డాక్టర్ లేక వచ్చే రోగులు ఇబ్బంది పడుతున్నారని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. డాక్టరు వచ్చేలా చూస్తానని రోగులకు మాత్రం ఓపికగా వైద్యం చెయ్యాలని సిబ్బందిని ఆదేశించారు.

## వెన్ను విరిగిన రైతన్న

కళ తప్పిన కళ్ళు
కాంతి లేని చెక్కిళ్ళు
బాగా బక్క చిక్కిన ఒళ్ళు

ఇంతకీ,
ఎవరివయ్యా నువ్వు?
ఇప్పటికైనా,
నా ప్రశ్నకు బదులివ్వు

కమనీయ భావ చిత్రాలను
కాగితపు కాన్వాసు మీద
రమణీయ కవితా చిత్రాలుగా
కలం కుంచెతో అందంగా చిత్రించే
ఓ వర్ధమానకవీ!
నా భాధమయ జీవితాన్ని
తెలుసుకోవాలనుకుంటున్నావా!
ఈ సమాజానికి తెలియ
జేయాలనుకుంటున్నావా!
అయితే వినిపిస్తాను విను
నా దీనగాధ!
నా ఎదలోగిలిని అనుక్షణం
దవానలంలా దహిస్తున్న బాధ!

నేనుజి
ఈ విశాల జగత్తుకే ఆధారభూతుణ్ణి!
ఈ దేశ సౌధానికే
పునాదిరాయిలాంటివాణ్ణి!
పుడమి తల్లి ఒడిలో
పసిడి పంటలు పండించే వాణ్ణి!
ఉద్యమాలకు ఊపిరినై
పోరాటాలకు పటిమనై
దేశ స్వేచ్ఛా సంగ్రామానికే
వెన్నుదన్నుగా నిలిచిన వాణ్ణి!
ఇలా ఉన్న
నన్ను, నా గ్రామాన్ని కాపాడేందుకు
గ్రామ స్వరాజ్య ఉద్యమాన్ని
నడిపాడు గాంధీజీ!
'జై జవాన్–జై కిసాన్' అనే పిలుపునిచ్చి
నాలో దేశభక్తిని, కర్తవ్యనిష్ఠను
పౌరుషాగ్నిని రగిలించాడు శాస్త్రీజీ!
'భూదానోద్యమం'తో మాకు
అండగా నిలిచాడు వినోభాజీ!
ఇదంతా నిన్నటి మాట....

మరి నేడు....?
నన్ను, నా బాధలను
పట్టించుకునే వారే కరువయ్యారు–
ఈ దేశానికే వెన్నుముకనైన
నా వెన్నునే విరిచేస్తున్నారు–
అన్నం పెట్టిన నా చేతులకే
సంకెళ్లు బిగిస్తున్నారు–
'రైతు బంధు' 'రైతు భరోసా' అంటూ
అబద్ధాల వాగ్దానాలతో
నన్ను మోసం చేస్తున్నారు–
అధికారం కోసం
అమ్మలాంటి వ్యవసాయాన్ని
నడివీధిలో అపరాధిలా
నిలబెట్టారు కొందరు స్వార్థులు!
నన్ను, నా సేద్యాన్ని, నా దేశాన్ని
ఎంతగానో అవమానిస్తూ,
కేవలం పత్రికా ప్రకటనలకే
పరిమితమవుతూ
తమ పబ్బం గడుపుకుంటున్నారు
ఇంకొందరు ప్రబుద్ధులు!
వీళ్ళ అరాచకాలకు తట్టుకోలేక
ప్రకోపించే ప్రకృతి మాత కురిపించే
రాకాసి వాన విసిరేసిన
వడగండ్ల కడగండ్లతో
మేము పడరాని పాట్లు పడుతుంటే
మరికొందరు మొసలి కన్నీళ్లు కార్చి
సానుభూతుల గ్రాంట్లిచ్చి
సంతాప సభలు తీర్చి
పత్రికల్లో పతాక శీర్షికలకెక్కి
చేతులు దులిపేసుకుంటున్నారు
నాకు, నా జాతి భవితకు
గోతులు తీస్తున్నారు

ఇకనైనా
నా జాతి దీనస్థితిని
నీవైనా తెలుసుకో!
నా స్వేదరుధిరాలను
నీ కలం సిరాగా మార్చుకో!
నా జాతి సంక్షేమంలోనే
ఈ భారత జాతి
సంక్షేమం దాగుందనే
వాస్తవాన్ని
సమాజానికి వివరించు!
నా ప్రతినిధివై
ఈ విశ్వానికి విన్నవించు!

"సాహిత్య కళా విభూషణ్"
"కవితా కళా ప్రపూర్ణ"
లిచౌదూరి నరసింహారావులి
కవి,పత్రికారచయిత,విశ్లేషకులు



## సోలిపేటలో గడప గడపకు బాకీ కార్డుల పంపిణీ



సూర్యాపేట, భారత్ శక్తి ప్రతినిధి,అక్టోబర్ 12:
సోలిపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఉత్సాహంగా"బాకీ కార్డ్" ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు స్థితి, బాకీగా ఉన్న వాగ్దానాల వివరాలు తెలియజేసారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈదుల యాదగిరి, నర్ర పరమేష్ లు మాట్లాడుతూప్రజలకు ఇచ్చిన హామీలన్నీ పూర్తిగా అమలు చేసే వరకు మా పోరాటం ఆగదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఒక్క హామీ కూడా వదిలిపెట్టం, కుండా " పోరాడుతామని తెలిపారు.గ్రామంలోని ప్రతి వాడలో, ప్రతి గడపలో కార్యకర్తలు చురుకుగా పాల్గొంటూ, ప్రజల్లో అవగాహన కల్పించారు. బాకీ కార్డుల ద్వారా ప్రభుత్వం చేపట్టిన పథకాలు,ఇంకా మిగిలిన వాగ్దానాలను గుర్తు చేస్తూ ఈ కార్యక్రమం కొనసాగుతోందన్నారు.ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి అమలు కావట్లేదని ప్రభుత్వం తీరుపైన మండిపడు తున్నారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తడకమల్ల శ్రీరంగం, సీనియర్ నాయకులు మేకల జయరాములు,బీరవోలు శేఖర్ రెడ్డి,చల్ల రాఘవరెడ్డి, మారం నాగిరెడ్డి,ఎరకల సూర్యనారాయణ, తడకమళ్ళ శ్రీనివాస్ చెరుకు అయోధ్య,సాంబార్ చంద్రశేఖర్,పోలెపాక శ్యామ్ సుందర్,చల్లా పుల్లారెడ్డి, పోతరాజు సైదులు, ఈదుల మధుసూదన్,సత్యనారాయణ రెడ్డి,రమేష్, శ్రీరాములు, వినయ్,రాంబాబు, కృష్ణారెడ్డి,జానయ్య, సత్తయ్య,వెంకన్న, యాదయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆపిల్ స్కాన్ సెంటర్ ను తిరిగి కొనసాగించుకోవచ్చు అనుమతులు ఇచ్చిన తెలంగాణ హైకోర్టు



సూర్యాపేట, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 12:
సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎం.జీ రోడ్డు లో గత కొన్ని సంవత్సరాల నుండి ఆపిల్ స్కాన్ రోగ నిర్ధారణ చేయుట.లో కీలక పాత్ర పోషించే అల్ట్రా సౌండ్ స్కాన్ ను ఆపిల్ స్కాన్ పేరు మీద నిర్వహించిన సంగతి తెలిసిందే ఇట్టి ఆపిల్ స్కాన్ సంస్థని కొన్ని అనివార్య కారణాల వలన ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అప్పటి డి.ఎం .అండ్ .హెచ్. ఓ . సస్పెండ్ చేయడం జరిగినది. ఈ విషయంపై ఆపిల్ స్కాన్ సస్పెండ్ చేయుట పై సదరు సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సోమ కిరణ్ హైకోర్టుని ఆశ్రయించగా సదరు స్కానింగ్ సెంటర్ కు సంబంధించిన అన్ని రకాల పత్రాలను వాదనలను విన్న తర్వాత తెలంగాణ హైకోర్టు ఆపిల్ స్కాన్ సెంటర్ కు డి .ఎం. హె.చ్ ఓ ఇచ్చిన ఆర్డర్ ని సస్పెండ్ చేస్తూ ఆపిల్ స్కానింగ్ ఓపెన్ చేసుకునే అవకాశం కల్పించింది.సూర్యాపేట జిల్లాలో గతంలో ఆపిల్ స్కాన్ సేవలు పొందిన ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సెంటర్ ద్వారా ఎంతో మంది నిరుపేదలు తక్కువ ఖర్చుతో సేవలు పొందినట్లు తెలుపుతున్నారు.

## రైతు ఆదాయ పెంపుకై కిసాన్ గ్రామీణ మేళా

### కిషన్ జాగరణ్ అధ్యకులు పోల్సాని

కరీంనగర్, అక్టోబర్ 12(భారత శక్తి):రైతుల ఆదాయం, ప్రయోజనాల పెంపుకోసం వచ్చే నెల డిసెంబర్ 1, 2, 3 తేదీలలో కిసాన్ గ్రామీణ మేళా నిర్వహిస్తున్నామని కిసాన్ జాగరణ్ అధ్యక్షులు, రైతు నాయకులు పి సుగుణాకర్ రావు అన్నారు. ఆదివారం నగరంలోని చైతన్యపురిలోగల తన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2022, 2023లో రెండు పర్యాయాలు కరీంనగర్ లో రైతు అభివృద్ధి, ఆదాయం పెరుగాలనే ఉద్దేశ్యంతో కిసాన్ గ్రామీణ మేలాలు నిర్వహించామని చెప్పారు. కిసాన్ గ్రామీణ మేళాలో వినూత్న పద్ధతులతో ఆధునిక, శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధితో కూడిన పరికరాలను రైతు వద్దకు చేర్చి వారిలో మార్పు తీసుకువస్తామని తెలిపారు. తెలంగాణలోనే అధిక సంఖ్యలో ప్రజలు సందర్శించిన వ్యవసాయ ప్రదర్శనలుగా గుర్తించబడిందన్నారు. రైతు పంటల అధిక ఉత్పత్తిని పెంచేల, రైతులు తమ పంటలను అధిక ధరలకు అమ్ముకునే అవగాహన, పంట మార్పిడితో వచ్చే లాభాలు, డ్రోన్స్, రోబోట్స్ లాంటి కొత్త పరికరాల వినియోగం, డైరీ, గొర్రెల పెంపకం, ఫామ్ ఆయిల్, కూరగాయలు, పండ్ల తోటలతో లాభాలు గడించడం లాంటి అనేక విషయాలపై రైతులను చైతన్య పరిచాలనే లక్ష్యంగా కిసాన్ జాగరణ్, నవనిర్మాణ ఫౌండేషన్ సంయుక్తంగా కిసాన్ గ్రామీణ మేలను నిర్వహిస్తున్నామనీ స్పష్టం చేశారు. కేంద్ర ,రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు అధికారులు భాగస్వామ్యులుగా చేసే కేంద్ర, రాష్ట్ర పథకాలు రైతులకు చేర్చే విధంగా ఈ మేళా ఉంటుందని తెలియజేశారు. రైతులకు కావలసిన మిషనరీ పనిముట్లు, విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు హెూల్ సేల్ ధరలకే అమ్ముటకు కొన్ని కంపెనీలు ప్రకటించయనీ తెలిపారు. రైతులకు విషయ అవగాహనతో పాటు తక్కువ ధరకే వ్యవసాయ ఇన్పుట్స్ లభించనున్నాయని వివరించారు. నవనిర్మాణ ఫౌండేషన్ అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ రైతులకు, గ్రామీణ ప్రజలకు లాభం చేకూర్చే విధంగా కిసాన్ గ్రామీణ మేల ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరేక్కడ ఇలాంటి వ్యవసాయ ప్రదర్శన ఉండదని గుర్తుచేశారు. ఈ సమావేశంలో నవనిర్మాణ ఫౌండేషన్ సభ్యులు సాయి జ్యోతి, గంప జగన్, దుర్గం మారుతి, జెడి భగవాన్, తాడూరి బ్రహ్మం, కూరగాయల తిరుపతి, మిరియాల్కర్ ఆనంద్, నగునూరి లక్ష్మణ్, నరసింహారెడ్డి, సత్యనారాయణ రావు, కుమార్, బ్రిడ్జ్ మోహన్ రాథోడ్, భాష బోయిన ప్రదీప్ పాల్గొన్నారు.




## టీటీడీ టికెట్లు వాట్సాప్‌లో ఇలా చిటికెలో బుక్ చేసుకోండి.. స్టెప్ బై స్టెప్

తిరుపతి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12(భారత శక్తి):- ఆంధ్రప్రదేశ్ సర్కారు వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభించి అనేక రకాల సేవలను అందిస్తున్న విషయం తెలిసిందే. క్రమంగా మరిన్ని సేవలను ఇందులో చేర్చుతున్నారు.తాజాగా, టీటీడీకి సంబంధించి నాలుగు సేవలను వాట్సాప్ గవర్నెన్స్‌లో అందుబాటులోకి తెచ్చారు.స్లాటెడ్ సర్వదర్శన టోకెన్ సెంటర్స్ సమాచారంతో పాటు ప్రస్తుతం ఎన్ని టికెట్లు అందుబాటులో ఉన్నాయి? సర్వ దర్శనం క్యూలైన్ ఏ మేరకు ఉంది? శ్రీవారి దర్శనానికి ఎన్ని గంటలు పడుతోంది? శ్రీవాణి టికెట్లకు సంబంధించిన సమాచారం వంటివి దీని ద్వారా భక్తులు తెలుసుకోవచ్చు. రూమ్స్ కోసం డిపాజిట్ రీఫండ్ వివరాల వంటి సమాచారం కూడా అందుకోవచ్చు.టికెట్లు ఇలా బుక్ చేసుకోవచ్చు..9552300009 వాట్సాప్ నంబర్‌ను మీ మొబైల్‌లో సేవ్ చేసుకోండి.వాట్సాప్ తెరిచి ఆ నంబర్‌కు "హాయ్" మెసేజ్ పంపండి.
మీకు కావాల్సిన సేవలను ఎంచుకోండఅందుబాటులో ఉన్న ఆప్షన్ల నుంచి "ఆలయ బుకింగ్ సేవలు" ఎంచుకోండి.
దర్శన టిక్కెట్లు, సేవా రిజర్వేషన్లు, వసతి, ఇతర సేవలను బుక్ చేసుకోవడానికి చాట్‌బాట్ సూచనలు ఇస్తుంది.
స్లాటెడ్ సర్వదర్శనంతో పాటు సర్వ దర్శనం, శ్రీవాణి కౌంటర్ స్టేటస్ డిపాజిట్ రీఫండ్ లైవ్ స్టేటస్ ఆప్షన్లు ఉంటాయి.
వాట్సాప్‌లో బుకింగ్ వివరాలను అందుకుంటారు.దాన్ని డౌన్‌లోడ్ చేసి ప్రింట్ తీసుకోండి.




## నగరంలో ఓట్ చోరి కార్యక్రమంలో భాగంగా సంతకాల సేకరణ




ఖమ్మం బ్యూరో, భారత శక్తి, అక్టోబర్ 12: ఎఐసిసి-పిసిసి పిలుపులో భాగంగా ఖమ్మం నగరంలో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు టూ టౌన్ పరిధిలోని 50,51,52,58 డివిజన్ల నందు ఓట్ చోరి కార్యక్రమంలో భాగంగా సంతకాల సేకరణ జరిగింది. అనంతరం స్థానిక కార్పొరేటర్ రాపర్తి శరత్ అధ్యక్షతన జరిగిన సభలో కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల యుగంధర్ మరియు టూ టౌన్ ఇన్ చార్జ్ కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు మాట్లాడుతూ..... మన ఓట్లను చోరి చేసి దేశంలో బిజెపి పరిపాలన కొనసాగిస్తుందని వీటిని తిప్పి కొట్టే ప్రయత్నంలో భాగంగా మన మంత్రివర్యులు తుమ్మల గారి పిలుపు మేరకు ఈ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెకేసి జిల్లా అధ్యక్షుడు సి హెచ్ విప్లవ్, ఆయా డివిజన్ల నాయకులు సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, నల్లమల వేణు, వాంకుడోత్ బేబీ, కుంచెపు ఆశయ్య, నల్లమల సుధాకర్, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, చెరుకూరి పాల్గొన్నారు వెంకట్ నాయుడు, కాసిన్ని శ్రీనివాసరావు, సోమా సత్యనారాయణ, సీతక్క, బాబు, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ప్రక్రియ నిరంతరం టౌన్ ఎసిపి వెంకటస్వామి

కరీంనగర్, అక్టోబర్ 12(భారత శక్తి):
శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు కమీషనరేట్ పరిధిలో రోడ్డు భద్రతను మెరుగుపరిచే లక్ష్యంతో టౌన్ ఏసిపి వెంకటస్వామి పర్యవేక్షణలో విస్తృత నాఖాబందీ, స్పెషల్ డ్రైవ్ అర్ధరాత్రి వరకు నిర్వహించారు.
ప్రధానాంశాలు
నాఖాబందీ భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా 06 చోట్ల 'ఔటర్ కార్డన్', 08 చోట్ల 'ఇన్నర్ కార్డన్' ఏర్పాటు చేసి వాహనాలను, అనుమానాస్పద వ్యక్తులను, ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు.
డ్రగ్ డిటెక్టివ్ డాగ్ లియోతో తనిఖీలు
డ్రగ్స్, ఇతర నిషేధిత వస్తువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు, ప్రత్యేకంగా శిక్షణ పొందిన డ్రగ్ డిటెక్టివ్ డాగ్ 'లియో' ను డాగ్ హ్యాండ్లర్ శంకర్ తో పాటు అనుమానాస్పద ప్రాంతాలు వాహనాల తనిఖీల్లో వినియోగించారు.
స్పెషల్ డ్రైవ్:
డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు మద్యం సేవించి వాహనం నడిపే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి తనిఖీలు నిర్వహించారు.
వాహన తనిఖీలు:లి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న వాహనాలను తనిఖీ చేసి, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు



తీసుకున్నారు.
వాహనాల సీజ్/స్వాధీనం:
నంబర్ ప్లేట్ లేని, సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేసి వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.
ఈ సందర్భంగా టౌన్ ఏసిపి వెంకటస్వామి మాట్లాడుతూ, కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజల భద్రతకు శాంతి భద్రతలకు కమీషనరేట్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఇటువంటి స్పెషల్ డ్రైవ్‌లు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని హెచ్చరించారు.

## పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరి వేయించాలి: టీజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి






సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి,అక్టోబర్ 12 :
ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు.ఆదివారం సంగారెడ్డి జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ కేంద్రం లో టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తో కలిసి పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.గత 30 సంవత్సరాలుగా పోలియో వ్యాధి నిర్మూలన కోసం ప్రభుత్వం ఉచితంగా పోలియో చుక్కలు వేసే కార్యక్రమం చేపట్టిందన్నారు.ఈ కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతమైనది అన్నారు.
పల్స్ పోలియో చుక్కలు వేసిన తర్వాత సుమారు 99% పల్స్ పోలియో వ్యాధి నిర్మూలన జరిగిందన్నారు. అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలన్నారు.
పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలి
జిల్లాలో అన్ని గ్రామాలు , పట్టణాలలో ప్రత్యేక పల్స్ పోలియో చుక్కలు వేసే కేంద్రాలను ఏర్పాటు చేసి జిల్లాలోని ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.మొదటి రోజు ఎంపిక చేసిన కేంద్రాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అంగన్వాడి సిబ్బంది ఆశా వర్కర్లు పోలియో చుక్కలు వేస్తారు అన్నారు. తరువాత రెండు రోజులు ఇంకా ఎవరైనా మిగిలిపోయిన వారు ఉంటే ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేసేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి ఆపోహ లకు, ఆస్కారం లేకుండా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని, పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ... వైద్య ఆరోగ్యపరంగా సంగారెడ్డి పట్టణం ఎంతగానో అభివృద్ధి చెందుతుంది అన్నారు. సంగారెడ్డిలో మెడికల్ కళాశాల ప్రారంభించిన తర్వాత వైద్య ఆరోగ్య సేవల పరంగా ఎంతగానో మార్పు వచ్చిందన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పల్స్ పోలియో చుక్కలు, చిన్నపిల్లల వ్యాక్సినేషన్ కార్యక్రమాలను పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని తమ పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ నాగ నిర్మల , జిజిహెచ్ సూపరింటెంట్ డాక్టర్ మురళీ కృష్ణ, డాక్టర్ శశాంక్, ప్రభుత్వ వైద్యులు ,వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శరీరారోగ్యానికి రన్ అవసరం

### మారథాన్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష




కరీంనగర్, అక్టోబర్ 12(భారత శక్తి):
శరీర ఆరోగ్యానికి, మానసిక ప్రశాంతత కోసం వ్యాయామం, రన్, వాకింగ చాలా అవసరమని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. ఆదివారం కరీంనగర్ సైక్లిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన హాఫ్ మారథాన్ ను సీఎం ఓ ఎస్ డి వేముల శ్రీనివాసులు, జెండా ఊపి ప్రారంభించారు. ఈ మారథాన్ లో3, 5, 10, 21 కిలోమీటర్ల పరుగులో పెద్ద ఎత్తున విద్యార్థులు, వృద్ధుల వరకు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం రన్నింగ్ చేస్తే శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతామని.. ప్రతి ఒక్కరూ కనీసం నిత్యం 45 నిమిషాల పాటు వ్యాయామం చేయాలని పేర్కొన్నారు. నగరవాసులకు ఫిట్ నెస్ పై అవగాహన కల్పించేందుకు మారథాన్ కార్యక్రమాన్ని 3కె, 5కె, 10కె, 21కె విడతలుగా నిర్వహించినట్లు కరీంనగర్ సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, ఐవీ స్కూల్ విద్యాసంస్థల అధినేత పసుల మహేష్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా కరీంనగర్ లో నిర్వహిస్తున్న మారథాన్ విజయవంతం అయిందన్నారు.మారథాన్ లో పాల్గొన్న వారికి ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ ఉపసంచాలకులు వుడుతల పద్మావతి, డి.వై.ఎస్.ఓ శ్రీనివాస్ గౌడ్, విద్యార్థులు, మహిళలు యువకులు, వయోవృద్ధులు, ఎన్ సి సి, పోలీస్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## భూ సేకరణ సమస్యలు పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, అక్టోబర్ 12(భారత్ శక్తి):
కరీంనగర్ జిల్లా మీదుగా వెళుతున్న జాతీయ రహదారి 563 నిర్మాణం కోసం భూసేకరణ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రెవిన్యూ డివిజనల్ అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో భారత జాతీయ రహదారి సంస్థ, వరంగల్ ప్రాజెక్ట్ సంచాలకులు భరద్వాజ్, రెవిన్యూ డివిజనల్ అధికారులు మహేశ్వర్, రమేష్ బాబుతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ భూసేకరణకు సంబంధించి పెండింగ్లో ఉన్న అంశాలను గురించి చర్చించారు. ఈ సందర్భంగా పిడి భరద్వాజ్ పలు విషయాలు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా భూసేకరణలో ఉన్న సమస్యలన్నింటిని త్వరితగతిన పరిష్కరించాలని, భారత జాతీయ రహదారి సంస్థకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఇందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ, నేషనల్ హైవే అథారిటీ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి డ్రామా ఫెస్టివల్లో అల్ఫోర్స్ కు ప్రథమ స్థానం




కరీంనగర్, అక్టోబర్ 12 (భారత శక్తి):విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ పరిరక్షణ పద్ధతులు సమగ్రంగా తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం భగత్ నగర్ లోని అల్ఫోర్స్ హై స్కూల్ లో జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీలలో పాఠశాలకు ప్రథమ స్థానం రావడం పట్ల విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ లోని విషయాల పట్ల సమగ్ర అవగాహన కల్పించడానికై ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో సఫలీకృతం అవుతున్నామని చెప్పారు. సృజనాత్మకంగా విశ్లేషణాత్మకంగా విషయాలను తెలిపినట్లైతే పలు పోటీలలో విజయం సాధిస్తానని తెలిపారు. తరగతి గదిలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే శిక్షనిస్తూనామన్నారు. కళాభారతిలోజిల్లా విద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీలలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారనీ తెలిపారు. విజేతలైన ఎల్.అక్షంత రెడ్డి, వై.అక్షర, కే.అనిబికా, వై.హర్షిత్, కె.యశ్వంత్ లను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి తరానికి మహాభారతాన్ని పరిచయం చేసేందుకు ప్రసార భారతి, కలెక్టివ్ మీడియా నెట్‌వర్క్ భాగస్వామ్యం

విజయవాడ, అక్టోబర్ 11(భారత శక్తి):భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ ఇతిహాసమైన మహాభారతాన్ని కృత్రిమ మేధా సహాయంతో సరికొత్త సిరీస్ గా రూపొందించినట్లు కలెక్టివ్ మీడియా నెట్‌వర్క్ ప్రకటించింది. ఈ సిరీస్ 2025 అక్టోబర్ 25న వేవ్స్ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో ప్రత్యేక డిజిటల్ ప్రీమియర్‌గా విడుదలకానుంది. ఇదే సిరీస్ 2025 నవంబర్ 2 నుంచి ప్రతి ఆదివారం ఉదయం 11:00 గంటలకు దూరదర్శన్‌లో ప్రసారమవ్వనుంది. . ఈ సిరీస్ భారతదేశంలో, ప్రపంచవ్యాప్తంగా వేవ్స్ ఓటీటీ ద్వారా డిజిటల్ ప్రేక్షకులకు ఒకే సమయంలో అందుబాటులోకి రానుంది. ఈ ప్రత్యేక సహకారం భారతదేశ ప్రజా ప్రసార సంస్థ యొక్క వారసత్వాన్ని, దేశవ్యాప్త పరిధిని కొత్త తరం మీడియా నెట్‌వర్క్ యొక్క సృజనాత్మక ఆవిష్కరణతో కలుపుతుంది. అధునాతన ఏఐ సాంకేతికతను ఉపయోగించి, ఈ సిరీస్ మహాభారత్ యూనివర్స్, పాత్రలు, యుద్ధభూములు, భావోద్వేగాలు, నైతిక సందిగ్ధతలను చలనచిత్ర శైలిలో, వాస్తవికంగా పునర్నిర్మిస్తుంది. ఈ ప్రాజెక్ట్ మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ, వారసత్వం, ఆవిష్కరణలు కలిసి ముందుకు సాగేలా చేస్తుంది.ప్రసార భారతి సీఈఓ గౌరవ్ ద్వివేది మాట్లాడుతూ "ప్రసార భారతి ఎల్లప్పుడూ జాతీయ, సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన కథలను ప్రతి భారతీయ ఇంటికి చేర్చింది. లాక్‌డౌన్ సమయంలో మహాభారతం పునఃప్రసారం కుటుంబాలను, తరాలను ఎలా ఒక్కటి చేసిందో మనకు తెలియజేసింది. ఈ కృత్రిమ మేధా ఆధారిత సిరీస్‌తో సంప్రదాయాన్ని గౌరవిస్తూనే అత్యాధునిక సాంకేతికతతో భారతదేశ గొప్ప ఇతిహాసాన్ని కొత్తగా వీక్షించే/అనుభూతి చెందే అవకాశాన్ని ప్రేక్షకులకు అందిస్తున్నాము. ఇది ఆధునిక ప్రసారంలో అభివృద్ధి, వారసత్వ కలయికను సూచిస్తుంది," అని అన్నారు.కలెక్టివ్ ఆర్టిస్ట్స్ నెట్‌వర్క్ వ్యవస్థాపకుడు %a% గ్రూప్ సీఈఓ విజయ్ సుబ్రమణ్యం మాట్లాడుతూ, "లక్షలాది భారతీయుల మాదిరిగానే, నేను కూడా ప్రతి ఆదివారం టీవీలో క్లాసిక్ మహాభారతాన్ని చూస్తూ పెరిగాను. ఇది నా ఊహాశక్తిని, మన సంస్కృతితో సంబంధాన్ని రూపొందించింది. ఈ సిరీస్‌తో నేటి తరానికి అదే లీనమయ్యే, ఏకీకృత అనుభవాన్ని సాంకేతికత ద్వారా అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. ఇది సంప్రదాయంలో లోతుగా పాతుకుపోయి, భవిష్యత్తును ధైర్యంగా చూసే భక్తి, ప్రగతి కలయిక," అని తెలిపారు.ప్రసార భారతి అధికారిక ఓటీటీ వేదిక వేవ్స్, భారతదేశ సంస్కృతి, వార్తలు, వినోదాన్ని ఒకే చోట అందించే డిజిటల్ వేదిక. వీడియో–ఆన్–డిమాండ్, లైవ్ ఈవెంట్‌లు, టీవీ, రేడియో, ఆడియో, మ్యాగజైన్ కంటెంట్‌తో కూడిన విస్తృత సమర్పణలతో, వేవ్స్ తన విశ్వసనీయ, కుటుంబ–స్నేహపూర్వక, బహుభాషా కంటెంట్‌తో మిలియన్ల మంది వినియోగదారులను ఆకర్షించింది. నిబద్ధత, ఆవిష్కరణ, వారసత్వంపై నిర్మితమైన ఈ ప్లాట్‌ఫామ్, భారతదేశ కాలాతీత వారసత్వాన్ని అత్యాధునిక కథనాలతో కలుపుతుంది. కలెక్టివ్ ఏఐ మహాభారత్‌తో దాని సహకారం, సాంకేతికత, సంప్రదాయం కలిసి భారతదేశం, ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకర్షించే శక్తివంతమైన, సమకాలీన కథనాలను ఎలా సృష్టిస్తాయో చూపిస్తుంది.

# ఎన్టీఆర్ జిల్లా మైలవరం కళాశాల నందు మేరా యువభారత్ మై భారత్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్



విజయవాడ, అక్టోబర్ 11(భారత శక్తి): కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ మేర యువ భారత్ మై భారత్ ఆధ్వర్యంలో స్థానిక మైలవరం లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల నందు బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ప్రధానమంత్రి ఆదేశాల మేరకు ఫిట్ ఇండియా మరియు ఫిజికల్ యాక్టివిటీస్ ని ముందు తీసుకెళ్లడంలో మై భారత్ మేరా యువభారత్ ఈ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. మైలవరం లక్కిరెడ్డి బాలి రెడ్డి కళాశాల నందు బాయ్స్ క్యాటగిరి వాలీబాల్ షాట్ పుట్ మరియు రన్నింగ్ ఉమెన్స్ క్యాటగిరి కబడీ రన్నింగ్ షాట్ పుట్ వంటి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ను నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కళాశాల వయసు ప్రిన్సిపల్ డాక్టర్ బి రమేష్ రెడ్డి గారు మరియు స్థానిక మైలవరం స్టేషన్ ఎస్ఐ కృష్ణ రెడ్డి ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి శివహరి ప్రసాద్ అసిస్టెంట్ ఎన్ఎస్–ఎస్ అధికారి ఎస్ ఉమామహేశ్వర్ రెడ్డి ఫిజికల్ డైరెక్టర్ ఎన్ వి రాజ్ కుమార్ మరియు బేబీ రాణి మరియు మైభారత్ టీం తదితరులు పాల్గొని నిర్వహించి గేమ్స్ లో కబడీ మరియు వాలీబాల్ నందు పాల్గొన్న పురుషులకు భాగం మరియు మహిళా విభాగం విన్నర్స్ కి మరియు రన్నర్స్ కి సర్టిఫికెట్స్ తో పాటు మెడల్స్ కప్పులను అందించడం జరిగింది. అదేవిధంగా అథ్లెటిక్స్ రన్నింగ్ అండ్ షాట్ పుట్ నందు పాల్గొన్న పురుషులు మరియు మహిళలకు మొదటి దద మరియు రెండో బహుమతి మరియు మూడో బహుమతి కింద మెడల్స్ మరియు కప్స్ ను అందజేయడం జరిగింది.

# భూ కాలుష్యాన్ని అరికట్టాలి

## భూరక్షణే జన రక్షణ



ప్రకృతి ప్రసాదిత మైన భూమిని మానవుడు తన స్వార్ధ ప్రయోజనాల కోసం అనేక రకాలుగా నష్టపరుస్తున్నాడు. మానవ జాతి మనుగడకు ఆధారమైన భూమిని అభివృద్ధి పేరుతో విధ్వంసం చేస్తు ఆహార కొరత ను సృష్టించడం గమనార్హం. ఆహారం జీవనాన్ని ఇచ్చే భూమిని నాశనం చేస్తున్నాడు.వ్యర్థాల భూసారం గృహ వ్యర్థాలు చెత్తాచెదారం వల్ల భూసారం దెబ్బతింటుంది. మన దేశములో ప్రతి రోజూ 15 వేల టన్నుల కంటే ఎక్కువ చెత్త ఉత్పత్తి అవుతున్నట్లు అనేక అధ్యయనాలు వెల్లడించాయి.వివిధ రకాల ప్లాస్టిక్ వ్యర్థాలు కొన్నివందల సంవత్సరాల వరకు భూమి లో నాశనం కాకుండా నిలువ వుండడం వల్ల భూమి ఉత్పాదకత శక్తి తగ్గుతుంది.జాతీయ ఉత్పత్తి ఉత్పాదకత తగ్గి ప్రజల ఆదా యాలు జీవన ప్రమాణాలు అతించిన మేరకు పెరగలేదు.

ప్లాస్టిక్ వ్యర్థాల ఎకనామిక్ ఫోరమ్ ఆందోళనచుకులు పక్షులు ప్లాస్టిక్ వ్యర్థాలను తినడం వల్ల చనిపోతున్నాయి. ప్లాస్టిక్ కాలుష్యం పర్యావరణానికి ప్రమాదకరంగా పరిణమించింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం నివేదిక ప్రకారం భారత్ లో ఏటా యాభై ఆరులక్షల టన్నుల చెత్త పోగుపడుతుంది.ఈ స్థితి ఇలానే కొనసాగితే2020 నాటికి దేశములో 12 బిలియన్ల చెత్తను శుద్ధ పరచడానికి వందల సంవత్సరాలు పట్టవచ్చు నని వరల్డ్ ఎకనామిక్ ఫోరం తన సర్వేలోవ్యక్తం చేసింది. భూకాలుష్య నివారణ చర్యలుపెరుగుతున్న భూకాలుష్యాన్ని అరికట్టే చర్యలు ప్రభుత్వాలు చేపట్టాలి.1) పెరుగుతున్న జనాభాను అరికట్టాలి. 2)భూమి ఉత్పాదకతను పెంచాలి3).ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి. 4)ఇప్పుడ్ మాదిరి ప్లాస్టిక్ వినియోగం పై భారీ జరిమానాలువిధించాలి.5)యూరోపియన్ దేశంలో జరిమానాల మూలంగా ప్లాస్టిక్ వినియోగం 94 శాతం తగ్గింది.6)చిత్తడి నేలల పెంపకం 7)సామాజిక వనాల పెంపకం 8) చిట్టడవుల సంరక్షణ 9) ఉద్యాన వనాలు పబ్లిక్ పార్కులు 10) ప్రజల రిక్రియేషన్ సౌకర్యాల పబ్లిక్ పార్కుల నిర్వహణ పాలనలో నగరాలలో రెసిడెన్షియల్ అసోసియేషన్ లను భాగస్వామ్యం కల్పించాలి .11) భూమి ' నీరు సహజ వనరుల సంరక్షణ ఉద్యమంగా కొనసాగాలి . 12)జీవావరణం పర్యావరణం కాలుష్య నియంత్రణ ఒకే కాలములో జరగాలి. 13)ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన చైతన్య సదస్సులు ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు పౌరసమాజం యువత సామాజిక సాంస్కృతిక సంస్థలు సంయుక్తంగా నిర్వహించాలి. 14) ప్రకృతి వ్యవసాయం విధానాలను గ్రామీణ ప్రాంతాలలో విస్తృత స్థాయిలో ప్రచారం చెయ్యాలి.15) భూమిని కాలుష్యం పరిచే రసాయనిక ఎరువులవాడకాన్ని తగ్గించాలి.16)నీటి నిలువ భూమికోత నివారణ నిర్వహణ విధానాలమీద అవగాహన సదస్సులు నిర్వహించాలి. 17)భూకాలుష్యానికి కారణమయ్యే పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వాలు అనుమతులు ఇవ్వకూడదు.భూమిప్రకృతి ప్రసాదితం . భూమి పై జనాభాను పెంచగలం' కాని భూమిని పెంచలేం 18)సంప్రదా యేతర ఇంధన వనరుల వినియోగం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి.సోలార్ విద్యుత్ శక్తి ఉత్పత్తి.సామర్థ్యాన్ని పెంపొందించే కార్యాచరణతో ప్రభుత్వాలు ముందుకు వచ్చి భూరక్షణే జన రక్షణ అన్న స్పృహను సమాజములో కల్పించాలి.

నేదునూరి కనకయ్యఅధ్యక్షులుతెలంగాణ ఎకనామిక్ ఫోరం

హైదరాబాద్ 9440245771

# గ్రామోద్యోగ్ వికాస్ యోజన కింద తేనెటీగల పెంపకం పై 10 రోజుల నైపుణ్య అభివృద్ధి శిక్షణ



విజయవాడ, అక్టోబర్ 11(భారత శక్తి): ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమిషన్ రాష్ట్ర కార్యాలయం, విజయవాడ, రాష్ట్ర సంచాలకులు డాక్టర్ ఎస్. గ్రిష్, గారి ఆధ్వర్యంలో గ్రామోద్యోగ్ వికాస్ యోజన కింద తేనెటీగల పెంపకం 10 రోజుల నైపుణ్య అభివృద్ధి శిక్షణను బొబ్బర లంక గ్రామం, మోపిదేవి మండలం, కృష్ణా జిల్లా నందు ప్రారంభించడం జరిగింది. ఈ శిక్షణ తరగతులు 19.10.2025 తేదీ వరకు నిర్వహించుచున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 20 మంది షెడ్యూల్ కులముల వారు శిక్షణ పొందుటకు ఏర్పాటు చేయడమైనది. అదేవిధంగా ఈ శిక్షణ ప్రారంభ సమయంలో 40 మంది వరకు పాల్గొనటం జరిగినది.

ఈ కార్యక్రమంలో 1. శ్రీమతి సీ.హెచ్. లీలా వసుంధర, బొబ్బర లంక గ్రామ పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ సెక్రటరీ.

2. శ్రీ. ఆర్. ఎల్. ఎన్. మూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్-%××, గ్రా, ఖ౮×ఙ%, విజయవాడ పాల్గొన్నారు.

3. శ్రీ. ఎల్. బసవ శంకర్ రావు, వైస్ ప్రెసిడెంట్, బొబ్బర లంక గ్రామ పంచాయతీ

5. శ్రీ. టి.వి.రావు, ఎగ్జిక్యూటివ్, (పదవీ విరమణ చేసిన)

6. శ్రీ. ఎస్. టి. పి. ఎ. వి రమేష్ కుమార్, మాస్టర్ ట్రైనర్, పాల్గొన్నారు.తేనెటీగల పాత్ర మరియు ప్రాముఖ్యత , తేనెటీగల రక్షణ మరియు వివిధ పథకాల క్రింద ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమిషన్ అందిస్తున్న సాంకేతిక మరియు ఆర్థిక సహాయం గురించి వివరించుట జరిగినది.

శ్రీమతి సీ.హెచ్. లీలా వసుంధర, బొబ్బర లంక గ్రామ పంచాయతీ కార్యదర్శి, మాట్లాడుతూ, ఈ పది రోజుల శిక్షణ తరగతులు వినియోగం చేసుకుని ఆధునిక పద్దతులు ద్వారా ఉత్పత్తి ఏ విధంగా పెంచుకోవాలి తెలుసుకోని తమ ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. శ్రీ. టి. వి. రావు, %బ౯జు, ఖ౮×ఙ%, ఎగ్జిక్యూటివ్, (పదవీ విరమణ చేసిన),శిక్షణ సౌకర్యాలు మరియు తేనె వెలికితీత మొదలగు వాటిపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చినారు. మానవుల ప్రయోజనాల కోసం ప్రకృతిలో తేనెటీగల ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా తేనె ఉత్పత్తి ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు.

శ్రీ. ఆర్. ఎల్. ఎన్. మూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్–%××, గ్రా, ఖ౮×ఙ%, విజయవాడ, మాట్లాడుతూ %ఖ౮×ఙ% గ్రామోద్యోగ్ వికాస్ యోజన కింద సాంప్రదాయ గ్రామీణ చేతివృత్తుల వారిని గుర్తించి వివిధ రకాలైన చేతివృత్తులలో ఆదాయాన్ని పెంచుటకు మరియు ఆధునిక పద్ధతులను ఉపయోగించడంలో శిక్షణ ఇవ్వడం జరుగుచున్నది. గ్రామోద్యోగ్ వికాస్ యోజన కార్యక్రమం వల్ల, చేతివృత్తులవారు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి మరియు ఎక్కువ ఆదాయం మరియు తక్కువ శ్రమను పొందడం కొరకు మెరుగైన టూల్స్/ఎక్విప్ మెంట్ పై పనిచేయుట ద్వారా ప్రయోజనం పొందుతారు. అదేవిధంగా ఈ శిక్షణ పొందిన వారందరికీ మెరుగైన టూల్స్ ఎక్విప్మెంట్ కూడా అందజేయడం జరుగుచున్నదని తెలియపరిచినారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తేనెటీగల పెంపకం ప్రాథమిక సూత్రాలు, అధునాతన పద్ధతులు, తేనె వెలికితీత మరియు తెగులు నిర్వహణ వంటి వాటి పై శిక్షణను ఇవ్వడము జరుగుతుంది తెలియపరచారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న వారందరు "స్వదేశీ ప్రతిజ్ఞ" లో పాల్గొనుట జరిగినది. శ్రీ. ఆర్. ఎల్. ఎన్. మూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్-%××, గ్రా, ఖ౮×ఙ% వందన సమర్పణ తో సమావేశం ముగిసింది.

# అహంకారం వద్దు,మమకారం ముద్దు

మనిషికి అహంకారం వద్దు అందరు మనవారే అనుకునే
మమకారమే ముద్దు

మనదే అంతా అనుకుంటే
మమకారం ఏమిలేదనుకుంటే
నిర్వికారం
ఒకరికొకరు తోడైతే సహకారం
ఇచ్చి పుచ్చుకుంటే సహకారం
ఆర్ధ్రత అవగాహన ఉంటే సౌభ్రాతృత్వం ఆశయాల సాధనకు
ఏకమైతే ఐక్యత


సద్బుద్ధితో ప్రశాంతత
దుర్బుద్ధితో అశాంతిఆందోళన
మనస్సు నుండి చెడును విడిచి మనసును పరిశుద్దం
చేసుకో కోపంతో ఉన్నవారికి
శత్రువులు అవసరం
లేదు
తమ కోపమే తనకు శత్రువుతన శాంతమే తనకు
మిత్రుడుజ
జ్ఞానం కలిగినవారికి సంపదలతో పనిలేదు
దయ కలిగిన వారికి ఏఆయుధంతో పనిలేదు
అందం లేదని భాధపడకు
ఆరోగ్యంగా ఉన్నందుకు
ఆనందించు
భందువులు లేరని బాధపడకు
భగవంతుడు అండగా
ఉన్నాడని ఆనందించు

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్స్ ఫోరం
కరీంనగర్9440245771



# నవ్వు యోగ ఒత్తిడిని తగ్గించే దివ్య ఔషధం

## (నవ్వుదాం నవ్విద్దాం నవ్వులను పంచుదాం)



"నవ్వుకుండా ఒక రోజు ఉండం అంటే
ఆ రోజు వృధా అయినట్లే " చార్లీ చాప్లిన్

నవ్వడమ్మ బాబు నీ సొమ్మేం పోతుంది అని ఓ పాటుంది. అవును నవ్వితే మన సొమ్ము పోదుగా ఒక దీనంవ్వుతో యుద్ధాలెన్నో ఆపేయ్యచ్చు అని కవి అంటాడు .

నవ్వండి నవ్వించండి నవ్వుల పాలు కాకండి. 'నవ్వడం ఒక యోగం నవ్వకపోవడం రోగం" అన్నాడో కవి. ప్రతి ఏటా మే మొదటి ఆదివారం రోజు ప్రపంచ నవ్వుల దినోత్సవం జరుపుకుంటారు. భారత దేశంలో ము%-శీ%లై నగరానికి చెందిన డాక్టర్ మదన్ కటారియా నవ్వుల దినోత్సవ సృష్టి కర్త.భారత దేశం ప్రపంచానికి యోగ 'ఆయుర్వేదం మాత్రమే కాకుండా ప్రపంచానికి నవ్వుల దినోత్సవాన్ని అందించిన ఖ్యాతి దక్కడం గర్వకారణం. ఒక రోజు డాక్టర్ కటారియా ఉదయం వాకింగ్ కు వెళ్లి జనాన్ని పోగుచేసి జోకులు చెపుతూ 30 నిమిషాలు నవ్వించారు.1955 మార్చి 13 న లాఫింగ్ క్లబ్ ఏర్పాటు చేశారు. ప్రపంచమంతటా నవ్వుల యోగ ఉద్యమం విస్తరించి 105 దేశాల్లో వేలాది లాఫ్టర్ క్లబ్బులు ఏర్పడ్డాయి.ప్రపంచ వ్యాప్తంగా స్వచ్ఛంద సంస్థలు 'యోగ కేంద్రాలు నవ్వుల ఉద్యమాన్ని నిర్వహిస్తూ ప్రపంచ మానవాళి మధ్య 'స్నేహం' సౌభ్రాతృత్వం' సౌహార్థత శాంతి 'చైతన్యం పెంపొందించడానికి నవ్వుల దినోత్సవాన్ని జరపడం గమనార్హం ...నవ్వు వల్ల వ్యక్తులు తమను తాము మార్చుకోవడానికి అప్రమత్తంగా ఉండడానికి 'కోపాన్ని వదిలించుకోవడానికి త్వరగా క్షమించడానికి సహాయపడుతుంది. నవ్వు ప్రపంచంలో మానవాళి మధ్య మెరుగైన సంబంధాలు శాంతి యుత సానుకూల దృక్పథం ఏర్పడడానికి శక్తి వ%శీ%తమైన సాధనం . నవ్వు వ్యక్తి యొక్క ముఖ కవళికల మీద మానసిక భావోద్వేగాల పై ప్రభావం చూపుతుందనే ఉద్దేశ్యం తో మదన్ కటారియా నవ్వుల ఉద్యమాన్ని ప్రారంభించాడు.

" ఎవరూ నవ్వుతూ చనిపోవడం నేను చూడలేదు కాని లక్షలాది మంది నవ్వక పోవడం వల్ల చనిపోతున్నారని నాకు తెలుసు " డాక్టర్ మదన్ కటారియాలి అన్న వాఖ్య లాఫ్టర్ యోగ( నవ్వు యోగ) పట్ల మేలుకొలుపు కావాలి.

నవ్వు మానవునికి ప్రకృతి ఇచ్చిన గొప్ప వరం. నవ్వు యోగ మానసిక ఆరోగ్య సంరక్షణకు అద్భుతమైన సిద్ధ శక్తి .నవ్వు మానసిక ఆనందం కల్పించే సాధనం. నవ్వు శరీరానికి మెదడుకు ఎక్కువ ఆక్సిజన్ అందించే ఒక ఏరోబిక్ వ్యాయామం వంటిది.లాఫ్టర్ యోగ (నవ్వు )యోగ భౌతిక మానసిక మరియు భావోద్వేగ ఒత్తిడి తగ్గించే వ్యాయామం.

నవ్వు ఒత్తిడి నిరాశ నిస్పృహల ను దూరం చేసి ఆహ్లాదానికి ఆనందానికి చేరువచేస్తుంది.

మనిషిని ఆనందం ఆశ్చర్యం చుట్టు ముట్టినపుడు ఎక్కువగా నవ్వుతాడు .నవ్వు మానవుల ఆయుస్సును పెంచుతుందని వైద్య ఆరోగ్య సర్వేలు వెల్లడిస్తున్నాయి.

నవ్వు యోగ ప్రయోజనాలు

లాఫ్టర్ యోగ (నవ్వు యోగ )ద్వారా అనేక ప్రయోజనాలు గలవు.

నవ్వు మంచి మూడ్ కు సాధనం

మనిషి మూడ్ మీద జీవితం వ్యాపారం సామాజిక సంబంధాలు ఆధారపడి ఉంటాయి. మూడ్ మంచిగా వుంటే అన్ని విషయాల.మీద శ్రద్ధ ను కేంద్రీకరిస్తారు. అనుకున్న కార్యాలు సాధించి విజయం సాధిస్తారు.నవ్వడం వల్ల మెదడు కణాల నుండి ఎండార్ఫిన్ అనే నిర్దిష్ట రసాయనాలు రిలీజ్ అయ్యి మూడ్ మారటానికి తోడ్పడతాయి.

రోజంత హాయిగా హుషారుగా ఉల్లాసం ఉత్సాహం ఉప్పొంగి సంతోషంగా వుండి ఉత్పాదక శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి.

నవ్వు ఆరోగ్య ప్రయోజనాలు

నవ్వు యోగ తో ఆరోగ్య%ీ% సిద్ధిస్తుంది ఒత్తిడి తగ్గును ఏక కాలంలో భౌతిక మానసిక భావోద్వేగాలను ఒత్తిడి ని తగ్గిస్తుంది.నవ్వితే కోపం భయం ఆసూయ ఆందోళన ద్వేషం ఒత్తిడి మాయమైపోతుంది.

నవ్వు వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలవు

నవ్వు యోగ రోగనిరోధక శక్తిని పెంచి ఆరోగ్య%ీ%గా జీవితాన్ని గడపటానికి ఖర్చు లేని గొప్ప పెట్టుబడి నవ్వు .నవ్వితే రక్త ప్రసరణ సక్రమంగా పెరిగి ఊపిరి తిత్తులకు ఆరోగ్యం సిద్ధిస్తుంది. నవ్వు అధిక రక్త పోటు తగ్గించడానికి దివ్య ఔషధం.ప్రతి రోజూ 10 నుండి 15 నిమిషాలు నవ్వితే 40 కాలరీలు ఖర్చు అవుతాయి.

రక్త పోటు గుండె వ్యాధులు మధుమేహం రాకుండా నిరోధిస్తుంది నిరాశ ఆర్థరైటిస్ అల్సర్లు ' ఆస్తమా 'బ్రాంకైటిస్ వెన్ను నొప్పి 'తల నొప్పి 'ఋతు సంబంధ లోపాలు 'క్యాన్సర్ ఇతర వ్యాధులు నయం చేయటంలో నవ్వు గొప్ప ఆరోగ్య సాధనంగా ఉపయోగపడుతుంది.

లివ్వు గొప్ప ఔషధంలి .ఓజెస్ట్ జైలన్

జీవితంలో ప్రేమ మరియు నవ్వును మేల్కొలిపినపుడు మనసులో భయం ఆందోళన దూరమవుతుంది.సంతోషమైన ఆత్మ మానవ అనుభవంలో ప్రతి అంశాన్ని వైద్యంగా నవ్వు గొప్ప ఔషధంగా మారుతుంది. లిబిజేస్ట్ జైలన్‌లి లివ్వు ఉత్తమ జీవన ప్రమాణ సాధనంలి నవ్వు. నవ్వడం వల్ల జ్ఞాపక శక్తి 'సృజన శక్తి 'పాజిటివ్ నెస్ 'ప్రాణవాయువు సరఫరా పెరిగి మానసిక దృఢత్వం ఏర్పడుతుంది.

నవ్వు మెరుగైన సంబంధాలు

నవ్వడం వల్ల ఉత్తమ ప్రజా సంబంధాలు ఏర్పడతాయి. అభిమానులు పెరుగుతారు. బాధలు స్నేహితులతో షేర్ చేసుకొని ఆరోగ్యానికి కావలసిన కేర్ దొరుకుతుంది. నవ్వడం వల్ల మనుషుల మధ్య అడ్డుగోడలు తొలగి పోతాయి నవ్వుఆనందానికి ఆందానికి సూచిక నవ్వు ప్రపంచ భాష నవ్వు ద్వారా విశ్వ శాంతిని పెంపొందించ వచ్చునని నవ్వుల దినోత్సవం తెలియ చేస్తుంది. నవ్వు వల్ల వ్యక్తులతో కనెక్ట్ కావచ్చు సానుకూల దృక్పథ%శీ% పెరుగుతుంది. అధిక నవ్వుతో అధిక స్నేహితులను సంపాదించుకోవచ్చు. నవ్వుతో స్నేహ సౌభాగ్యం పై వర్ధిల్లి సంతోష సంబరాలు వికసించి ఆయు: ప్రమాణం పెరుగు తుంది.

నవ్వు లాఫ్టర్ కామెడీ ఆరోగ్యానికి ఔషధంలి లిరాయమ్ అబ్బాస్

నవ్వు అనేది దైనందిన జీవితంలో కలిగే భాధల వల్ల కలిగే ఒత్తిడిని.వదిలించుకోవడానికి ఒకమార్గం కామెడీ అనేది ఒక విధంగా మీ ఆత్మకు ఔషధం లాంటిది " "సాయమ్ అబ్బాస్"

లిప్రతికూల పరిస్థితుల్లో ఆప్త బ%శీ%ధవుడు నవ్వులి

మనిషికి ప్రతికూల పరిస్థితులు ఎదురైనపుడు సవాళ్లు ఎదుర్కోవడానికి నవ్వు సానుకూల దృక్పథం సృష్టించడానికి నవ్వు ఉపయోగా పడుతుంది. కష్ట కాలములో ఏర్పడే సమస్యల పరిష్కారానికి కావలసిన విశ్వాసాన్ని ఆశావాద దృక్పథాన్ని కలిగిస్తుంది.ఏనాడు నవ్వడం నాలుగు విధాల. చేటు నేడు పలు విధాల.మేలుటి అని వైద్య ఆరోగ్య సర్వేలు వెల్లడిస్తున్నాయి.నవ్వు ఒక యోగం నవ్వక పోవడం రోగం కరోనా మహమ్మారికి విరుగుడు మనోల్లాసానికి ప్రకృతి సిద్ధ ఔషధం నవ్వు అని నమ్మారు

నవ్వుల పంటలు లేని జీవితం నరక%శీ% తో సమానం.

ప్రపంచం బి నవ్వుల దినోత్సవం

నవ్వుల దినోత్సవం ప్రపంచ దేశాలలో విస్తరించింది .భారత దేశం వెలుపల జనవరి 9 వ తేదీన డెన్మార్క్ రాజధాని కోపెన్ హాగన్ లో 25 వేల మందినవ్వుల దినోత్సవానికి హాజరయ్యారు.

2004 మే 2వ తేదీ నాడు స్విట్జర్లండ్ రాజధాని నగరములో నవ్వుల దినోత్సవం నిర్వహించారు ఆ దేశ పార్లమెంట్ చుట్టూ నవ్వుతూ ప్రదక్షణలు చేయడం చరిత్ర లో మరచిపోని సంఘటన. ప్రజలలో రాజకీయ నాయకులలో ఆరోగ్యకరమైన హాస్యం పట్ల అభిరుచి పెరిగితే ప్రజాస్వామ్యంలో తిట్ల తీవ్రత తగ్గి ఆరోగ్య కరమైన నిర్మాణాత్మక విమర్శలతో ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతమౌతుందని నవ్వుల ఉద్యమ నిర్మాపకులు అభిప్రాయ పడుతున్నారు.

పాఠ్యాంశంగా లాఫ్టర్ యోగ(నవ్వు యోగ)

పాఠశాల కళాశాల స్థాయిలో నవ్వుల యోగ ను పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టి విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి తగ్గించి ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే విద్యా ప్రణాళికలు రూపొందించే కార్యాచరణకు ప్రభుత్వాలు పూనుకోవాలి.

నవ్వు జీవనశైలిలో భాగం కావాలి

( నవ్వు సామాజిక ఉద్యమంగా కొనసాగాలి)

ప్రభుత్వం పౌరసమాజం 'మహిళా యువజన ' స్వచ్ఛంద సంస్థలు సామాజిక సేవా సంస్థలు ధార్మిక సంస్థలు ఎన్ 'ఎస్ ఎస్ ఎస్' సి గ్రామాలలో అంగన్వాడీ కార్యకర్తలు పొదుపు సంఘాల తల్లుల సంఘాలు' కులసంఘాలు

నవ్వుల ఉద్యమ%శీ% ముందుకు సాగడానికి ఉద్యుక్తులై నవ్వుల పువ్వుల పంటలు పండించి

నవ్వుతూ నవ్విస్తూ నవ్వులను పంచుతూ నవ్వులతో సంతోషకరమైన జీవితానికి నాంది. పలుకుదాం.దైనందిన జీవితంలో నవ్వును జీవన శైలిలో భాగం చేసుకొని ఒత్తిడిని ఓడిద్దాం ఆరోగ్యకర ఆనంద భారత్ ను నిర్మిద్దాం.

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
అత్తాపూర్ యోగ సెంటర్
సలహాదారులుజ
మాజీ కార్యదర్శి ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్
కరీంనగర్ జిల్లా
పనామా సిటీ బీచ్ ఫ్లోరిడా అమెరికా

# పెళ్లిపై త్రిష క్లారిటీ...హనీమూన్ డేట్ ఫిక్స్ చేయండి అంటూ..!



టాలీవుడ్ ఇండస్ట్రీలో చాలామంది హీరోయిన్లు ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఇందులో కొంతమంది మాత్రమే పాపులర్ అవుతూ ఉంటారు. అలాంటి వారిలో త్రిష ఒకరు. హీరోయిన్ త్రిష గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. దాదాపు 20 ఏళ్లుగా సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్ గా కొనసాగుతున్నారు. ఆమె వయసు 42 సంవత్సరాలు వచ్చినప్పటికీ, హీరోయిన్ గా అవకాశాలు తగ్గించుకుంటున్నారు త్రిష. అయితే అలాంటి త్రిష పెళ్లిపై అనేక రకాల వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే.

ఇక లేటెస్ట్ గా చండీగఢ్ కు సంబంధించిన ఓ బిజినెస్ మ్యాన్ ను త్రిష పెళ్లి చేసుకోబోతున్నట్లు కొంతమంది వార్తలు వైరల్ చేశారు. ఎంగేజ్మెంట్ అయిందని, త్వరలోనే పెళ్లి కూడా జరగనుందని ప్రచారం చేశారు. అయితే దీనిపై తాజాగా హీరోయిన్ త్రిష సోషల్ మీడియా వేదికగా స్పందించారు. పెళ్లి కాదు డైరెక్టర్ హనీమూన్ షెడ్యూల్ ఫిక్స్ చేసేయండి అంటూ ఆమె స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తనకోసం తన జీవితాన్ని ప్లాన్ చేస్తున్న వాళ్లందరినీ నేను ప్రేమిస్తా, తనకోసం ఆరాటపడుతున్న వాళ్లు నా హనీమూన్ షెడ్యూల్ కూడా ఫిక్స్ చేయండి అంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు త్రిష. ఈ ఒక్క పోస్టుతో ఆమె పెళ్లి చేసుకోవడం లేదని తేలిపోయింది.

# నా 'ప్రతిఘటన'కు 40 ఏళ్లు.. విజయశాంతి ట్వీట్ వైరల్



: తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్నారు విజయశాంతి. 30 ఏళ్ల తన సినీ ప్రస్థానంలో 180కి పైగా సినిమాల్లో నటించి నేటితరం హీరోయిన్లకు స్ఫూర్తిదాయకంగా మారారు. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడం, హిందీ భాషా చిత్రాలలో నటించిన విజయశాంతి.. హీరోలతో సమానంగా 1990లోనే కోటి రూపాయల పారితోషికం తీసుకున్న మొదటినటిగా గుర్తింపుపొందింది. నేటి భారతం ప్రతిఘటన, కర్తవ్యం ఆమె జీవితంలో మరిచిపోలేని చిత్రాలుగా నిలిచాయి. ప్రతిఘటన మూవీకి ఉత్తమ నటిగా నంది అవార్డును సైతం పొందారు ఆమె. లేడీ అమితాబ్‌గా పేరొందిన విజయశాంతికి ఏడుసార్లు దక్షిణాది ఫిలిం ఫేర్ పురస్కారాలు, ఆరుసార్లు ఉత్తమ నటి పురస్కారాలు, దక్షిణ భారతదేశ ఫిలింఫేర్ లైఫ్ టైం అఛీవ్‌మెంటు పురస్కారాలు వరించాయి. కర్తవ్యం సినిమాకు జాతీయ ఉత్తమ నటిగా నిలిచింది. చిరంజీవితో నటించిన 'స్వయంకృషి', హాలీవుడ్ నటుడు థామస్ జనెతో నటించిన 'పడమటి సంధ్యారాగం' సినిమాలు మాస్కో ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్, లూస్వెల్లీస్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌లో ప్రదర్శించడం ఈ లేడీ బాస్ చరిత్రలో సువర్ణ అధ్యాయనంగా నిలిచిపోయాయి. ఇక ఏ సినిమాలో అయినా పాత్రలో పరకాయ ప్రవేశం చేసే విజయశాంతి తన క్యారెక్టర్‌కు 100 శాతం న్యాయం చేస్తుందని దర్శకులు, నిర్మాతలు నమ్మేవారు.

నాలుగు దశాబ్దాల నాటి చిత్రాన్ని ఈ రోజు విజయశాంతి గుర్తు చేసుకున్నారు. ఎక్స్ వేదికగా విజయశాంతి ట్వీట్ చేశారు. 1985 అక్టోబర్ 11 'ప్రతిఘటన' చిత్రం విడుదల అయిందని విజయశాంతి గుర్తు చేసుకున్నారు. 40 ఏళ్లు పూర్తి చేసుకున్న ఈ సినిమా నాకు ఎంతో ప్రత్యేకం అని రాసుకొచ్చారు. నన్ను సూపర్ స్టార్‌గా నిలబెట్టి, అత్యంత విజయవంతమైన సెన్సేషనల్ హిట్‌గా 'ప్రతిఘటన' నిలిచిందని చెప్పుకొచ్చారు. నంది అవార్డును తెచ్చిపెట్టిన ఈ చిత్రాన్ని స్మరించుకుంటూ ఆ చిత్ర దర్శకులు టి.కృష్ణ, నిర్మాత రామోజీరావు, 'ఈ దుర్యోధన దుశ్శాసన' అద్భుతమైన పాటను అందించిన వేటూరికి, పాడిన ఎస్ జానకి అమ్మకు, మాటల రచయిత %పీ.యూ% హరనాథ్ రావుకు, సహ నటి నటులకు, సాంకేతిక నిపుణులకు విశేషంగా ఆదరించిన ప్రేక్షక దేవుళ్లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు అంటూ విజయశాంతి ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఆమె ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రతిఘటన చిత్రంలోని పాటలు, మాటలు, విజయశాంతి నటనను నెటిజన్స్ గుర్తు చేసుకుంటూ పోస్టులు పెడుతున్నారు

విజయశాంతి

# బావమరిది పెళ్లిలో ఎన్టీఆర్



## సందడి..

టాలీవుడ్ కుర్ర హీరో, ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్ పెళ్లి పీటలు ఎక్కాడు. తాజాగా శివాని ( ) అనే అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు నార్నే నితిన్. ఇక వీళ్ళ వివాహం చాలా గ్రాండ్ గా జరిగింది. అయితే తాజాగా హీరో నార్నే నితిన్ వెడ్డింగ్ వేడుక కూడా అట్టహాసంగా జరిగింది. ఈ ఈవెంట్ లో జూనియర్ ఎన్టీఆర్ సందడి చేశారు. సాంప్రదాయ బట్టల్లో జూనియర్ ఎన్టీఆర్ వచ్చిన సెలబ్రిటీలను కలుస్తూ, హడావిడిగా కనిపించారు.

అలాగే రాజీవ్ కనకాలతో కలిసి, నూతన జంటతో ఫోటో కూడా దిగారు. అటు ఎన్టీఆర్ భార్య లక్ష్మీ ప్రణతి, ఆయన కుమారులు కూడా ఈ పెళ్లిలో సందడి చేశారు. దీనికి సంబంధించిన ఫోటోలు అలాగే వీడియోలు వైరల్ గా మారాయి. ఇది ఇలా ఉండగా నెల్లూరుకు చెందిన శివానితో గత సంవత్సరం నవంబర్ మూడో తేదీన నార్నే నితిన్ ఎంగేజ్మెంట్ జరిగింది. శివాని ఫ్యామిలీకి రాజకీయ నేపథ్యం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో జూనియర్ ఎన్టీఆర్ బావమరిది పెళ్లికి పలువురు రాజకీయ నాయకులు కూడా హాజరయ్యారు. కాగా 2023 లో మ్యాడ్ సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టారు నార్నే నితిన్. క్లిక్‌పేర్కొన్నారు.

# విజయ్ కొత్త సినిమా "రౌడీ జనార్ధన్" షురూ



టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ కొత్త సినిమా రౌడీ జనార్ధన్ అధికారికంగా లాంచ్ అయ్యింది. దిల్ రాజు ఆఫీస్‌లో నేడు సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సినిమాలో విజయ్ దేవరకొండకు జోడీగా కీర్తి సురేష్ నటిస్తుండగా యంగ్ డైరెక్టర్ రవి కిరణ్ కోల దర్శకత్వం వహిస్తున్నారు. దిల్ రాజు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. అంతేకాకుండా క్రిస్టో క్సేవియర్ చిత్రానికి స్వరాలు సమకూరుస్తున్నారు. ఇదిలా ఉంటే విజయ్ చివరగా కింగ్ డమ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. దీనికి ముందు వచ్చిన ఫ్యామిలీ స్టార్ సైతం డిజాస్టర్ గా నిలిచింది. ఇక ఫ్యామిలీ స్టార్ కంటే ముందు వచ్చిన ఖుషి సినిమా కూడా యావరేజ్ టాక్ నే సంపాదించుకుంది. ఇక లైగర్ పాన్ ఇండియా డిజాస్టర్‌గా నిలిచింది. ఈ సినిమాకు కూడా దిల్ రాజునే నిర్మాతగా వ్యవహరించగా ఇప్పుడు వీరిద్దరి కాంబోలోనే రౌడీ జనార్ధన్ వస్తోంది. మరి ఈ సినిమా అయినా ఆశించిన రౌడీ హీరోకు విజయాన్ని ఇస్తుందా లేదా అన్నది చూడాలి.

# ఆ హీరో 8 గంటలే పనిచేస్తాడు: అభిషేక్



ఎన్నో రంగాల్లో చర్చనీయాంశంగా మారిన వర్కింగ్ అవర్స్ అంశం ప్రస్తుతం సినీ ఇండస్ట్రీలో కూడా హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. అగ్ర కథానాయిక దీపిక పదుకొణె వర్కింగ్ అవర్స్ కారణంగానే పెద్ద ప్రాజెక్ట్‌లు వదులుకుందన్న వార్తలు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి.

తాజాగా ఆమె ఈ అంశంపై స్పందిస్తూ.. ఇండస్ట్రీలో కొందరు స్టార్ హీరోలు రోజులో 8 గంటలు మాత్రమే పని చేస్తారని చెప్పడంతో మరోసారి ఈ అంశం తెర పైకి వచ్చింది. ఈ నేపథ్యంలో గతంలో అభిషేక్ బచ్చన్ ఓ హీరోను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు షేర్ అవుతున్నాయి.

బాలీవుడ్‌లో ఎంతో ప్రాముఖ్యం సొంతం చేసుకున్న కార్యక్రమం 'ది కపిల్ శర్మ షో'. గతంలో ఈ కార్యక్రమంలో అభిషేక్ బచ్చన్, అక్షయ్ కుమార్ ( పాల్గొని సందడి చేశారు. అందులో అక్షయ్‌కుమార్ గురించి అభిషేక్ మాట్లాడుతూ.. "అక్షయ్‌కు ఉత్సాహం ఎక్కువ. అందుకే 8 గంటలు దాటితే ఒక్క నిమిషం కూడా సెట్‌లో ఉండడు. సెట్ నుంచి బయటకు రాగానే మేకప్, కాస్ట్యూమ్స్ అన్నీ తీసేస్తాడు. ఒకవేళ షెడ్యూల్ ఉదయం ఏడు గంటలకు ప్రారంభమవుతుందంటే.. కచ్చితంగా ఆ సమయానికి సెట్‌లో ఉంటాడు" అని చెప్పారు. దీంతో దీపిక చెప్పిన స్టార్ హీరో ఆయనేనా అని నెటిజన్లు చర్చించుకుంటున్నారు.

గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో తనపై వస్తోన్న వార్తలపై తాజాగా దీపిక స్పందించిన విషయం తెలిసిందే.

# ప్రేక్షకులు ఆశ్చర్యపోయే ప్రపంచమిది: అల్లు అర్జున్ సినిమాపై అట్లీ



అల్లు అర్జున్) హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. '%ఆ%% 22'గా ఇది ప్రచారంలో ఉంది. తాజాగా ఈ సినిమా గురించి అట్లీ ఓ కార్యక్రమంలో మాట్లాడారు. ప్రేక్షకులు ఆశ్చర్యపోయే ప్రపంచాన్ని సృష్టించనున్నట్లు తెలిపారు.

తాజాగా బెంగళూర్‌లో జరిగిన పికిల్‌బాల్ టోర్నమెంట్‌కు అట్లీ ( ) అతిథిగా హాజరయ్యారు. ఇందులో '%ఆ%% 22'గురించి మాట్లాడారు. "ఏదైనా ఒక్క ఆలోచనతోనే ప్రారంభమవుతుంది. ఈ సినిమాతో ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇవ్వడానికి మేం ప్రయత్నిస్తున్నాం. ఆడియన్స్ ఆశ్చర్యపోయేలా కొత్త ప్రపంచాన్ని సృష్టించనున్నాం. దేవుడు మా ప్రయాణంలో ప్రతి అడుగులోనూ తోడున్నాడు. ఆయన దయ వల్ల అంతా మేం అనుకున్నట్లే జరుగుతుందని ఆశిస్తున్నా. ఇంత భారీ ప్రాజెక్ట్‌ను రూపొందించడం రిస్క్‌గా అనుకోవడం లేదు. నేను దీన్ని ఎంజాయ్ చేస్తున్నా . మరి కొన్ని నెలల్లో మీరు దీన్ని ఆస్వాదిస్తారు" అని అట్లీ తెలిపారు.

ఇక తాజాగా వచ్చిన 'కాంతార చాప్టర్ 1'పై అట్లీ ప్రశంసలు కురిపించారు. అదో అద్భుతమన్నారు. "కాంతార 1'ను నేను మొదటి రోజు చూశాను. విదేశాల్లో ఉండడంతో థియేటర్‌కు వెళ్లడం కోసం దాదాపు రెండున్నర గంటలు డ్రైవ్ చేసుకుంటూ వెళ్లాను. సినిమా చూడగానే రిషబ్‌కు ఫోన్ చేసి అభినందించా. నేను చాలా గౌరవించే వ్యక్తుల్లో రిషబ్ ఒకరు. నాకు మంచి స్నేహితుడు. ఇలాంటి సినిమాను రూపొందించడం ఎంత కష్టమో ఒక దర్శకుడిగా నాకు తెలుసు. రిషబ్ ఎంతోమందికి స్ఫూర్తి. ఆయన ఈ సినిమాతో 1) మరో జాతీయ అవార్డు గెలుచుకోవాలని ఆశిస్తున్నా" అని అట్లీ తెలిపారు.

# మీతో వర్క్ చేయడం నాకు దక్కిన గౌరవం.. అమితాబ్‌కు ప్రభాస్ విషెస్



: బాలీవుడ్ స్టార్ హీరో అమితాబ్ బచ్చన్ ) నేడు 83వ సంవత్సరంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ఆయనకు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అగ్ర కథానాయకుడు ప్రభాస్ ఇన్‌స్టా వేదికగా బిగ్ బీకు విషెస్ తెలిపారు. "మీ వర్క్‌ను దగ్గర నుంచి చూడడం, మీతో కలిసి స్క్రీన్ పంచుకోవడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. మీరు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో సెలబ్రేట్ చేసుకోవాలి" అంటూ విషెస్ చెప్పారు.

వీరిద్దరి కాంబినేషన్‌లో గతేడాది విడుదలైన 'కల్కి 2898 ఏడీ' బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఈ సైన్స్ ఫిక్షన్ మూవీలో అమితాబ్ బచ్చన్.. అశ్వత్థామగా, ప్రభాస్ భైరవగా ఆకట్టుకున్నారు. ప్రస్తుతం దీని సీక్వెల్ పనులు జరుగుతున్నాయి.

'కల్కి 2'లో అలియా భట్..

ప్రస్తుతం 'కల్కి2'కు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ భారీ ప్రాజెక్ట్ నుంచి దీపిక పదుకొణెను తొలగించిన విషయం తెలిసిందే. దీంతో సీక్వెల్‌లో ఆమె పాత్రను ఎవరు పోషిస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. ఆ పాత్రలో అలియా భట్ నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# డిజిటల్ రంగంలోకి బాలీవుడ్ స్టార్ హీరో.. నెట్టింట వైరల్‌గా పోస్ట్



సినిమా: ఒకవైపు నటుడిగా ఇండస్ట్రీలో స్టార్ హీరోగా దూసుకుపోతున్న హృతిక్ రోషన్.. తాజాగా 'క్రిష్'4తో దర్శకుడిగా కూడా మారాడు. ఇప్పుడు ఈయన ఓటీటీ ఎంట్రీకి కూడా సిద్ధం అవుతున్నారు. ఈమేరకు ప్రైమ్ వీడియోతో చేతులు కలిపి ఓ కొత్త థ్రిల్లర్ సిరీస్‌ను నిర్మించబోతున్నాడని బాలీవుడ్ వర్గాల నుంచి సమాచారం. 'స్టార్మ్' (అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతోన్న ఈ వెబ్ సిరీస్‌కు 'టబ్బర్' ఫేమ్ డైరెక్టర్ అజిత్ పాల్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇందులో పర్వతి తిరువోతు, అలయా ఎఫ్, శ్రీష్టి శ్రీవాస్తవ, రామ శర్మ తదితరులు ప్రధాన పాత్రల్లో నటించబోతున్నట్లు సమాచారం. ఇది హృతిక్ రోషన్ స్వంత నిర్మాణ సంస్థ %ఎ=% ఫిల్మ్స్ ద్వారా, ఫిల్మ్‌క్రాఫ్ట్ ఫిలిమ్స్ సహకారంతో నిర్మిస్తున్నారు. %ఆ% ఓ వీడియా% ప్రైమ్ వీడియో వైస్ ప్రెసిడెంట్ గౌరవ్ గాంధీ అండ్ హృతిక్ రోషన్ ప్రకటించారు.. దీనికి సంబంధించి మరిన్ని వివరాలను త్వరలో తెలుపనున్నారు

# డిజిటల్ రంగంలోకి బాలీవుడ్ స్టార్ హీరో.. నెట్టింట వైరల్‌గా పోస్ట్



భారత జట్టుకు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్‌లను అందించాడు. ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌ను డ్రాగా ముగించాడు. కానీ, కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తొలినాళ్లలో వరుసగా ఓటములను చవిచూశాడు. స్వదేశంలో న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌ను కోల్పోవడాన్ని ఎప్పటికీ మరిచిపోలేనని గౌతమ్ గంభీర్ తెలిపాడు. వెస్టిండీస్‌తో రెండో టెస్టు సందర్భంగా మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రాతో గంభీర్ మాట్లాడాడు. ఆ వీడియోను విండీస్‌తో రెండో టెస్టు రెండో రోజు లంచ్ బ్రేక్ సమయంలో క్రీడా ఛానల్ ప్రసారం చేసింది.

"ప్రపంచంలోనే అత్యుత్తమ జట్టుగా మారాలనుకుంటే.. కేవలం స్వదేశంలో గెలిస్తేనే సరిపోదు. విదేశాల్లోనూ సత్తా చాటడం అత్యంత ముఖ్యం. ఇప్పుడీ యువ జట్టు చూపించే తెగువ అదే. ఇంగ్లాండ్ జట్టు మనకు అత్యంత కఠినమైన సవాల్ విసిరే టీమ్. అక్కడికి పెద్దగా అనుభవం లేని జట్టుతో వెళ్లాం. అద్భుతమైన ప్రదర్శనతో తిరిగి వచ్చాం. ఇక్కడ కేవలం రిజల్ట్స్‌ను మాత్రమే చూడకూడదు. ఎలాంటి పోరాటం చేశామనేది అత్యంత కీలకం. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే కేవలం స్వదేశంలోనే గెలిస్తేనే సరిపోతుందని నేను భావించను. ఇక్కడే విజయాలు సాధిస్తే వరల్డ్ ఛాంపియన్‌షిప్ విజేతగా నిలవలేరు" అని గంభీర్ తెలిపాడు.

మరిచిపోవడం కష్టమే..

"నా కోచింగ్ కెరీర్ ముగిసినా సరే.. జీవితాంతం న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌ను మరిచిపోలేను. ఇదే విషయాన్ని మా కుర్రాళ్లకూ చెప్పా. దానిని వదిలేసి ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. అలాగే గతాన్ని ఎప్పుడూ గుర్తుపెట్టుకోవాలి. అలా చేయకపోతే దేనినైనా తేలికగా తీసుకొనే అవకాశం ఉంటుంది. క్రీడల్లో ఇవన్నీ సహజమే. ప్రతి ఒక్కరూ ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొనే ఉంటారు. నేను డ్రెస్సింగ్ రూమ్‌లో కూడా ఆటగాళ్లకు ఎప్పుడూ న్యూజిలాండ్ టెస్టు సిరీస్‌లో ఏం జరిగిందో చెబుతూ ఉంటా. ప్రత్యర్థికి ఏమాత్రం ఛాన్స్ ఇవ్వకూడదనేది నా భావన" అని గంభీర్ వ్యాఖ్యానించాడు.

మద్దతు ఇస్తూనే ఉంటా

"యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు ఎప్పుడూ మద్దతుగా నిలుస్తా. అతడిని 25 ఏళ్ల వయసులోనే టెస్టు సారథిగా చేసినప్పుడు ఒకటే చెప్పాం. 'మేం నిన్ను లోతైన సముద్రంలోకి నెట్టాం. రెండే మార్గాలు ఉంటాయి. పైకి వచ్చి గొప్ప స్విమ్మర్ కావడమా? లేదా మునిగిపోవడమా? సారథిగా తొలి టెస్టు సిరీస్‌లోనే 750o పరుగులు చేయడం కంటే ఆ ఒత్తిడిని తట్టుకొని జట్టును నడిపించిన తీరే నాకు నచ్చింది. అంతకంటే కఠినమైన టెస్టు సిరీస్‌ను తన జీవితంలో ఎదుర్కొని ఉండకపోవచ్చు. సారథిగా పదేళ్లు, 15 ఏళ్లు లేదా రెండేళ్లా అనేది పక్కన పెడితే.. ఇంగ్లాండ్‌తో రెండు నెలలను చాలా చక్కగా హ్యాండిల్ చేశాడు. ఓవల్ టెస్టు తర్వాత అతడితో మాట్లాడుతూ 'నువ్వు కఠినమైన టెస్టులో పాస్ అయ్యావు. ఇక నుంచి అంతా సులువుగానే మారిపోతుంది' అని చెప్పా. ఇంతకుముందు చాలా విమర్శలు ఎదుర్కొని ఉంటాడు. బయట నుంచి వచ్చే మాటలను అస్సలు పట్టించుకోవద్దని చెబుతా. సారథి కాకముందు నుంచే అతడు నిలకడగా పరుగులు చేస్తున్నాడు.




# ప్రైజ్‌మనీ అంటే?

: మూడు రోజులపాటు సాగిన క్లచ్ చెస్ లెజెండ్స్ పోరు ముగిసింది. భారత చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్, రష్యా స్టార్ గ్యారీ కాస్పరోవ్ మధ్య హోరాహోరీగా సాగింది. అయితే, పాయింట్లపరంగా తొలి రెండు రోజులు కాస్పరోవ్‌కు చాలా దూరంగా ఉండిపోయిన ఆనంద్.. మూడో రోజు అద్భుతంగా పుంజుకున్నాడు. కానీ, చివరికి కాస్పరోవ్ విజేతగా నిలిచాడు. మొదటి రెండు రోజులు 8.5 – 3.5తో వెనకబడిన ఆనంద్.. ఆఖరి రోజున అద్భుత విజయాలు నమోదు చేశాడు. కాస్పరోవ్‌తో ర్యాపిడ్ 1 గేమ్‌ను ఆనంద్ డ్రా చేసుకున్నాడు. అయితే, రెండో ర్యాపిడ్ గేమ్‌లో కాస్పరోవ్‌దే విజయం. అయినా పట్టువిడవని ఆనంద్ వరుసగా రెండు బ్లిడ్జ్ గేమ్స్‌లోనూ హవా చూపించాడు. విజయం సాధించి బోనస్ కూడా గెలుచుకున్నాడు. దీంతో ఇద్దరి మధ్య వ్యత్యాసం రెండు పాయింట్లకే చేరింది. చివరికి 13–11 తేడాతో కాస్పరోవ్ విజేతగా అవతరించాడు.

ప్రైజ్‌మనీ ఇలా..

క్లచ్ చెస్ లెజెండ్స్ పోరు మొత్తం ప్రైజ్‌మనీ 1.44 లక్షల డాలర్లు. ఇందులో విజేతగా నిలిచిన వారికి 70వేల డాలర్లు వస్తాయి. రన్నరప్‌గా నిలిచిన ప్లేయర్‌కు 50 వేల డాలర్లు అందుతాయి. అంటే ఇప్పుడు కాస్పరోవ్‌కు 70 వేల డాలర్లు వచ్చాయి. ఇక ఆనంద్ ఖాతాలో 50 వేల డాలర్లు పడ్డాయి.

అయితే, ఇక్కడ బోనస్ కూడా అదనంగా వస్తుంది. తొలి రోజు గేమ్‌లు గెలిస్తే 1000 డాలర్లు, రెండో రోజు గెలిస్తే 2వేల డాలర్లు, మూడో రోజు గెలిస్తే 3 వేల డాలర్లు అదనంగా వస్తాయి. ఈ లెక్కన కాస్పరోవ్‌కు అదనంగా మరో 8 వేల డాలర్లు రాగా.. ఆనంద్‌కు 16వేల డాలర్లు దక్కాయి. దీంతో విజేతగా నిలిచిన కాస్పరోవ్‌కు మొత్తం 78 వేల డాలర్లు, రన్నరప్ ఆనంద్‌కు మొత్తం 66 వేల డాలర్లు అందాయి.

## విండీస్‌తో రెండో టెస్టు..

# సాయి సుదర్శన్ స్టన్నింగ్ క్యాచ్..




దిల్లీ వేదికగా వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టులో భారత ఆటగాడు సాయి సుదర్శన్ సూపర్ క్యాచ్ ) అందుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 518/5 వద్ద డిక్లేర్ చేసింది. అనంతరం మొదటి ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన విండీస్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. రవీంద్ర జడేజా బౌలింగ్‌లో (7.2 ఓవర్)లో జాన్ కాంప్‌బెల్ (10) ఔటయ్యాడు. విండీస్ ఓపెనర్ బలమైన స్లాగ్ స్వీప్ షాట్ ఆడగా.. ఫార్వర్డ్ షార్ట్‌లెగ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న సాయి సుదర్శన్ సూపర్ క్యాచ్ అందుకున్నాడు. బ్యాటర్ షాట్ గట్టిగా కొట్టడంతో అప్రమత్తమైన సుదర్శన్ చేతులను అడ్డుగా పెట్టాడు. అయితే, వేగంగా వచ్చిన బంతి తొలుత అతని చేతికి తాకి హెల్మెట్‌కు తగిలింది. ఈ క్రమంలో బంతి కిందపడిపోతుండగా సాయి ఏ మాత్రం తడబడకుండా బాల్‌ని ఒడిసిపట్టాడు. క్యాచ్ అందుకునే క్రమంలో చేతికి గాయమవడంతో సుదర్శన్ మైదానాన్ని వీడాడు. రెండో రోజు టీ బ్రేక్ సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో విండీస్ 26/1తో నిలిచింది. అథనాజ్ (2బి), త్యాగ్‌నారాయణ్ చందర్‌పాల్ (13బి ) క్రీజులో ఉన్నారు.



# ట్రోఫీ ఇవ్వవా..? మోసిన్ నఖ్వీకి షాక్ ఇచ్చేందుకు బీసీసీఐ బిగ్ ప్లాన్

: ఆసియా కప్ ఫైనల్‌లో పాక్‌పై అద్భుత విజయం సాధించిన భారత్‌కు (ట్రోఫీ ఇవ్వకుండా ఏసీసీ అధ్యక్షుడు మోసిన్ నఖ్వీ చేసిన రాద్ధాంతం గుర్తుండే ఉంటుంది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్‌గా ఉన్న అతడి చేతులమీదుగా ట్రోఫీని తీసుకొనేందుకు భారత్ అంగీకరించలేదు. యూఏఈ లేదా ఇతర సభ్యుల నుంచి తీసుకుంటామని తెలిపింది. అయినా సరే మోసిన్ మొండిపట్టుతో వివాదాస్పదంగా మార్చేశారు. దీనిపై బీసీసీఐ ఇప్పటికే ఐసీసీకి ఫిర్యాదు చేసినట్లు వార్తలు వచ్చాయి. దీంతో భారత జట్టుకు నఖ్వీ క్షమాపణలు చెప్పినా ట్రోఫీ మాత్రం ఇంకా అప్పగించలేదు. బీసీసీఐ లేదా టీమ్‌ఇండియా కెప్టెన్ నేరుగా తన వద్దకే వచ్చి ట్రోఫీని తీసుకోవాలనేది అతడి పన్నాగం. కానీ, అది జరిగేలా లేదు. ఈ క్రమంలో క్రికెట్ వర్గాల్లో మరో వార్త వైరల్‌గా మారింది. అసలు నఖ్వీని అంతర్జాతీయ క్రికెట్ మండలి బోర్డు ఆఫ్ డైరెక్టర్ పదవి నుంచే తొలగించేలా బీసీసీఐ మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఆసియా

కప్ ఏమీ నఖ్వీ వ్యక్తిగత సొత్తు కాదని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా గట్టి కౌంటర్ ఇచ్చారు. అయినా పీసీబీ చీఫ్ మాత్రం వెనక్కి తగ్గలేదు. రాజకీయపరమైన ప్రకటనలు కూడా చేయడం అభిమానులను తీవ్ర ఆగ్రహానికి గురిచేసింది. భారత్ – పాక్ మ్యాచ్‌ల సమయంలో మాత్రం ఆ రెండింటిని వేర్వేరుగా చూడాలని నీతులు చెప్పిన నఖ్వీపై విమర్శలు వచ్చాయి. దీంతో బీసీసీఐ ముమ్మరంగా ఆయనపై చర్యలు తీసుకొనేందుకు రంగం సిద్ధం చేసిందని పీటీఐ చెబుతోంది. "పాక్ క్రికెట్ బోర్డు, నఖ్వీ ముందు ఎలా ప్రవర్తిస్తుందనేది చూడాలి. ట్రోఫీని తనవద్దే ఉంచుకొని.. భారత్‌కు అప్పగించనని చెప్పే హక్కు నఖ్వీకి లేదు. ఆసియా కప్ టోర్నీకి పాక్ అధికారిక ఆతిథ్యం ఇచ్చింది. విజేతగా నిలిచిన టీమ్‌కు ట్రోఫీని ఇవ్వాల్సిందేనని బీసీసీఐ స్పష్టంగా చెప్పింది. నఖ్వీ ధోరణి ఇలాగే కొనసాగితే మాత్రం కఠిన చర్యలకు భారత బోర్డు ఉపక్రమించే అవకాశాలు లేకపోలేదు" అని క్రికెవర్గాలు పేర్కొన్నాయి

నఖ్వీ నుంచి ఆదేశాలు..

"ఇప్పటికీ ఆసియా కప్ ట్రోఫీ ఏసీసీ కార్యాలయంలోనే ఉంది. అక్కడినుంచి కదిలించకూడదని నఖ్వీ నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చాయి. ఎవరికీ అప్పగించకూడదని తన సిబ్బందికి చెప్పారు. తన అనుమతి లేకుండా ప్రెజెంటేషన్ ఇవ్వడానికి లేదు. తాను మాత్రమే స్వయంగా భారత జట్టు సారథికి లేదా బీసీసీఐ ప్రతినిధులకు అప్పగిస్తానని నఖ్వీ చెబుతున్నారు" అని ఏసీసీ వర్గాలు తెలిపాయి.

# నితీశ్ దూకుడు.. గిల్ సంయమనం..




వెస్టిండీస్‌తో రెండో టెస్టులో భారత్ భారీ స్కోరు దిశగా సాగుతోంది. రెండో రోజు లంచ్ బ్రేక్ సమయానికి టీమ్‌ఇండియా 4 వికెట్ల నష్టానికి 427 పరుగులు చేసింది. క్రీజ్‌లో శుభ్‌మన్ గిల్ (75బి), ధ్రువ్ జురెల్ (7బి) ఉన్నారు. విండీస్ బౌలర్లలో వారికన్ 3 వికెట్లు తీశాడు. ఈ సెషన్‌లో భారత్ 26 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 109 పరుగులు చేసింది. ఓవర్‌నైట్ భారత్ 318/2 స్కోరుతో రెండో రోజు ఆటను ప్రారంభించింది.

ఆ లోటును పూరించేలా..

తొలి రోజే భారీ శతకం చేసిన యశస్వి జైస్వాల్ (175) రెండో రోజు కూడా ఇన్నింగ్స్‌ను సాధికారికంగా మొదలుపెట్టాడు. కానీ, దురదృష్టవశాత్తూ మరో నాలుగు పరుగులే చేసి పెవిలియన్‌కు చేరాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో సమన్వయలోపం కారణంగా యశస్వి రనౌట్ అయ్యాడు. ఆ తర్వాత క్రీజ్‌లోకి తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి వచ్చాడు. కాసేపు ఆచితూచి ఆడిన అతడు జోరందుకున్నాడు. స్పిన్నర్లపై ఎదురుదాడి మొదలుపెట్టాడు. కేవలం 54 బంతుల్లోనే 43 పరుగులు రాబట్టాడు. ఇందులో నాలుగు ఫోర్లు, రెండు సిక్స్‌లు ఉన్నాయి. గిల్‌తో కలిసి నాలుగో వికెట్‌కు 91 పరుగులు జోడించాడు. వేగంగా ఆడే క్రమంలో పెవిలియన్‌కు చేరాడు. మరోవైపు క్రీజ్‌లో పాతుకుపోయిన కెప్టెన్ గిల్ యాంకర్ పాత్ర పోషించాడు. రెండో సెషన్‌లో మరో వందకు పైగా పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేసే అవకాశం లేకపోలేదు.

ఐసీసీ వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా గిల్ నిలిచాడు. ఇప్పటి వరకు గిల్ 2,757 పరుగులు చేశాడు. అతడి తర్వాత రిషభ్ పంత్ (2,731), రోహిత్ శర్మ (2,716), విరాట్ కోహ్లి (2,617) ఉన్నారు.

ఒకే క్యాలెండర్ ఇయర్‌లో తన అత్యధిక పరుగుల రికార్డును గిల్ మెరుగుపర్చుకున్నాడు. గతేడాది 22 ఇన్నింగ్స్‌ల్లో 866 పరుగులు చేయగా.. ప్రస్తుత సంవత్సరంలో 14 ఇన్నింగ్స్‌ల్లోనే 912 పరుగులు రాబట్టాడు.

భారత్ తరఫున రనౌట్ అయిన బ్యాటర్ అత్యధిక వ్యక్తిగత స్కోరు 218. పాక్‌పై 2019లో సంజయ్ మంజ్రేకర్ చేశాడు. రాహుల్ ద్రవిడ్ (217) తర్వాత యశస్విదే టాప్. ఈ మ్యాచ్‌లో యశస్వి 175 పరుగులకు ఔటైన సంగతి తెలిసిందే.



# కంగారెందుకు.. మేం చెబుతాముగా?: సీఎస్కే

వచ్చే ఏడాది ఐపీఎల్ ముంగిట మినీ ఆక్షన్ జరగనుంది. ఈలోగా ఓ ఐదుగురు క్రికెటర్లను వదిలేసేందుకు ఫ్రాంచైజీలకు అవకాశం ఉంది. దీంతో ఏ జట్టు ఎవరిని వదిలేస్తుందో క్రికెట్ విశ్లేషకులు అంచనా వేయడం ప్రారంభించారు. అందులోభాగంగా చెన్నై సూపర్ కింగ్స్ జట్టు నుంచి ఐదుగురిని రిలీజ్ చేస్తుందని క్రిక్‌బజ్ రిపోర్ట్ పేర్కొంది. అయితే, దానిపై సీఎస్కే తన సోషల్ మీడియా ఖాతాలో స్పందించింది.

ఆ నివేదిక ప్రకారం.. సామ్ కరన్, దీపక్ హుడా, విజయ్ శంకర్, రాహుల్ త్రిపాఠి, డేవన్ కాన్వేను వదిలేస్తుందని అంచనా వేసింది. ఓవర్సీస్ ప్లేయర్ల జాబితాలో కాన్వే, కరన్ ఉండటంతో అభిమానులు సర్‌ప్రైజ్‌కు గురయ్యారు. ఓపెనర్‌గా కాన్వే చాలా దూకుడుగా ఆడతాడు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో కరన్ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించగలడు. కానీ, గత సీజన్‌లో వీరిద్దరూ తేలిపోవడం మేనేజ్‌మెంట్‌కు రుచించలేదు. అందుకే, పక్కన పెడుతుందని ఐపీఎల్ వర్గాలు అంచనా వేశాయి. దీంతో నేరుగా సీఎస్కేనే స్పందించింది. కాస్త ఘాటుగా కాకుండా.. సరదా మ్యానర్‌తో పోస్టు పెట్టింది. 'ఎవరూ కంగారు పడొద్దు. మేమే అప్‌డేట్ చేస్తాం' అని పేర్కొంది. ఐదుగురిని రిలీజ్ చేయడం వల్ల సీఎస్కే వద్ద భారీ మొత్తమే మిగలనుంది. రవిచంద్రన్ అశ్విన్ ఐపీఎల్‌కూ వీడ్కోలు పలకడంతో అతడి విలువ కూడా మిగలనుంది.

# అప్పుడు చావాలనుకున్నా

%దిల్లీ: తన జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నానని.. ఒక దశలో బలవన్మరణానికి పాల్పడే ప్రయత్నం చేసినట్లు దక్షిణాఫ్రికా బ్యాటర్ తజ్మిన్ బ్రిట్స్ వెల్లడించింది. వన్డే క్రికెట్లో స్థిరమైన ఆటతో రికార్డులు సృష్టిస్తున్న బ్రిట్స్.. తాజాగా మహిళల వన్డే ప్రపంచకప్‌లోనూ న్యూజిలాండ్‌పై సెంచరీ బాదింది. "ఒకప్పుడు నేను జావెలిన్ ప్లేయర్‌ని. 2012 లండన్ ఒలింపిక్స్ అర్హత ప్రమాణాన్ని కూడా అందుకున్నా. అదే సమయంలో ఒక కారు ప్రమాదం నా జీవితాన్ని మార్చేసింది. ఆ ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలై కొద్దిలో ప్రాణాలతో తప్పించుకున్నా. ప్రమాద అనంతర జీవితం నరకంలా అనిపించింది. చాలాసార్లు బలవన్మరణానికి పాల్పడాలని అనుకున్నా. కొన్నిసార్లు ప్రయత్నించా కూడా. అమ్మ మాటలతో నా మనసు మారింది. ఆటల పట్ల ఇష్టం పోలేదు.



# మన్సురాబాద్ లో అడ్డగోలు అక్రమ నిర్మాణాలు

* వసూళ్లే ధ్యేయంగా పెట్టుకున్న స్థానిక లీడర్
* అధికారులు సైతం ఆయన గుప్పిట్లోనే..
* వాల్టా చట్టానికి తూట్లు..
* చోద్యం చూస్తున్న జీహెచ్ఎంసీ, రెవెన్యూ, పర్యావరణ అధికారులు





ఎల్బీనగర్, అక్టోబర్ 12 (భారత శక్తి): అక్రమ నిర్మాణాలకు ఎల్బీనగర్ జోన్ పరిధిలోని మన్సూరాబాద్ డివిజన్ కేరాఫ్ అడ్రస్ గా మారింది. దీనికి కారణం వసూళ్లే ధ్యేయంగా పెట్టుకున్న స్థానిక కార్పొరేటర్ అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆయన కనుసన్నలలోనే అక్రమ నిర్మాణాల జోరు సాగుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. అక్రమ నిర్మాణదారుల నుండీ అడ్డగోలుగా వసూళ్లు చేస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులను సైతం తన గుప్పిట్లో పెట్టుకున్నట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. ప్రతి చిన్న విషయానికి చిలువలు పలువలు చేస్తూ,మీడియాలో రాయించుకునే సదురు కార్పొరేటర్ డివిజన్ పరిధిలో ఎన్ని అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా, ఎందుకు పట్టించుకోవడం లేదనే అనుమానాలు కలుగుతున్నాయి. దీని వెనక ఆయన వసూళ్ల పర్వం ఉందని పలువురు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.

**గల్లీ కో.. పీఏ నియామకం..!**

సదురు లీడర్ కి డివిజన్ పరిధిలో ఎక్కడ అక్రమ నిర్మాణం జరిగినా వసూలు చేసేందుకు కొంత మంది పీ.ఏ లను పెట్టుకున్నట్లు డివిజన్ ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రతిరోజు ఒక్కో పీఏ గల్లి గల్లి తిరుగుతూ,అక్రమ నిర్మాణదారుల సమాచారం స్థానిక లీడర్ కి అందజేయడం వారి విధి. సదరు అక్రమ నిర్మాణదారుడు వినకపోతే అతనిపై టౌన్ ప్లానింగ్ అధికారులతో ఒత్తిడి చేయించి మరీ వసూళ్లకు పాల్పడుతున్నట్లు చర్చ జరుగుతుంది. ఈ పీఏల పని డివిజన్ పరిధిలో జరిగే అక్రమ నిర్మాణాలను గుర్తించడం.. వాళ్ల నుంచి మామూళ్లు వసూళ్లు చేయడమే పనిగా పెట్టుకున్నట్లు డివిజన్ పరిధిలో చర్చ జరుగుతుంది.


**వాల్టా చట్టానికి తూట్లు..**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా వాల్టా చట్టం అమల్లో ఉంది. చెట్లను నరకడం నేరం. కానీ మన్సురాబాద్ డివిజన్ పరిధిలో స్థానిక లీడర్ అండతో చట్టాన్ని ఉల్లంఘిస్తూ అడ్డగోలుగా చెట్లను నరికి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఎందుకు..? దీని వెనక మతలబేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు..? వారిపై కేసులు నమోదు చేసి పర్యావరణాన్ని పరిరక్షించాలని పర్యావరణవేత్తలు డిమాండ్ చేస్తున్నారు.

*** అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు..?**

మన్సురాబాద్ డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు అనుమతులు లేని షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నా జీహెచ్ఎంసీ సర్కిల్ కమిషనర్ గాని.. టౌన్ ప్లాన్ అధికారులు కానీ.. చూసి చూడనట్లు వ్యవహరించడం వెనుక ఆంతర్యం ఏమిటో..? టౌన్ ప్లానింగ్ అధికారులను స్థానిక కార్పొరేటర్ తన గుప్పెట్లో పెట్టుకున్నట్లు చర్చ జరుగుతుంది. అధికారులకు చెల్లించాల్సిన వాటా చెల్లించి, స్థానిక నేత అక్రమ నిర్మాణాలకు వంత పాడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అందుకే అధికారులు అక్రమ నిర్మాణాల జోలికి వెళ్లడం లేదనే చర్చ జరుగుతుంది. ఒకవేళ అది నిజం కాకపోతే వెంటనే అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేయాలని పలువురు స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఈ నెల 14 న న్యాయ విద్యా కాలేజీలో స్పాట్ అడ్మిషన్లు



ఎల్బీనగర్, అక్టోబర్ 12 (భారత శక్తి): సరూర్ నగర్ చైతన్యపురిలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ న్యాయ కళాశాలలో ఈ నెల 1 4న న్యాయ విద్యా కాలేజీలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎం.మానస ఒక ప్రకటనలో తెలిపారు. లాసెట్ 2025 లో అర్హత సాధించిన అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈనెల 14 న మంగళవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కళాశాలలో జరిగే స్పాట్ అడ్మిషన్లకు హాజరు కావాలని ఆమె సూచించారు. పూర్తి వివరాలకు 9603617134 మొబైల్ నంబర్ లో సంప్రదించాలని ఆమె కోరారు. మొత్తం 38 సీట్లకు ఎంపిక నిర్వహిస్తామని వారు తెలిపారు.


## సరూర్ నగర్ సర్కిల్ సిఐటియు నూతన కన్వీనర్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



ఎల్బీనగర్, అక్టోబర్ 12 (భారత శక్తి): సరూర్ నగర్ సర్కిల్ సిఐటియు కమిటీ జనరల్ బాడీ సమావేశం కామ్రేడ్ కే రాములు అధ్యక్షతన చైతన్యపురి డివిజన్లోని కామ్రేడ్ బోడపూడి వెంకటేశ్వర స్మారక కేంద్రం దిల్ సుఖ్ నగర్ సిఐటియు కార్యాలయంలో శనివారం జనరల్ బాడీ సమావేశం జరిగింది .ఈ సమావేశానికి రంగారెడ్డి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎం చంద్రమోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాలకవర్గాలు అనుసరిస్తున్న ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలు సంఘటితగా ప్రతిఘటించాలని వారు పిలుపునిచ్చినారు. కార్మిక వర్గ ఐక్యతతోనే విజయం సాధిస్తామని, దీనికి సరూర్ నగర్ సర్కిల్ ప్రాంతంలో ఉన్న అన్ని రంగాల కార్మికులు ఏకమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక చట్టాలను కార్మికులకు అనుకూలంగా లేదు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వము కార్మికుల 8 గంటల పని విధానాన్ని 12 గంటలుగా పని చేయాలని జీవోను తీసుకొచ్చింది. ఈ జీవోకు వ్యతిరేకంగా కార్మికులమందరం కలిసి 8 గంటల పని విధానం కొనసాగించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. రాబోయే మూడు సంవత్సర పరిధిలో ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా పనిచేస్తే కార్మిక వర్గం ఏకం అయ్యి ప్రభుత్వాన్ని కూల గొట్టి విధంగా కార్మిక వర్గం ప్రభుత్వాలు వ్యతిరేకంగా పనిచేస్తుందన్నారు.దీనికి అనుగుణంగా కార్మిక వర్గం సంఘటితంగా పోరాడవలసిన అవసరం ఉందని కోరారు. ఎనిమిది రంగాల నుండి కార్మికులను తీసుకోవడం జరిగింది. తదుపరి అనంతరం నూతన కన్వీనర్ కమిటీ ఎనిమిది రంగాల నుండి 28 మందితో ఎన్నుకోబడింది. సరూర్ నగర్ సర్కిల్ సిఐటియు కన్వీనర్ గా మల్లెపాక వీరయ్య ,సర్కిల్ కమిటీ సభ్యులుగా గోకుమల్ల చైతన్య, కే రాములు, ఎండి లతీఫ్, ఎల్ శంకర్, కె చంద్రయ్య, బట్టు పరశురాములు, ఈ యేసు, కే యాదయ్య, సిహెచ్ శోభన్ బాబు, పి పోలయ్య, కే కృష్ణ ,డి యాదయ్య ,నవనీత ,బి ఆనంద్, టి తిప్పన్న, డి విటల్, రాములు, చక్రి నాయక్, సిహెచ్ యాదగిరి, డి మల్లేష్, ఎస్ సాయిరాం, పి శ్రీను, పి మల్లేష్, ఎండి సలీం, బాబన్న, మల్లేష్, పి శ్రీను, ఈ జనరల్ బాడీ సమావేశంలో సరూర్ నగర్ సర్కిల్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



## బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న భారాస ప్రముఖ నాయకులు



ఎల్బీనగర్, అక్టోబర్ 12 (భారత శక్తి): హయత్ నగర్ డివిజన్ పరిధిలోని దసరా గుడి ప్రాంగణంలో జరుగుతున్న బొడ్రాయి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ఆదివారం జరిగిన విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా బొడ్రాయి కార్యక్రమం విజయవంతం చేసినందుకు మా యొక్క శుభాశీస్సులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి,కొప్పుల విఠల్ రెడ్డి,జిట్టా రాజశేఖర్ రెడ్డి,సాగర్ రెడ్డి సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్,మల్లీశ్వరి రెడ్డి,జక్కిడి రఘువీర్ రెడ్డి, స్కైలాబ్,పారంద రమేష్, సాయి,చంటి బొడ్రాయి ఉత్సవ సమితి కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ విద్యార్థి గృహ అధ్యక్షులు మార్గం రాజేష్ కు గోల్డెన్ నంది అవార్డు




ఎల్బీనగర్, అక్టోబర్ 12 (భారత శక్తి): మక్ష్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో సమాజంలో వివిధ రంగాలలో సేవలు అందించిన దక్షిణ భారత వివిధ రాష్ట్రాల ప్రముఖులకు అవార్డులు అందచేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఎల్బీ నగర్ లోని అనాథ విద్యార్థి గృహ అధ్యక్షులు మార్గం రాజేష్ కు గోల్డెన్ నంది అవార్డును అందచేశారు.ఈ సందర్భంగా మక్ష్ గ్లోబల్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దినేష్ చెరిపల్లి మాట్లాడుతూ, అనాథ విద్యార్థులను అక్కున చేర్చుకొని, వారికి అమ్మలా నాన్నలా అన్నితానై, ఉచిత భోజన, వసతి, అన్ని విద్యా సౌకర్యాలు కల్పించి వారికి ప్రైవేట్ పాఠశాలలలో, కళాశాలల్లో ఉచిత ప్రవేశాలు కల్పించి, బంగారు భవిష్యత్తుకు అహర్నిశలు కృషి చేస్తున్న అనాథ విద్యార్థి గృహ అధ్యక్షులు మార్గం రాజేష్ ను గోల్డెన్ నంది అవార్డుకు ఎంపిక చేశామని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్,తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ నల్ల బాలు,ప్రముఖ ఎంటర్ ప్రెన్యూఆర్ భవానీ, తెలంగాణ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డా.రియాజ్, మాజీ అసెంబ్లీ స్పీకర్ మధుసూదన చారి, తెలంగాణ ఉద్యమ నేత కోల జనార్దన్ హాజరైనారు.

## శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి ఆలయంలో కార్తీక మాస పూజలు



ఎల్బీనగర్, అక్టోబర్ 12 (భారత శక్తి): గడ్డి అన్నవర క్షేత్రం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంలో కార్తీక మాసము సందర్భంగా తేది అక్టోబర్ 22 నుండి నవంబర్ 20వరకు సామూహిక స్వామి వారి వ్రతములు జరుగును, ₹1500/ఉదయం 7గం.కు 10గం. గర్భఆలయము దగ్గర మరియు ₹.800/ ఉదయం 8గం. హలులో అలాగే కార్తీక పౌర్ణమి రోజున ఉదయం 6గం. నుంచి బ్యాచ్ లు కలవు. కావున ప్రతి ఒక్కరు స్వామి వారి వ్రతములు చేసుకునే అవకాశము ముందుగా మీకు కల్పిస్తున్నాము. పౌర్ణమి, ఏకాదశి రోజున వ్రతము చేసుకునే వారికీ అన్నప్రసాదము ఏర్పాటు చేస్తున్నాము. అన్నదానము చేయించాలనుకునే వారు దేవాలయ కార్యాలయంలో సంప్రదించండీ. కార్తీక మాస కరపత్రికను దేవాలయ చైర్మన్ దేవరం లింగారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి వక్కలంక శ్రీనివాస రావు, సంయుక్త కార్యదర్శి భాషపాక సంతోష్, సలహాదారులు వూర నరసింహ గుప్త, మాజీ చైర్మన్ వసంత్ మనోహర్, కుమారస్వామిలు పాల్గొన్నారు.

## డల్లాస్ కాల్పులలో చనిపోయిన పోలే చంద్రశేఖర్ కు నివాళులు అర్పించిన రాష్ట మంత్రులు



ఎల్బీనగర్, అక్టోబర్ 12(భారత శక్తి): అమెరికా డల్లాస్ నందు ఉన్నత చదువుల నిమిత్తం రెండు సంవత్సరాల క్రితం ఎల్బీనగర్ నియోజకవర్గం బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్న పోలే చంద్రశేఖర్ వెళ్ళడం జరిగింది. ఈ నెల 3 వ తేదీన గుర్తు తెలియని దుండగులు జరిపిన కాల్పుల్లో చంద్రశేఖర్ దుర్మరణం చెందిన విషయం తెలిసిందే.శనివారం తెల్లవారుజామున చంద్రశేఖర్ మృతదేహం టీచర్స్ కాలనీలోని వారి నివాసానికి చేరుకోగా తెలంగాణా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, యస్సీ, ఎస్టీ మైనారిటీల సంక్షేమ శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వారి నివాసానికి వెళ్లి చంద్రశేఖర్ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించారు.తదుపరి వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందజేస్తామని వారి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నివాళులు అర్పించిన వారిలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డి,ముద్దగౌని రామ్మోహన్ గౌడ్,దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, రాగుల వెంకటేశ్వర రెడ్డి, శ్రీమతి ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న,జక్కిడి శివ చరణ్ రెడ్డి, డా. కొండోజు శ్రీనివాస్ చారి, మేరుగు రమేష్ రెడ్డి, దెంది శశిధర్ రెడ్డి, గణేష్ రెడ్డి, పన్యాల జైపాల్ రెడ్డి, వెంకట్ రామిరెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి,టీచర్స్ కాలనీ ఫేజ్ 2 అధ్యక్షులు శివ ముదిరాజ్ ,సంజీవ యాదవ్, విష్ణు వర్ధన్ రెడ్డి, శివ కుమార్, సరస్వతి, మధు, ప్రవీణ్, ప్రకాష్ తదితరులున్నారు.

# విశాఖలో స్మృతి మంధన సరికొత్త వరల్డ్ రికార్డ్



విశాఖపట్నం, అక్టోబర్ 12 (భారత శక్తి): భారత మహిళల క్రికెట్ జట్టు స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన వన్డే ఫార్మాట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించింది. మహిళల వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా 5,000 పరుగుల మైలురాయిని అందుకున్న క్రీడాకారిణిగా ప్రపంచ రికార్డు నెలకొల్పింది. విశాఖపట్నంలోని ఏసీఏవీడీసీఏ స్టేడియం వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న ప్రపంచకప్ మ్యాచ్‌లో ఆదివారం ఆమె ఈ అరుదైన ఘనతను సాధించింది. ఈ మ్యాచ్‌కు ముందు 5 వేల పరుగుల మార్కుకు చేరువలో ఉన్న మంధన, తన 112వ వన్డే ఇన్నింగ్స్‌లో ఈ రికార్డును అందుకుంది. నేటి మ్యాచ్ లో ఆస్ట్రేలియా బౌలర్ కిమ్ గార్త్ వేసిన 21వ ఓవర్‌లో అద్భుతమైన సిక్సర్ బాది ఆమె ఈ మైలురాయిని పూర్తి చేసుకోవడం విశేషం. దీంతో, వెస్టిండీస్ క్రీడాకారిణి స్టెఫానీ టేలర్ పేరిట ఉన్న రికార్డు బద్దలైంది. టేలర్ 129 మ్యాచ్‌లలో ఈ ఘనత సాధించగా, మంధన కేవలం 112 మ్యాచ్‌లలోనే ఈ ఘనత సాధించింది. ఈ జాబితాలో సుజీ బేట్స్ (136), మిథాలీ రాజ్ (144), చార్లెట్ ఎడ్వర్డ్స్ (156) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఈ మ్యాచ్‌లో అద్భుతంగా ఆడిన మంధన, కేవలం 66 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 80 పరుగులు చేసి సోఫీ మోలినెక్స్ బౌలింగ్‌లో అవుటైంది. ఈ ప్రపంచకప్‌లో తొలి మూడు మ్యాచ్‌లలో కేవలం 54 పరుగులే చేసి నిరాశపరిచినప్పటికీ, ఈ ఇన్నింగ్స్‌తో ఆమె తిరిగి ఫామ్‌లోకి వచ్చింది. ఈ క్యాలెండర్ ఇయర్‌లో ఇప్పటికే 974 పరుగులు చేసి అత్యధిక పరుగులు సాధించిన క్రీడాకారిణిగా నిలిచిన మంధన, ప్రపంచకప్‌కు ముందు ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లో కూడా రెండు సెంచరీలతో రాణించిన విషయం తెలిసిందే.

## వైసీపీ నేతలపై బాలకృష్ణ ఫైర్... అధికారం కోసమే కొత్త నాటకాలు!

హిందూపురం, అక్టోబర్ 12 (భారత శక్తి): వైసీపీ నేతలు మళ్లీ అధికారంలోకి రావాలనే ఆశతో పనికిమాలిన ప్రసంగాలు చేస్తున్నారని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తీవ్రస్థాయిలో విమర్శించారు. గడిచిన ఐదేళ్లలో ఏమాత్రం అభివృద్ధి చేయని వారు, ఇప్పుడు కొత్తగా పీపీపీ మోడల్ పై నాటకాలు ఆడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా చిలమత్తూరు మండలం తుమ్మలకుంట గ్రామంలో పర్యటించిన ఆయన, అర్హులైన వారికి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో బాలకృష్ణ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో హిందూపురం నియోజకవర్గం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. "వైసీపీ నేతలు కేవలం అధికారంపై యావతోనే ఉన్నారు. అప్పట్లో వైద్య కళాశాలల అభివృద్ధికి వారు చేసిందేమీ లేదు. ఇప్పుడు మాత్రం అధికారంలోకి రావాలనే ఉబలాటంతో ఏవేవో ఊహించుకుంటూ మాట్లాడుతున్నారు" అని బాలకృష్ణ ఘాటుగా వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభివృద్ధిని, ముఖ్యంగా వైద్య విద్యా సంస్థలను వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసిందని ఆయన ఆరోపించారు. తన లక్ష్యం హిందూపురం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడమేనని బాలకృష్ణ స్పష్టం చేశారు. ఆ దిశగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముందు గ్రామానికి చేరుకున్న బాలకృష్ణకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. ఈ పర్యటనలో పలువురు స్థానిక టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## నల్గొండలో గోదావరి నీళ్లు ప్రవహిస్తున్నాయంటే ఆయన వల్లే

హైదరాబాద్, అక్టోబర్ 12 (భారత శక్తి): తెలంగాణ దివంగత మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరుదైన గౌరవం ప్రకటించారు. ఆయన సేవలను చిరస్థాయిగా నిలిపేలా ఎస్సారెస్పీ 2 ప్రాజెక్టుకు 'రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రాజెక్టు'గా నామకరణం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు రానున్న 24 గంటల్లోనే అధికారికంగా జీవో (ప్రభుత్వ ఉత్తర్వు) జారీ చేస్తామని స్పష్టం చేశారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో ఆదివారం నిర్వహించిన రాంరెడ్డి దామోదర్ రెడ్డి స్మారక సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నల్గొండ గడ్డపై గోదావరి నీళ్లు ప్రవహిస్తున్నాయంటే అది కేవలం దామన్న ధైర్యం, పట్టుదల వల్లే సాధ్యమైంది. ఆయన ఒత్తిడితోనే నాటి ప్రభుత్వం ఎస్సారెస్పీ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లింది" అని గుర్తుచేశారు. తుంగతుర్తి ప్రజల అభివృద్ధి కోసం ఆర్‌డీఆర్ నిస్వార్థంగా పనిచేశారని సీఎం కొనియాడారు. దామోదర్ రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ, అధిష్ఠానం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని సీఎం భరోసా ఇచ్చారు. ఆయన మృతి పట్ల కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారని తెలిపారు. సోనియా గాంధీ స్వయంగా ఆయన కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారని వెల్లడించారు. ఎస్సారెస్పీ 2 ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంత రైతుల సాగునీటి కష్టాలు తీరతాయని, ఇది దామోదర్ రెడ్డి ఆశయాలకు దక్కే నిజమైన నివాళి అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే బుల్డోజర్లు వస్తాయి: రేవంత్ సర్కారుపై కేటీఆర్ ఫైర్

హైదరాబాద్, అక్టోబర్ 12 (భారత శక్తి): జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల వేడి రాజుకుంటున్న వేళ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి చిహ్నమైన 'కారు' గుర్తుకు ఓటేస్తారో, లేక విధ్వంసానికి ప్రతీకగా మారిన 'బుల్డోజర్'ను ఎంచుకుంటారో తేల్చుకోవాలని సూటిగా ప్రశ్నించారు. ఈ ఉప ఎన్నిక ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గట్టి గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో షేక్‌పేట్ డివిజన్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు చెర్క మహేశ్ తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

### పేదల ఇళ్లపై బుల్డోజర్ల దాడి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో హైదరాబాద్‌లోని పేదల ఇళ్లపై బుల్డోజర్లు నడుపుతున్నారని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. కోర్టు ఉత్తర్వులు, చట్టబద్ధమైన పత్రాలు ఉన్నప్పటికీ, వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా గరీబుల నివాసాలను కూల్చివేస్తున్నారని ధ్వజమెత్తారు. "కాంగ్రెస్‌కు ఓటేస్తే అభివృద్ధి జరగదు, బుల్డోజర్లు మాత్రమే వస్తాయి. ప్రజలు ఈ విషయాన్ని స్పష్టంగా గ్రహించాలి" అని ఆయన హెచ్చరించారు. రెండు సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పెట్టలేదని, ఒక్క ఇల్లు కూడా కట్టలేదని విమర్శించారు. అభివృద్ధిని గాలికి వదిలేసి, రాష్ట్రాన్ని రూ. 2.80 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపించారు.

### హామీలన్నీ మోసమే...!

ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను దారుణంగా మోసం చేసిందని కేటీఆర్ మండిపడ్డారు. నెలకు రూ. 4 వేల పెన్షన్ వంటి హామీలు అమలు కావాలంటే, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడించడమే మార్గమని అన్నారు. "ఈ ఎన్నికలో అధికార పార్టీ ఓడిపోతేనే వారికి భయం పుట్టి హామీలను అమలు చేస్తారు. ఒకవేళ పొరపాటున గెలిపిస్తే, మనం ఎన్ని మోసాలు చేసినా ప్రజలు ఏమీ చేయలేరనే ధీమాతో ఉంటారు" అని వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్లు, అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ పదవి, ముస్లింలకు ఖబరస్థాన్ స్థలం వంటి విషయాల్లోనూ కాంగ్రెస్ మోసపూరితంగా వ్యవహరించిందని దుయ్యబట్టారు. "ప్రజలను తెలిసి తెలిసి మోసం చేయడమే రేవంత్ రెడ్డి నైజం. గతంలో 'మోసం చేసే వాళ్లనే ప్రజలు నమ్ముతారు' అని ఆయనే స్వయంగా చెప్పారు" అని కేటీఆర్ గుర్తుచేశారు.

### బీజేపీపైనా విమర్శలు

ఈ సందర్భంగా బీజేపీపైనా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. బీజేపీ తెలంగాణ రాష్ట్రానికి ఏమాత్రం పనికిరాని పార్టీ అని, కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేయడం అంటే ఆ ఓటును మోరీలో వేసినట్లేనని ఆయన ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఓటుకు రూ. 10,000 పంచి గెలవాలని చూస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ నగరం తిరిగి అభివృద్ధి పథంలో పయనించాలంటే కేసీఆర్ నాయకత్వం మళ్లీ రావాలని, అందుకు జూబ్లీహిల్స్ నుంచే నాంది పలకాలని పార్టీ శ్రేణులకు, ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. రెండేళ్లుగా కేసీఆర్‌ను తిట్టడం మినహా రేవంత్ రెడ్డి ప్రజలకు చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు.


## భారత్‌తో దోస్తీ.. ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ కన్నెర్ర

ఢిల్లీ, అక్టోబర్ 12 (భారత శక్తి): భారత్‌తో స్నేహాన్ని బలపరుచుకుంటున్న ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇటీవల న్యూఢిల్లీలో వెలువడిన భారత్ ఆఫ్ఘనిస్థాన్ సంయుక్త ప్రకటనపై తీవ్ర అభ్యంతరం తెలుపుతూ, ఇస్లామాబాద్‌లోని ఆఫ్ఘన్ రాయబారికి సమన్లు జారీ చేసింది. ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తఖీ ప్రస్తుతం భారత్‌లో ఆరు రోజుల పర్యటనలో ఉన్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. పాకిస్థాన్ విదేశాంగ శాఖ అదనపు కార్యదర్శి (పశ్చిమాసియా, ఆఫ్ఘనిస్థాన్), ఆఫ్ఘన్ రాయబారితో సమావేశమై తమ దేశం తీవ్ర ఆందోళనలను తెలియజేశారు. ముఖ్యంగా, అక్టోబర్ 10న విడుదలైన ఉమ్మడి ప్రకటనలో జమ్మూకశ్మీర్‌పై చేసిన ప్రస్తావనను పాకిస్థాన్ తీవ్రంగా వ్యతిరేకించింది. "జమ్మూకశ్మీర్‌ను భారత్‌లో భాగంగా పేర్కొనడం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలకు స్పష్టమైన ఉల్లంఘన" అని పాక్ విదేశాంగ శాఖ తన అధికారిక ప్రకటనలో స్పష్టం చేసింది. ఏప్రిల్‌లో జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని ఆఫ్ఘనిస్థాన్ తీవ్రంగా ఖండించిందని, భారత ప్రభుత్వానికి, ప్రజలకు సంఘీభావం ప్రకటించిందని ఆ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. అంతేకాకుండా, పొరుగు దేశాల నుంచి వెలువడుతున్న అన్ని రకాల ఉగ్రవాద చర్యలను ఇరు దేశాలు ముక్తకంఠంతో ఖండించాయి. ఇదే సమయంలో, తన భారత పర్యటనలో ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రి ముత్తఖీ "ఉగ్రవాదం పాకిస్థాన్ అంతర్గత సమస్య" అని చేసిన వ్యాఖ్యలను కూడా పాకిస్థాన్ తోసిపుచ్చింది. ఉగ్రవాదాన్ని నియంత్రించడంలో బాధ్యతను తమపైకి నెట్టడం ద్వారా ఆఫ్ఘన్ తాత్కాలిక ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పించుకోలేదని పాక్ విదేశాంగ శాఖ పేర్కొంది. గత నాలుగు దశాబ్దాలుగా సుమారు 40 లక్షల మంది ఆఫ్ఘన్ శరణార్థులకు తమ దేశం ఆశ్రయం కల్పించిందని పాకిస్థాన్ గుర్తుచేసింది. ప్రస్తుతం ఆఫ్ఘనిస్థాన్‌లో శాంతి నెలకొంటున్నందున, పాకిస్థాన్‌లో అనధికారికంగా నివసిస్తున్న ఆఫ్ఘన్లు తమ స్వదేశానికి తిరిగి వెళ్లాలని ఆశిస్తున్నట్లు తెలిపింది. తమ భూభాగంలో నివసిస్తున్న విదేశీ పౌరులను నియంత్రించే హక్కు ప్రతి దేశానికీ ఉంటుందని పాక్ స్పష్టం చేసింది. ఇస్లామిక్ సౌభ్రాతృత్వం, మంచి పొరుగు సంబంధాల స్ఫూర్తితో ఆఫ్ఘన్ పౌరులకు మెడికల్, స్టూడెంట్ వీసాలను జారీ చేస్తూనే ఉన్నామని వివరించింది. ఆఫ్ఘనిస్థాన్ శాంతియుతంగా, స్థిరంగా, అభివృద్ధి పథంలో పయనించాలని పాకిస్థాన్ కోరుకుంటుందని, ఇరు దేశాల మధ్య వాణిజ్యం, ఆర్థిక సహకారాన్ని పెంపొందించే ప్రయత్నాలకు మద్దతు కొనసాగిస్తామని పాక్ విదేశాంగ శాఖ తన ప్రకటనలో ముగించింది.

## 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం జేఏసీ ఏర్పాటు

హైదరాబాద్, అక్టోబర్ 12 (భారత శక్తి): తెలంగాణలో వెనుకబడిన తరగతుల (బీసీ) హక్కుల సాధన ఉద్యమం కొత్త రూపు సంతరించుకుంది. రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లను సాధించడమే ఏకైక లక్ష్యంగా బీసీ సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చి 'తెలంగాణ బీసీ జేఏసీ' (జాయింట్ యాక్షన్ కమిటీ)ని ఏర్పాటు చేశాయి. ఈ ఐక్య కార్యాచరణ కమిటీకి చైర్మన్‌గా సీనియర్ నేత ఆర్. కృష్ణయ్య, వైస్ చైర్మన్‌గా వీజీ నారగోని ఏకగ్రీవంగా నియమితులయ్యారు. వీరితో పాటు మరో ఆరుగురు కీలక సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన ఈ సమావేశంలో జేఏసీ చైర్మన్ ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ, బీసీల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయనున్నట్లు ప్రకటించారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లపై కోర్టు ఏ కారణంతో స్టే ఇచ్చిందో స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రకటన వెలువడ్డాక స్టే ఇవ్వడం సరికాదని అభిప్రాయపడ్డారు. బీసీలకు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా ఈ నెల 18న రాష్ట్రవ్యాప్త బంద్‌కు ఆయన పిలుపునిచ్చారు. "గత 76 ఏళ్లుగా బీసీలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. ఇప్పుడు దానికి అవమానం కూడా తోడైంది. మా హక్కుల కోసం చట్టసభల్లో బిల్లు ప్రవేశపెట్టే వరకు ఈ ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదు" అని ఆర్. కృష్ణయ్య స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉద్యమం బలంగా జరిగితే కేంద్ర ప్రభుత్వంపై కూడా ఒత్తిడి పెరుగుతుందని ఆయన అన్నారు. బీసీ సమాజం ఐక్యంగా నిలబడి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## నకిలీ మద్యం నిగ్గు తేల్చేందుకు 'సిట్' ప్రకటించిన సీఎం



అమరావతి, అక్టోబర్ 12 (భారత శక్తి): రాష్ట్రంలో తీవ్ర కలకలం సృష్టిస్తున్న ములకలచెరువు నకిలీ మద్యం వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. ఈ కేసును సమగ్రంగా దర్యాప్తు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. సీనియర్ ఐపీఎస్ అధికారి, ఏలూరు రేంజి ఐజీ జీవీజీ అశోక్ కుమార్ ఈ బృందానికి నేతృత్వం వహిస్తారని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈరోజు మీడియా సమావేశంలో నకిలీ మద్యాన్ని గుర్తించేందుకు రూపొందించిన ఒక ప్రత్యేక యాప్‌ను ఆవిష్కరించిన అనంతరం చంద్రబాబు ఈ కీలక ప్రకటన చేశారు. సిట్ సభ్యులుగా ఐపీఎస్ అధికారులు రాహుల్ దేవ్ శర్మ (ఎక్సైజ్ శాఖ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టర్), కె. చక్రవర్తి (సీఐడీ ఎస్పీ), మల్లికా గార్గ్ (ఆర్టీజీఎస్)లను నియమించినట్లు తెలిపారు. వీరితో పాటు ఎక్సైజ్ శాఖ నుంచి ఈ అంశంపై పూర్తి అవగాహన ఉన్న ఒక నిపుణుడిని కూడా బృందంలో చేర్చుతామని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కొన్ని సంచలన వ్యాఖ్యలు చేశారు. నకిలీ మద్యం కేసులో దిగ్భ్రాంతికి గురిచేసే నిజాలు ఉన్నాయని, వాటిని త్వరలోనే బయటపెడతామని అన్నారు. "ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారు ఆఫ్రికాలో నేర్చుకుని ఇక్కడ అమలు చేస్తున్నారు" అని చంద్రబాబు ఆరోపించారు. ఈ వ్యవహారం వెనుక ఉన్న సూత్రధారులను, వారి కార్యకలాపాలను పూర్తిగా వెలికితీసేందుకే సిట్ దర్యాప్తుకు ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు.

## రైతు ఆదాయ పెంపుకై కిసాన్ గ్రామీణ మేళా

* కిషన్ జాగరణ్ అధ్యకులు పోల్సాని




కరీంనగర్, అక్టోబర్ 12(భారత శక్తి) : రైతుల ఆదాయం, ప్రయోజనాల పెంపుకోసం వచ్చే నెల డిసెంబర్ 1, 2, 3 తేదీలలో కిసాన్ గ్రామీణ మేళా నిర్వహిస్తున్నామని కిసాన్ జాగరణ్ అధ్యక్షులు, రైతు నాయకులు పి సుగుణాకర్ రావు అన్నారు. ఆదివారం నగరంలోని చైతన్యపురిలోగల తన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2022, 2023లో రెండు పర్యాయాలు కరీంనగర్ లో రైతు అభివృద్ధి, ఆదాయం పెరుగాలనే ఉద్దేశ్యంతో కిసాన్ గ్రామీణ మేలాలు నిర్వహించామని చెప్పారు. కిసాన్ గ్రామీణ మేళాలో వినూత్న పద్ధతులతో ఆధునిక, శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధితో కూడిన పరికరాలను రైతు వద్దకు చేర్చి వారిలో మార్పు తీసుకువస్తామని తెలిపారు. తెలంగాణలోనే అధిక సంఖ్యలో ప్రజలు సందర్శించిన వ్యవసాయ ప్రదర్శనలుగా గుర్తించబడిందన్నారు. రైతు పంటల అధిక ఉత్పత్తిని పెంచేల, రైతులు తమ పంటలను అధిక ధరలకు అమ్ముకునే అవగాహన, పంట మార్పిడితో వచ్చే లాభాలు, డ్రోన్స్, రోబోట్స్ లాంటి కొత్త పరికరాల వినియోగం, డైరీ, గొర్రెల పెంపకం, ఫామ్ ఆయిల్, కూరగాయలు, పండ్ల తోటలతో లాభాలు గడించడం లాంటి అనేక విషయాలపై రైతులను చైతన్య పరిచాలనే లక్ష్యంగా కిసాన్ జాగరణ్, నవనిర్మాణ ఫౌండేషన్ సంయుక్తంగా కిసాన్ గ్రామీణ మేలను నిర్వహిస్తున్నామనీ స్పష్టం చేశారు. కేంద్ర ,రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు అధికారులు భాగస్వామ్యులుగా చేసే కేంద్ర, రాష్ట్ర పథకాలు రైతులకు చేర్చే విధంగా ఈ మేళా ఉంటుందని తెలియజేశారు. రైతులకు కావలసిన మిషనరీ పనిముట్లు, విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు హోల్ సేల్ ధరలకే అమ్ముటకు కొన్ని కంపెనీలు ప్రకటించయనీ తెలిపారు. రైతులకు విషయ అవగాహనతో పాటు తక్కువ ధరకే వ్యవసాయ ఇన్పుట్స్ లభించనున్నాయని వివరించారు. నవనిర్మాణ ఫౌండేషన్ అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ రైతులకు, గ్రామీణ ప్రజలకు లాభం చేకూర్చే విధంగా కిసాన్ గ్రామీణ మేల ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరేక్కడ ఇలాంటి వ్యవసాయ ప్రదర్శన ఉండదని గుర్తుచేశారు. ఈ సమావేశంలో నవనిర్మాణ ఫౌండేషన్ సభ్యులు సాయి జ్యోతి, గంప జగన్, దుర్గం మారుతి, జెడి భగవాన్, తాడూరి బ్రహ్మం, కూరగాయల తిరుపతి, మిరియాల్కర్ ఆనంద్, నగునూరి లక్ష్మణ్, నరసింహారెడ్డి, సత్యనారాయణ రావు, కుమార్, బ్రిడ్జ్ మోహన్ రాథోడ్, భాష బోయిన ప్రదీప్ పాల్గొన్నారు.

# ఉత్తుత్తి సవాల్.. ప్రయోజనం నిల్..

- బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ సీఎం సవాల్..
- ఇది మోసం చేసే ప్రయత్నమే అంటున్న విపక్షాలు..
- న్యాయపరంగా ఎన్నెన్నో పరిమితులున్నాయి..
- రాజకీయ వర్గాల్లో దుమారం రేపుతున్న ముఖ్యమంత్రి నిర్ణయం..
- వివిధ అభిప్రాయాలు వెలిబుచ్చుతున్న మేధావులు..
- సుప్రీంకి వెళ్లినా ఎలాంటి లాభం లేదంటున్న జేడీ..
- పాత పద్దతిలో ఎన్నికలు జరపడమే మేలంటున్న విశ్లేషకులు..
- ఎక్కువ జాప్యం చేస్తే గ్రామాలు కుంటుపడతాయని హెచ్చరిక..
- కోర్టులో విఫలం అయితే.. కాంగ్రెస్ పార్టీ తరపున రిజర్వేషన్ ఇవ్వొచ్చని అంచనా..
- ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్న పలు బీసీ సంఘాలు..
- కేవలం రాజకీయ ఎత్తుగడతో ముందుకు సాగడం దారుణమంటున్న " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..

**( స్పెషల్ కరస్పాండెంట్ )**

హైదరాబాద్, అక్టోబర్ 12 (భారత శక్తి) : తెలంగాణ ముఖ్యమంత్రి ఇటీవల బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై సుప్రీంకోర్టుకు వెళ్తామని ప్రకటించారు. ఈ నిర్ణయం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ప్రజలు, న్యాయవేత్తలు, సామాజిక వర్గాలు ఈ విషయాన్ని వివిధ కోణాల్లో పరిశీలిస్తున్నాయి. కానీ అసలు ప్రశ్న ఏమిటంటే దీని వల్ల నిజంగా ప్రయోజనం ఉంటుందా?

**న్యాయపరమైన సవాళ్లు :**

1992లో సుప్రీంకోర్టు ఇచ్చిన ఇంద్రా సాహ్నే తీర్పు ప్రకారం, రిజర్వేషన్ల పరిమితి 50 శాతం దాటరాదన్నది నిర్వివాదాంశం.. ప్రస్తుతం తెలంగాణలో ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కలిపి రిజర్వేషన్లు ఆ పరిమితికి దగ్గరగా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితిలో, మరింత పెంపు చేయాలంటే రాజ్యాంగ సవరణ అవసరం. రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా ఈ నిర్ణయం తీసుకోవడం సాధ్యపడే విషయం కాదు.. కాగా మహారాష్ట్రలో మారాఠా రిజర్వేషన్, తమిళనాడులో వన్నియార్ రిజర్వేషన్ కూడా ఇలాంటి కారణాలతో సుప్రీంకోర్టులో నిలవలేదు.

*** అందువల్ల తెలంగాణ సవాలు న్యాయపరంగా కఠినమైనదే రాజకీయ వ్యూహం :**

బీసీ వర్గాలు తెలంగాణ రాజకీయాల్లో ప్రధాన పాత్ర పోషిస్తాయి. వారి ఓట్లు ఏ పార్టీ గెలిచినా, ఓడినా నిర్ణయించే స్థాయిలో ఉంటాయి.

అందుకే ప్రతి పార్టీ బీసీలను ఆకర్షించడానికి పోటీ పడుతుంది. సుప్రీంకోర్టుకెళ్లే ప్రకటనతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "బీసీల కోసం పోరాడుతున్నాం" అనే ప్రజా భావనను బలంగా వినిపించడానికి ప్రయత్నిస్తున్నట్టుగా కనిపిస్తోంది.. ఒకవేళ తీర్పు ఆలస్యం అయినా, మధ్యలో "మేము ప్రయత్నం చేస్తున్నాం" అనే రాజకీయ లాభం మాత్రం దక్కుతుంది అన్నది పెద్ద ప్లానుగా తెలిసిపోతుంది.. ఇది స్పష్టంగా రాజకీయ పరంగా లాభదాయకమైన పావుగా చెప్పుకోవచ్చు..

**సామాజిక ప్రభావం :**

బీసీ వర్గాలు రిజర్వేషన్ పెంపును తమ హక్కుగా చూస్తున్నాయి. కానీ కోర్టు తుది తీర్పు ప్రతికూలంగా వస్తే, నిరాశ, నిరుత్సాహం, నిరసనలు వంటి పరిణామాలు సంభవించే అవకాశం ఉంది. మరోవైపు, ఇతర వర్గాలు తమ వాటా తగ్గిపోతుందనే భయంతో ఆందోళన చెందవచ్చు. ఈ విధంగా, రాజకీయ నిర్ణయం సామాజిక సమతుల్యతకు పరీక్షగా మారవచ్చు.

**అసలు పరిష్కారం ఎక్కడుంది? :**

రాజ్యాంగ పరిమితులు మారకపోతే, రాష్ట్రాలు రిజర్వేషన్లను పెంచడం అసాధ్యం. కాబట్టి నిజమైన పరిష్కారం కేంద్ర స్థాయిలో రాజ్యాంగ సవరణ ద్వారానే సాధ్యమవుతుంది. అది లేకుండా, ఏ రాష్ట్రం చేసిన ప్రయత్నం కూడా తాత్కాలిక ప్రచార పద్దతి మాత్రమే అవుతుంది.





అయితే బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ సీఎం సుప్రీంకోర్టుకు వెళ్తానన్న మాట ప్రజలకు ఆశను ఇచ్చినా, ఫలితం అనిశ్చితమే. ఇది రాజకీయంగా బలమైన సంకేతం అయినా, న్యాయపరంగా తాత్కాలిక ప్రయత్నం మాత్రమే. ప్రజల సంక్షేమం కోరుకునే ఏ రాష్ట్ర ప్రభుత్వం అయినా కేంద్ర ప్రభుత్వంతో సమన్వయంతో పనిచేస్తూ రాజ్యాంగ మార్పుల దిశగా అడుగులు వేస్తేనే నిజమైన న్యాయం జరుగుతుంది.

*** సుప్రీంకు వెళ్లినా లాభం లేదు : జేడీ లక్ష్మీనారాయణ**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోపై హైకోర్టు స్టే విధించడంతో, ఈ వివాదం ఇప్పుడు సుప్రీంకోర్టుకు చేరనుంది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ అత్యున్నత న్యాయస్థానంలో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైనట్లు సమాచారం. హైకోర్టు ఇచ్చిన స్టేను ఎత్తివేసి, ఎన్నికల ప్రక్రియను కొనసాగించేందుకు అనుమతించాలని ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరనుంది. ఇప్పటికే నామినేషన్ల స్వీకరణ కూడా మొదలైన తరుణంలో ఎన్నికల ప్రక్రియలో హైకోర్టు జోక్యం చేసుకోవడం సరికాదని ప్రభుత్వం తన పిటిషన్‌లో బలంగా వాదించనుంది.

ఇదే అంశంపై సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి. లక్ష్మీనారాయణ స్పందించారు. రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని దాటితే దేశంలో ఏ న్యాయస్థానమైనా అడ్డుకుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. రాజ్యాంగం, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అతిక్రమిస్తే సమస్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

ప్రభుత్వం ఈ జీవోపై సుప్రీంకోర్టుకు వెళ్లినా పెద్దగా ప్రయోజనం ఉండకపోవచ్చని ఆయన స్పష్టం చేశారు. అనవసరమైన జాప్యం వల్ల గ్రామాల్లో అభివృద్ధి పనులు కుంటుపడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి, పాత పద్ధతిలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం ప్రభుత్వానికి శ్రేయస్కరమని లక్ష్మీనారాయణ సూచించారు. మరి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏమి చేయనుంది.. కేవలం ప్రజల దృష్టి మరల్చి కాలయాపన చేయడమే విధిగా పెట్టుకున్నట్టు అర్థం అవుతోంది..

## పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతీ ఒక్కరీ భాద్యత : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్, అక్టోబర్ 12 (భారత శక్తి): మన్సూరాబాద్ డివిజన్ లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేయడం జరిగింది.ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, పోలియో రహిత సమాజం నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత. మీ చుట్టుపక్కల బంధువులు, మిత్రులు అందరికీ ఈ కార్యక్రమం గురించి తెలియజేసి, పిల్లలకు పోలియో చుక్కలు వేయించండి. నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తాయని అన్నారు.ఈ



కార్యక్రమంలో కొప్పుల విఠల్ రెడ్డి,అనంతుల రాజిరెడ్డి, జక్కిడి రఘువీర్ రెడ్డి,జగదీష్ యాదవ్,రుద్ర యాదగిరి నేత,విజయ్ భాస్కర్ రెడ్డి, డాక్టర్లు,సిబ్బంది,పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు.. పోలియో చుక్కలు వేయిద్దాం..పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం

*** పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ అర్చన**

ఎల్బీనగర్,అక్టోబర్ 12 (భారత శక్తి) : పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా సరూర్ నగర్ డివిజన్ పరిధిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో వైద్య సిబ్బందితో కలిసి పాల్గొని 05 సంవత్సరాలలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసిన డాక్టర్ అర్చన.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ, నిండు జీవితానికి రెండు చుక్కలు చాలు అని, పోలియో చుక్కలు చిన్నారుల ఆరోగ్యకర భవిష్యత్తుకిచ్చే భరోసా అని,తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి చిన్నారుల జీవితాలలో వెలుగును నింపడని తెలియచేసారు.అదేవిధంగా దేశ వ్యాప్తంగా పోలియో చుక్కల కార్యక్రమంలో భాగంగా 05 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత దేశం, రాష్ట్రం , నియోజకవర్గ స్థాపనకు కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు. రెండు చుక్కలు నిండు జీవితానికి భరోసా అని,పోలియో చుక్కలు వేయించడం ద్వారా పిల్లల భవిష్యత్తును



ఆరోగ్యవంతం చేయగలుగుతామని, తల్లిదండ్రులు భాద్యతతో అప్పుడే పుట్టిన పసి బిడ్డ నుంచి ఐదేళ్ల వయస్సు ఉన్న ప్రతి చిన్నారి వరకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని, ఇది మనందరి సామాజిక బాధ్యత అని,మన పిల్లల భవిష్యత్ మనపై ఉంది కనుక ఎన్ని పనులు ఉన్నా సరే తల్లీదండ్రులు తప్పకుండా ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని తెలియజేసారు. పోలియో రహిత దేశంగా చూడాలని పోలియోవ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ పాఠశాలలో, కాలనీలలోని కమ్యూనిటీ హాల్ లలో,ముఖ్య కూడళ్లలో, బస్సు స్టాప్స్ వద్ద, మొబైల్ టీమ్స్ ద్వారా పోలియో చుక్కల పంపిణి కార్యక్రమం ఏర్పాట్లు చేయడం జరిగినదని, ప్రజలు అందరు చక్కగా సహకరించి పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నవదీప్ ఫౌండేషన్, రెడీ టు సర్వ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

హైదరాబా, అక్టోబర్ 12 (భారత శక్తి): హైదరాబాద్: బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ వద్ద నవదీప్ ఫౌండేషన్, రెడీ టు సర్వ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత 13 సంవత్సరాలుగా ప్రతి ఆదివారం ఏదో ఒక ప్రభుత్వ ఆస్పత్రి వద్ద నిరంతరంగా ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న రెడీ టు సర్వ్ ఫౌండేషన్ సభ్యులు, ఈసారి సుమారు 300 మంది పేదలకు, రోగుల బంధువులకు భోజనం అందించారు. స్వచ్ఛంద దాతల సహకారంతో జరుగుతున్న ఈ పుణ్య కార్యక్రమం ప్రశంసనీయమని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో మరింతమంది దాతలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా సతీష్ గౌడ్ శ్రీ దేవి చంద్ర రెడ్డి అనంత రెడ్డి పద్మావతి ప్రకాష్‌రాజు నవదీప్ ఫౌండేషన్ సభ్యులు సామర్ల సత్యనారాయణ వారి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పోలే చంద్రశేఖర్ పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్, అక్టోబర్ 12 (భారత శక్తి): అమెరికా డల్లాస్ నందు చదువు నిమిత్తం రెండు సంవత్సరాల క్రితం బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్న పోలే చంద్రశేఖర్ వెళ్ళడం జరిగింది.ఈ నెల మొదటి వారంలో గుర్తు తెలియని దుండగులు జరిపిన కాల్పుల్లో చంద్రశేఖర్ దుర్మరణం చెందిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో గత 4వ తేదీన మాజీ మంత్రి హరీష్ రావు,ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆ సందర్భంగా సుధీర్ రెడ్డి అక్కడి తెలుగు సంఘం (తానా) ప్రతినిధులతో, మృతుడు చంద్రశేఖర్ స్నేహితులతో నిరంతరం సమన్వయం చేస్తూ, అవసరమైన సహాయక చర్యలను చేపట్టారు. పోస్ట్‌మార్టం ప్రక్రియ పూర్తి చేయించడంలో, మృతదేహం భారత్‌కు రప్పించడంలో కీలకపాత్ర పోషించారు.శనివారం ఉదయం పోలే చంద్రశేఖర్ మృతదేహం స్వదేశానికి చేరుకోగా,సుధీర్ రెడ్డి టీచర్స్ కాలనీలోని వారి



నివాసానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.